6-9-82 DC

BECOME A BANK EMPLOYEE
Efficient Coaching by Experience Lecturers for S. B. I. Clerical & Officer's Examination.
Classes Commences from : 7-9-82.
Contact: INSTITUTE OF COMPETITIVE EXAMINATIONS, 2/11, Brodipet, Guntur-522002.

PUBLISHED SIMULTANEOUSLY FROM VIJAYAWADA & HYDERABAD

ఆంధ్రపత్రిక

FOUNDER : DESODDHARAKA K. NAGESWARA RAO

ANDHRA PATRIKA — Regd. No H/HD 221—Licenced to Post without Prepayment — దినపత్రిక — సోమవారం — 6-9-82 — సంపుటం: 69 — సంచిక: 154 — వెల: 8 — పేజీలు: 50 పైసలు — ★ HYDERABAD EDITION

90 సంవత్సరాలుగా అందరూ మెచ్చిన బనియన్ 'ఛాంపియన్'
ఆంధ్రప్రదేశ్‌కు పంట్లు ప్రభాకర్ టెక్స్‌టైల్ ఏజన్సీస్, విజయవాడ.

స్పీకర్ పదవికి పోటీ తప్పదా?

హైదరాబాదు, సెప్టెంబరు 5: రేపు జరిగబోయే శాసనసభ స్పీకరు ఎన్నిక ముఖ్యమంత్రి శ్రీ భవనం వెంకట్రామ్‌కు 'ముందు పొతె మల్యి, వెనకపోతే గొయ్యి'గా ఏర్పడ్డట్టు తెలిసింది.

గత వర్షాకాలమంతా నెట్టుగా గడిచిపోయి ఇదా వస్తున్న శాసన సభ స్పీకరు ఎన్నికకు పోటీ అవసరమే గాక, ఆ జరిగే పోటీ కూడా ఇద్దరు కాంగ్రెస్(ఐ) అభ్యర్థుల మధ్యనే జరుగబోవడం ఒక విశేషం. దీన్ని బట్టి ఇందిరా కాంగ్రెస్ (ఐ) లెజిస్లేచర్ పార్టీ సమావేశంలో స్పీకర్ అభ్యర్థి విషయంపై అధిక సంఖ్యాకుల అభిప్రాయాన్ని తీసుకోవడంగానీ, భేదాభిప్రాయాన్ని విర్ణయించేందుకు వారిముందు అధికారం పొందడంగానీ శ్రీ భవనం చేయకపోవడమే.

ముఖ్యమంత్రి ఈ పని చేయకపోవడానికి వెనక వెల్లూరు జిల్లా రాజకీయాలు ప్రముఖపాత్ర వహించడమే కారణం.

ప్రస్తుత అక్టింగ్‌స్పీకర్ శ్రీ ఈశ్వర రెడ్డినే అభ్యర్థిగా నిర్ణయిస్తారని మొన్నటి వరకూ అనుకున్నప్పటికి గత కొద్ది రోజులుగా మాజీ మంత్రి శ్రీ వల్లపురెడ్డి శ్రీనివాసులరెడ్డి పేరు వినబడుతోంది.

శాసన సభలో సుదీర్ఘమైన అనుభవంగల శ్రీ శ్రీనివాసులరెడ్డినినముచిత స్థానంలో ఉంచడంవల్ల నెల్లూరు జిల్లా రాజకీయాల్లో తులామానం సాధించవచ్చని ముఖ్యమంత్రి శ్రీ భవనం భావించి శ్రీ రెడ్డి విషయంలో ఒక నిర్ణయానికి రాగా మంత్రి శ్రీ యన్. జనార్దనరెడ్డి దీన్ని తీవ్రంగా ప్రతిఘటిస్తున్నట్లు తెలిసింది.

చివరి నిముషంలో శ్రీ ఈశ్వరరెడ్డి, శ్రీ శ్రీనివాసులరెడ్డి పేరలో ఒకరిని అధికారపార్టీ అభ్యర్థిగా ఢిల్లీలోని పార్టీ పెద్దల ఆదేశానుసారం ముఖ్యమంత్రి ప్రకటించినా మిగిలిన రెండవ వ్యక్తి పోటీలో వుంటే వారికి ఓటు వేసిన ఇం. కాం. శాసనసభ్యులను తప్పనట్టు దానికి వీలులేదన్న వాదనకూడా వినవస్తుంది.

మంత్రి జనార్దన రెడ్డి తన వంతం నెగ్గించుకుని అధికారపార్టి అభ్యర్థిగా శ్రీ ఈశ్వరరెడ్డిని ప్రకటించి చేయిస్తే, శ్రీ శ్రీనివాసులరెడ్డి సులభంగా గెలిచే అవకాశాలున్నట్లు చెప్పుకుంటున్నారు. దీన్ని బట్టి ఇందిరా కాంగ్రెస్ శాసనసభ్యులలో శ్రీ శ్రీనివాసులు రెడ్డికి అధికుల సంఖ్యాకుల బలం ఉందని కాదు. కానీ ప్రకటనకు శాసనసభ్యులు శ్రీ శ్రీనివాసులరెడ్డికి తమ ఓటు వేసేందుకు అభ్యంతర ముందిదని భావించవచ్చు.

ఒకవేళ ముఖ్యమంత్రి శ్రీ శ్రీనివాసులరెడ్డిని అధికార పార్టీ అభ్యర్థిగా నిర్ణయిస్తే మంత్రి శ్రీ జనార్దన రెడ్డి, శ్రీ ఈశ్వరరెడ్డిని రంగంలో ఉంచదలచుకున్నా శ్రీ ఈశ్వరరెడ్డి పార్టీకి వ్యతిరేకంగా నిలబడతారో లేదో చూడాలి. (హి. స)

"ముందు మనసమస్యలు పరిష్కరించుకుందాం, తర్వాత ప్రజల సమస్యలు చూద్దాం"

కలైడోస్కోప్

కేంద్ర ప్రభుత్వంతో అవగాహనపై అస్సాం నాయకుల ఆశాభావం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 5: అస్సాం విదేశీయుల సమస్యకు పరిష్కారాన్ని రూపొందించేందుకు ప్రభుత్వంలో కొంత అవగాహన కుదురుతుందనే ఆశాభావంతో అస్సాం ఉద్యమ నాయకులు వున్నట్లు తెలిసింది.

వారు నేడు రెండు గంటల సేపు రక్షణ మంత్రి శ్రీ వెంకట్రామన్‌తో యిష్టాగోష్ఠి జరిపారు. అయితే ఈ చర్చల ధోరణిని పెల్లడించేందుకు వారు నిరాకరించారు. చర్చలు అన్వేషణాత్మకంగా జరిగాయని ఈ దశలో చర్చల సారాంశాన్ని పెల్లడిస్తే అది ప్రభుత్వంలో అవగాహన కుదుర్చుకోవడానికి గల అవకాశాలకు హానికరం గావచ్చునని వారు అన్నారు.

రేపు త్రైపాక్షిక చర్చలు కొనసాగడానికి ముందు ఉభయపక్షీయులు మళ్లీ కలుసుకుంటారు.

నేటి యిష్టాగోష్ఠిలో విదేశీయుల కు ఈవరకే యిచ్చిన పౌరసత్వం రద్దుకు గురించి, పౌరులు కానివారిని గుర్తించేందుకు నియమించే ట్రిబ్యునళ్ళలో ఎవరినైనా వుండాలనే విషయాన్నిగురించి చర్చించినట్లు తెలుస్తోంది.

ప్రభుత్వం పూనికపైనే జరిగిన ఈ ఇష్టాగోష్ఠిలో 10 మంది ఉద్యమ నాయకులు, ప్రభుత్వం తరపున శ్రీ వెంకట్రామన్ మాత్రమే పాల్గొన్నారు.

రాష్ట్రంపట్ల కేంద్రం సవతితల్లి ప్రేమ: ఎన్. టి. ఆర్. విమర్శ

హైదరాబాదు, సెప్టెంబర్ 5: తెలుగుదేశం పార్టి అధికారంలోకి వచ్చే కార్మికుల పక్షపాతులు వారు పడతాయని శాసనమండలికి కవిసం ఒక కార్మిక ప్రతిపాదిని నామినేట్ చేయడం జరుగుతుందని పార్టీ అధ్యక్షులు శ్రీ ఎన్. టి. రామారావు ఇక్కడ అన్నారు.

ఆయన తెలుగునాడు కార్మిక యూనియన్ కౌన్సిల్ ఆధ్వర్యంలో జరిగిన ప్రకటిదుల ప్రముఖ సమావేశంలో మాట్లాడుతూ పై విధంగా అన్నారు. ఉద్యోగాల విషయంలో వైతేపేం, వరిశ్రమల స్థాపన విషయంలో వైతేపేం కేంద్రం ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్‌ను సవతితల్లి ప్రేమతో చూస్తోందని ఆయన విమర్శించారు.

సంవత్సరాల మాటలపై ఆధారపడిన ప్రస్తుత పాలకులను గద్దె దింపి ప్రజా రాజ్య స్థాపనకు ముందుకు రావాలని తెలుగుదేశం అధ్యక్షుడు శ్రీ ఎన్. టి. రామారావు తెలుగు ప్రజానీకానికి పిలుపిచ్చారు. పై వర్గాలకు అమ్ముడుపోయిన కారణంగా వారిని వంత్పత్తి వర్గంగమే పాలకుల లక్ష్యమైపోయిందని అలాటివారిచేతుల్లో ప్రజా సంక్షేమం ఎలా సాధ్యమవుతుందని ఆయన రంగారెడ్డి జిల్లా, నాదారం గ్రామంలో జరిగిన బహిరంగసభలో ప్రసంగిస్తూ అన్నారు.

పేదలకు గుడిసె లేనుకోవానికి పంచ గజాల స్థలం ఇవ్వలేని ఈ పాలకులు ప్రభుత్వ భూములను వారికి పొత్తన్నట్లుగా అక్రమంగా అక్రమించుకొని స్వాహా చేస్తున్నారు. ఈ అక్రమణలమీద బహిరంగ విచారణ జరపమంటే దమ్ములేకపోయింది. ఈరాష్ట్రాన్నేలుతున్న వచ్చు ప్రభుత్వానికి అని ఆయన అన్నారు నాదారం గ్రామంలో 130 ఎకరాల భూమిని పేదలకిస్తామని చెప్పి చివరకు పారిశ్రామికవేత్తలకు కట్టబెట్టిన దాన్ని ఆయన విమర్శించారు.

పార్టీ నాయకుడు శ్రీ నాదెండ్ల భాస్కరరావు మాట్లాడుతూ ముద్రామకు మంచిపీఠిస్తామన్నారు. మంచిది. కాని హైదరాబాద్‌లో ఉన్న ప్రజలందరికీ మంచిపీఠిస్తారో లేదో అని ఆయన అన్నారు.

శ్రీ టి. ప్రభాకరరెడ్డి సభకు అధ్యక్షత వహించారు. మొదట శ్రీ రోశయ్య గౌడ్ స్వాగతం చెప్పారు. శ్రీ ప్రేమ కుమార్, శ్రీ వి.యస్.పి. అహ్మద్, శ్రీ పాపిరెడ్డి తదితరులు కూడా ప్రసంగించారు. అంతకుముందు శ్రీ రామారావు లాలాపేటలోని శతాబ్దపీయ ఆలయం వైకుంఠద్వారానికి శంకుస్థాపన చేశారు. వేంకటేశ్వర ఆలయంలో అర్చన చేశారు.

అబ్దుల్లాకు మళ్ళీ గుండెపోటు

శ్రీనగర్, సెప్టెంబర్ 5. జమ్మూ - కాశ్మీర్ ముఖ్యమంత్రి శ్రీ షేక్ అబ్దుల్లాకు నేటి మధ్యాహ్నం మళ్లీ గుండెపోటు వచ్చింది.

శ్రీ అబ్దుల్లా ఆరోగ్య పరిస్థితిలో హఠాత్తుగా వచ్చిన ఈ పరిణామం డాక్టర్లకు చాలా ఆందోళన కలిగించింది ఆయన్ను పరీక్షించేందుకు ఢిల్లి నుంచి డా. భాటియా వచ్చారు.

గతరాత్రి నుంచి షేక్ అబ్దుల్లా పరిస్థితి దిగజారింది. ఆయన మూత్ర పిండాల వ్యాధితోను, గుండె జబ్బుతోను బాధపడుతున్నారు.

ఇతనరాత్రి ఆయనకు ప్రాణ రక్షణ మందులియ్యినట్లు ఆయన కుమారుడు, ఆరోగ్యమంత్రి ఆయిన డా॥ ఫరూక్ అబ్దుల్లా చెప్పారు.

ప్రధాని శ్రీమతి గాంధి రేపు ఉదయం విమానంలో యిక్కడకు వచ్చి శ్రీ అబ్దుల్లాను చూస్తారని తెలుస్తోంది.

రీగన్ మధ్యప్రాచ్య శాంతి పథకానికి పి. ఎల్. ఓ. తిరస్కృతి

పారిస్, సెప్టెంబర్ 5: అమెరికా అధ్యక్షుడు శ్రీ రీగన్ ప్రతిపాదించిన మధ్యప్రాచ్య శాంతి పథకాన్ని పి. ఎల్. వో. తిరస్కరించిందని కువైట్ వార్తాసంస్థ "కువా" పెల్లడించింది.

ఇది యిలా వుండగా ఆక్రమిత అరిబ్ ప్రాంతంలో కొత్తగా ఆదుయూదుల గ్రామాలను నిర్మించేందుకు ఇస్రాయిల్ మంత్రుల సమావేశం నిర్ణయించింది.

పాలస్తీనా సమస్య పరిష్కారానికి శ్రీ రీగన్ ప్రతిపాదించిన కొత్త మార్గంలో ఆక్రమిత అరబ్ ప్రాంతాల్లో ఇస్రాయిల్ మరిన్ని గ్రామాలు, పట్టణాలు నిర్మించడం ఆపాలని ఆయన కోరారు. ఈ విజ్ఞప్తిని ఇస్రాయిలు తిరస్కరించింది.

శ్రీ రీగన్ విజ్ఞప్తి పరిణామంగా ఆక్రమిత అరబ్ ప్రాంతాలలో ఇస్రాయిలీల కాలనీలు శీఘ్రగతిని నిర్మాణ మవుతాయని అధికార ప్రతినిధి ఒకరు చెప్పారు.

ఇది ఇలా వుండగా వచ్చిన మీరుబ్‌లో కీలకమైన భవనాలను లెబనాన్ దళాలు తమ అధీనంలోకి తీసుకున్నాయి. ఆరేళ్ళ తరువాత లెబనాన్ దళాలు మీరుబ్‌ను ఇలా తిరిగి తమ స్వాధీనంలోకి తీసుకోవడం ఇదే మొదటిసారి.

ఇస్రామెరీ సైన్యం మీరూట్ పై పాగించిన కిడ్నాపర్ యాత్రలో 48 వేల మంది మరణించారని, 36 వేల మంది గాయపడ్డారని రెడ్ క్రిసెంట్ సొసైటి చెయిర్మన్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ప్రకటన సవూదీ దినపత్రిక ఏల్—రియాద్ ప్రచురించింది. మీరుబ్ అనుపత్రులలో 4600 కేసులు నమోదయినవని, రోగులకు బాలిసన్ మందులు కూడా లేవని ఆయన పేర్కొన్నారు. గాయపడిన కెరిల్లాలను క్రిసెన్, యుగోస్లావియా, ఫ్రాన్సు, ఇటలీలకు చికిత్సకై పంపారు.

మీరూట్ పోరాటం అగ్ని పర్వతం ప్రేలడం ప్రారంభ దశగా గ్రీ యూనర్ అభివర్ణించారు. "ఎల్.ఎపిక్" పత్రికకు జరిపిన గోష్ఠిలో ఈపోరాటం ఇస్రాయిలీ అపిప్లెంటు చీఫ్ ఆఫ్ స్టాఫ్‌ను, జనరల్ ఆలెగ్జాండర్ హైగ్‌ను బలిగొన్నదని తెలిపారు. లెబనీస్ పాలస్తీనా పైపక్షులు పొదులు 48868 మరణించారని 5 వేల మంది గాయపడ్డారని లెబనాన్‌లో ఇంకా 430 వేల మంది పాలస్తీనా శరణార్థులున్నారని చెప్పారు.

కలి సారామృతులసంఖ్య 60 కి పెరుగుదల

కొచ్చిన్, సెప్టెంబరు 5 కలి సారామృతుల సంఖ్య 60 కి పెరిగింది.

అస్వస్థులలో విషిక్త పొందుతున్న వారిలో 10 మందికి శాశ్వతంగా దృష్టి పోయింది. 106 మంది పరిస్థితి విషమంగావుందని ముఖ్యమంత్రి కె.కరుణాకరన్ వెల్లడించారు.

వ్యాయి విచారణ నిమిత్త ఏర్పడిన ఇద్దరు సభ్యుల కమిటీ ఇచ్చిన నివేదికను ప్రభుత్వం గానుక ప్రచురణ అవసరమైన చర్యలు తీసుకుంటుందన్నారు.

ఇది యిలా వుండగా కోపోద్రిక్తులైన జనం ఒక సారా కంట్రాక్టరు దుకాణాలు మూడింటిని తగులబెట్టారు.

ఇన్సాట్‌కు ఇంధనం హుళక్కి

బెంగుళూరు, సెప్టెంబరు 5: ఇన్సాట్—1ఏకి ఇంధనం పూర్తిగా అయిపోయిందని 'ఇస్రో' ప్రకటించింది.

రాష్ట్రంలో అందరికీ అందుబాటులో ప్రాథమిక విద్య; ముఖ్యమంత్రి హామీ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, సెప్టెంబర్ 5 గ్రామీణ ప్రాంతాలలో విధిగా ప్రతిఒక్కరు కనీసం ప్రాథమిక విద్యనైనా అభ్యసించే విధంగా అందరికీ విద్యను అందుబాటులోకి తేవటానికి రాష్ట్రప్రభుత్వం కృషిచేస్తున్నదని ముఖ్యమంత్రి శ్రీ భవనం వెంకటరాం చెప్పారు.

ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంలో ఆదివారం ఇక్కడ విశ్వజనీన ప్రాథమిక విద్య ఉద్యమాన్ని ప్రారంభిస్తూ పరిపక్వరాన్యత విద్యాలయలలో ఉపాధ్యాయులు కీలకపాత్ర నిర్వహించవలసి వుందని ముఖ్యమంత్రి అన్నారు.

ఆర్థిక సాంఘిక కారణాల వల్ల చిన్నవాళ్ల పాఠశాల చదువుకు నోచుకోని బడిబయటివారికి చదువు పూర్తి చేయలేక పోయిన బాలురకు విద్యాదానం చేయాలని కేవలం తరగతి గదిబోధనతో తృప్తి చెందరాదని ఆయన టీచర్లను ఉద్బోధించారు.

విద్యావాప్తి ఉద్యమానికి తమను తాము పునరంకితం చేసుకోవలసినదిగా ఆయన వారిని కోరారు. మారిన సామాజిక ఆర్థిక పరిస్థితులను అనుగుణంగా శాస్త్ర సాంకేతిక ప్రగతి వేగాన్ని అందుకునే విధంగా విద్యా విధానాన్ని హేతుబద్ధం చేయడంలో ఉపాధ్యాయులు ప్రధాన పాత్ర వహించాలని ఆయన కోరారు.

"కేవలం జీతాలు ఎక్కువగా వున్నంత మాత్రాన, ఆర్థికంగా ఉన్నత స్థానానికి ఎదిగినంతమాత్రాన మీ సాంఘిక హోదా పెరగదు. మీ బాధ్యతను మీరు సక్రమంగా నిర్వర్తించినప్పుడుమాత్రమే మీ హోదా పెరుగుతుంది" అని ఆయన అన్నారు.

నాగార్జునసాగర్‌లో ఇటీవల ప్రారంభించిన సార్వజనీన విశ్వవిద్యాలయం ఆధారంగా ఉపాధ్యాయులు తమ విద్యార్థులను పెరుగుపెట్టుకోవాలని ఆయన సూచించారు.

ప్రాథమిక పాఠశాలలలో విద్యార్థులు మధ్యలో చదువు మానేయకుండా పరిరక్షించడానికి మధ్యాహ్న భోజనం అమలు చేస్తున్నట్లు ఆయన అన్నారు. ప్రభుత్వం విద్యావిధానంలో తెచ్చిన మార్పులను చిత్తశుద్ధితో అమలు చేయాలని ఆయన ఉపాధ్యాయులను కోరారు.

అవ్విదానాలకు మించిన విద్యాదానం ఇచ్చిన ఉపాధ్యాయుల రుణం సమాజం తీర్చుకోలేదని, వారి సేవలను దృష్టిలో ఉంచుకొని వారి సేవలను గుర్తించి ఆయన కొనియాడారు.

రిటైర్డ టీచర్లకు ముఖ్యమంత్రి శేషవరావు చెప్పారు, కనీసం ప్రాథమిక విద్యనైనా అందరికీ అప్పట్లు చూడడానికి విద్యావిధానంలో కొత్త వ్యూహం అవలంభించాలని ఆయన సూచించారు.

మాజీ రాష్ట్రపతి డా॥ సర్వేపల్లి రాధాకృష్ణన్ పుట్టినరోజయిన సెప్టెంబరు 5 వ తేది దేశం అంతటా గురుపూజాదినోత్సవంగా పాటించబడింది.

విద్యాశాఖ సహాయమంత్రి శ్రీ ఎస్. ఆళ్వార్‌దాస్ స్వాగతం చెప్పారు. శాసన సభ్యుడు శ్రీ పి. వి. ఎస్. రామారావు కృతజ్ఞతలు తెలిపారు.

బెంగుళూరులో బాష్పవాయుప్రయోగం

బెంగుళూరు, సెప్టెంబరు 5: ఇక్కడ వివేకనగర్‌లో గుమికూడిన రెండువేలమంది అదుపు తప్పి రాళ్ళు రువ్వటం మొదలుపెట్టగా పోలీసులు మూకను చెదరగొట్టడానికి ముందు లాఠీ ఛార్జి చేశారు. అంతకూ లొంగకపోతే 7 రౌండ్లు బాష్పవాయువు ప్రయోగించారు. వివేక్‌నగర్ ప్రాంతంలో ఉద్రిక్తత తగ్గలేదు.

62 విద్యుత్ పథకాలకు రు. 11 కోట్లు

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 5: గ్రామీణ విద్యుదీకరణ సంస 8 రాష్ట్రాలలో 62 కొత్త విద్యుత్ పథకాలకు రు 11 కోట్లు ఋణసహాయాన్ని మంజూరు చేసింది.

పిడుగుపాటుకు ఐదుగురి మృతి

ఢాకా, సెప్టెంబరు 5: జెస్సోర్ జిల్లాలో పిడుగు పాటుకు ఐదుగురు చనిపోయారు. మరో ఆరుగురు గాయపడారు.

ఢిల్లీ, సెప్టెంబరు 5: దక్షిణ ఈక్విడార్‌లోని ఒక మారుమూల ప్రాంతంలో కూలిపోయిన ఒక విమానం శిథిలాలను హెలికాప్టర్లు కనుగొన్నట్లు ఈక్విడార్ వైమానిక దళం తెల్పారు. ఈ ప్రమాదంలో విమానంలోఉన్న మొత్తం 44 మంది మరణించారు.

సార్వత్రిక ప్రాథమిక విద్య ఉద్యమాన్ని జయప్రదం చేయండి: ప్రధాని విజ్ఞప్తి

న్యూఢిల్లీ, సెప్టెంబరు 5 ఉపాధ్యాయదినోత్సవం సందర్భంగా నేడు సార్వత్రిక ప్రాథమిక విద్య జాతీయ ఉద్యమాన్ని ప్రారంభించడం జరిగింది. దేశ రాజధానిలో జాతీయ అవార్డులతోను, దాలా ఇతర చోట్ల రాష్ట్ర అవార్డులతోను ఉపాధ్యాయులను సన్మానించారు.

ఢిల్లీ విజ్ఞానభవన్‌లో జరిగిన కార్యక్రమంలో రాష్ట్రపతి శ్రీ జైల్‌సింగ్ 100 మంది ఉపాధ్యాయులకు 1981 జాతీయ అవార్డులను ప్రదానంచేశారు. రాష్ట్రాలలో గవర్నర్లు, ముఖ్యమంత్రులు రాష్ట్ర అవార్డులను టీచర్లకు ప్రదానం చేశారు. కొవ్విచోట్ల టీచర్ల సమస్యలకోసం ఆందోళనలు జరిపారు. అధికారులకు వినతి పత్రాలు సమర్పించారు. ప్రధాని నివాసం వెలువల ఎడుగురు టీచర్లు అరెస్టయ్యారు. విద్యామంత్రి శ్రీమతి శీలాకౌల్ నివాసం ముందు 200 మంది ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు రెండుగంటలపాటు ధరణా జరిపారు.

సార్వత్రిక ప్రాథమికవిద్య జాతీయ ఉద్యమ ప్రారంభోత్సవం సందర్భంగా పంపిన సందేశంలో ప్రధాని శ్రీమతి గాంధి ఆయావర్గాల నాయకులు, విద్యార్థుల తలిదండ్రులు ఈ ఉద్యమాన్ని జయప్రదం చేయడంలో సహకరించాలని కోరారు.

రాష్ట్రపతి జాతీయఅవార్డుల ప్రదానం చేస్తూ విద్యార్థుల గుణగణాలను తీర్చిదిద్దడంలో టీచర్ల పాత్ర ప్రాముఖ్యతను నొక్కివక్కాణించారు. మహిళా టీచర్ల రక్షణకు చర్యలు తీసుకోవాలన్నారు.

విద్యామంత్రి శ్రీమతి శీలాకౌల్ మాట్లాడుతూ టీచర్లు తమకు ఎదురయ్యే సవాళ్ళను విజయవంతంగా ఎదుర్కొనేందుకు వారికి అన్ని వసతులు, అవకాశాలను కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని హామీ యిచ్చారు.

ప్రదేశ్ కాంగ్రెస్ (ఐ) సంఘం, డి.సి.సి.(ఐ)ల పునర్నిర్మాణం వాయిదా

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, సెప్టెంబరు 5: ప్రదేశ్ కాంగ్రెస్ (ఐ) కమిటీ జిల్లా కాంగ్రెస్ (ఐ) కమిటీల పునర్నిర్మాణం నిరవధికంగా వాయిదావేసినట్లు విశ్వసనీయంగా తెలియవచ్చింది. పక్షం రోజులలో శాసనసభ ఎన్నికల తర్వాతనే పి.సి.సి. (ఐ). డి.సి.సి. (ఐ)ల పునర్నిర్మాణం జరిపించాలని కాంగ్రెస్ (ఐ) అధిష్ఠానవర్గం అభిప్రాయపడుతున్నది.

రాష్ట్ర కాంగ్రెస్ (ఐ) కమిటీ సమీపించనున్నదృష్ట్యా కాంగ్రెస్ (ఐ) కమిటీల నిర్మాణం పార్టి శ్రేయస్సుకు ప్రయోజనకరం కాదని అధిష్ఠానవర్గం భావిస్తున్నది. పార్టి కమిటీల పునర్నిర్మాణం తల్లి నష్టపోయిన తరుణ బహిరంగంగా అసంతృప్తి ప్రకటించే అవకాశాలు కల్గి, పార్టిలోని వర్గాల మధ్య పైకి కనిపించని అసంతృప్తి రగులుతుంది. ఇప్పటికే అనేక జిల్లాలలో ఈ పరిస్థితి నెలకొంది. ఇటీవల ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ (ఐ) కమిటీ అధ్యక్షుడిగా నియమించబడ్డ వ్యక్తిని ఈ హోగానాలు అడ్డుకోవడంతో జిల్లాలో ఈ హోగానం లేదా వ్యక్తి తుడ్డుతుడాడు. ప్రత్యర్థుల మధ్య తగాదాలు ముదిరి, సంఘర్షణలకు దారి తీసింది.

ఈ కమిటీల పునర్నిర్మాణం నివయంలో ఉన్నతాధికార సంఘం సభ్యుల మధ్య కూడా భేదాభిప్రాయాలు తలెత్తాయి. ముఖ్యమంత్రి, ప్రదేశ్ కాంగ్రెస్ (ఐ) అధ్యక్షుడు కొంత కాలం ఎడముఖం, పెడముఖంగా ప్రవర్తించారు.

ఈ తగాదాల దృష్ట్యా, జిల్లా, ప్రదేశ్ కాంగ్రెస్ (ఐ) సంఘాల పునర్నిర్మాణం వాయిదా వేయాలని పార్టి నాయకత్వం అభిప్రాయపడుతున్నది.

ప్రదేశ్ కాంగ్రెస్ (ఐ) అధ్యక్షుడుగా కూడా ఎన్నికలవరకు శ్రీ సి. జానారెడ్డి కొనసాగవలసిరావచ్చని పార్టి అధిష్ఠానవర్గం భావిస్తున్నట్లు తెలిసింది.

165 సెం.మీ. ఎత్తు, నెలకు 500 రూ.లు సంపాదించుచున్న 23సం.ల వయసున్న ఆర్యవైశ్య యువకునికి అదే కులానికి చెందిన వధువు కావలెను. కట్నముతో నిమిత్తము లేదు. వధువు సాంప్రదాయ కుటుంబానికి చెందినదై అందంగాఉండాలి. ఫోటోతో వివరాలు కావాలి. బాక్సు నెం. 647 కేర్. ఆంధ్రపత్రిక, విజయవాడ—3.

* * *

కమ్మ (డిగ్రీ చదివిన — చదువుచున్న) వధువు (18—22సం) మంచి ఉద్యోగం, లేక లగిన ఆస్తి కలిగిన వరుడు(25—29 సం.) కావలెను. ఫోటో వివరములతో వ్రాయండి. బాక్సు నెం.646 c/o ఆంధ్రపత్రిక, విజయవాడ—3

గమనిక

ఇందు మూలముగా తెలియ చేయుదము నేమనగా మా తండ్రి డాక్టరు జి. వెంకటరెడ్డి మా అన్న రామిరెడ్డి ప్రొద్దుటూరు నివాసులు యిరువురు కలిసి 1982వ సం. జూలై నెల 31 వ తారీఖున కడప సబ్ రిజిస్ట్రారు ఆఫీసునందు వారికున్న సర్వము చిర చరాస్తులు నా పేర దాన విక్రయం చేసినారు. ఆనాటినుండి మాకు రక్త సంబంధం తప్ప యింక అప్పటివరకు మాకున్న చిర చరాస్తులందు వారికి ఎలాంటి సంబంధము లేదు.

ఇట్లు,
జి. వి. క్రిష్ణారెడ్డి
డాక్టరు జి. వెంకటరెడ్డి
చిన్నకుమారుడు, కనేకల

హైదరాబాదు శ్రీ కృష్ణదేవరాయ ఆంధ్ర భాషా నిలయంలో సాంస్కృతిక సంస్థ రసమయి ఆధ్వర్యంలో డాక్టరు మిరియాల రామకృష్ణకృత "విద్యుద్వీణలు—వెన్నెల తీగలు" ఆవిష్కరణ సభలో అధ్యక్షులు శ్రీ దేవులపల్లి రామానుజరావు ప్రసంగిస్తున్న దృశ్యం. డా॥ సి. నారాయణరెడ్డి, డా॥ కొత్తపల్లి వీరభద్రరావు, గ్రంథకర్త చిత్రంలో వున్నారు.

"రసమయి" ఆధ్వర్యంలో కావ్యావిష్కరణ

హైదరాబాద్, సెప్టెంబరు 5

ప్రసిద్ధ సాహిత్య సాంస్కృతిక సంస్థ "రసమయి" వజన శ్రీ కృష్ణదేవరాయ ఆంధ్ర భాషా నిలయంలో డా. మిరియాల రామకృష్ణ రచించిన "విద్యుద్వీణలు — వెన్నెల తీగలు" కావ్యాన్ని శ్రీ ఎరాను అయ్యవు రెడ్డి ఆవిష్కరించారు. సభకు శ్రీ దేవులపల్లి రామానుజరావు అధ్యక్షత వహించారు. కావ్యాన్ని డా॥ సి. నారాయణ రెడ్డికి, డా॥ కొత్తపల్లి వీరభద్రరావుకి తిలిపి అంకితమిచ్చారు. డా॥ జి. వి. సుబ్రహ్మణ్యం. డా॥ తిరుమల శ్రీనివాసాచార్య కావ్య పరిచయం కావించారు. శ్రీ ఎం. కె. రాము స్వాగతం తెలిపారు.

సభాధ్యక్షత వహించిన శ్రీ దేవులపల్లి రామానుజరావు ప్రసంగిస్తూ రసమయి ఎంతో కొనియాడతగిన కార్యక్రమాలను చేపట్టడం తినకు ఆనందంగా వుందని డా॥ మిరియాల రామకృష్ణ కావ్యం వచన కవిత్వంలో ఒక మంచి గ్రంథమని వివరించారు.

కృతికర్త డా॥ మిరియాల రామకృష్ణ కృతిభర్తలయిన డా. సి. నారాయణ రెడ్డని డా. కొత్తపల్లి వీరభద్రరావుని దుశ్శాలువతో సత్కరించారు.

డా. జి. వి. సుబ్రహ్మణ్యం, డా. తిరుమల శ్రీనివాసాచార్య మాట్లాడారు.

అనంతరం శ్రీ ఎం. కె. రాము వందన సమర్పణ చేశారు.

ఆదోనిలో స్త్రీల జూనియర్ కళాశాల

ఆదోని, సెప్టెంబరు 5

ప్రభుత్వ స్త్రీల జూనియర్ కాలేజికి శాసనసభ్యులు శ్రీ హాల్వి సత్యనారాయణరావు ప్రారంభం చేశారు. కాలేజికి "గట్టు వల్లయ్యశెట్టి ప్రభుత్వ స్త్రీల జూనియర్ కాలేజి" అని నామకరణం చేయబడింది.

ప్రస్తుతమున్న ప్రభుత్వ జాతికోన్నత పాఠశాలను జూనియర్ కాలేజీగా మార్చడం జరిగింది. స్కూలులో జరిగిన ప్రారంభోత్సవ సభకు యం. యల్. ఎ. శ్రీ హెచ్. నారాయణ అధ్యక్షత వహించారు. శ్రీమతి జి. అలివేలమ్మ స్వాగతం పలికారు.

శాసనసభ్యులు శ్రీ సత్యనారాయణరావు, శాసనమండలి సభ్యులు శ్రీ. చంద్రశేఖరరెడ్డి కాలేజీ రావడానికి కారకులని శ్రీ రాజీ సత్యనారాయణ చెప్పారు.

కాలేజీ స్థాపనకు విరాళాలు ఇచ్చిన వారికి మునిసిపల్ చైర్మన్ శ్రీ పిట్టా కృష్ణప్ప కృతజ్ఞత తెలిపారు.

శ్రీ హెచ్. సత్యనారాయణరావు మాట్లాడుతూ. కాలేజికి ఉదారంగా విరాళం రు 1 లక్ష ఇచ్చిన శ్రీ గట్టు నాగభూషణంను కొనియాడారు.

దివిదివి గ్రీకాలేజీగా త్వరలో భూమిపూజ చేస్తానని జూనియర్ కాలేజి, ఓరియంటల్ కాలేజి, మరాటీస్కూలుకు ప్రజలు కృషి చేయాలని తోరారు.

శ్రీ గట్టు నాగభూషణం వందన సమర్పణ చేశారు. (కం)

పుంగనూరు విద్యార్థుల ఆందోళన

పుంగనూరు, సెప్టెంబరు 5

ప్రభుత్వ బాలరాజ కళాశాల విద్యార్థులు డిగ్రీ కళాశాల కావాలని కోరుతూ తరగతులకు గైరు హాజరయారు. పురవీధులలో ఊరేగింపు జరిపారు. డిగ్రీ కళాశాల ఏర్పడేవరకు విద్యార్థులు సమ్మె సాగించదలచారు.

వివాహాలు

అనంతపురం శ్రీ సత్యసాయి కళ్యాణమండపంలో ప్రభుత్వ ఆస్పత్రిలో పనిచేసే ఫార్మసిస్టు కళాకారుడు శ్రీ వి. అశ్వర్థనారాయణ కుమార్తె చి॥ సౌ॥ భాస్కరీ దేవికి, శ్రీ కి. భీమయ్య (హైద్రాబాద్) కుమారుడు చి॥ కి. రవీంద్రబాబుకు ఈ నెల 1వ తేదీన వివాహము వైభవంగా జరిగినది. వధువరులు వివాహమునకు విచ్చేసిన వధూవరులను ఆశీర్వదించిరి.

★ ★ ★

బోధన్‌లో వి.ఎస్. కె. బాలమ్మన్ ఏజెన్సీలు, శ్రీ సాయిటెక్ స్టోరియమ్ యజమానులు, శ్రీ మతి ఎస్. వకీర్ అహ్మద్ దంపతులు తమ పుత్రిక చి॥ సౌ॥ షాహీన్ బేగం, కుమారులు వి టీవరు చిరంజీవి మహ్మద్ ఇస్మాయిల్‌కి ఇచ్చి ఈనెల 29న ఉదయం 9 గంటలకు వివాహం చేశారు. ఏతన్ శుభముహూర్తానికి బంధువులు, మిత్రులు, స్థానిక అధికారులు వచ్చి వధూవరులను ఆశీర్వదించారు.

రాష్ట్రస్థాయి యువజన శిక్షణ శిబిరం

హైదరాబాద్, సెప్టెంబరు 5

రాష్ట్రస్థాయి యువజన సర్వీసుల శాఖ మంత్రి శ్రీ పి. గోవర్ధన రెడ్డి అయిదు రోజుల పాటు రాష్ట్రస్థాయి యువజన నాయకత్వ శిక్షణ శిబిరాన్ని హైదరాబాదులో ప్రభుత్వం నిర్వహించింది తెలియజేశారు. కేంద్రజాతీయ సర్వీసుల మంత్రి శ్రీ ఎన్. డి. తివారీ ఈ శిబిరాన్ని ప్రారంభించారు. ముఖ్యమంత్రి శ్రీ భవనం వెంకట్రాం అధ్యక్షత వహించారు. ఈ శిబిరంలో అన్ని జిల్లాల నుండి సుమారు 100 మంది యువజనులు పాల్గొన్నారు. స్వాతంత్ర్య పోరాటం, పంచవర్ష ప్రణాళికలు, నూతన 20 అంశాల కార్యక్రమం, సాంఘిక దుర్గుణాలు నిర్మూలన, స్వయం ఉపాధి పథకాలు, సామాజిక అటవీ పథకం, గ్రామీణాభివృద్ధిలో యువజనుల పాత్ర మొదలైన విషయాలు శిబిరంలో చర్చించారు. క్రీడా మంత్రి సహకారంలో యువజనుల కోసం క్రీడల పోటీలు ఏర్పాటుచేశారు.

ఈ శిక్షణలో పాటు హైదరాబాదు పురపాలక సంఘం, జాతీయ సేవా పథకాల సహకారంతో క్రమదాన శిబిరాలు కూడా ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా చలనచిత్ర ప్రదర్శనలు కూడ జరిగాయి. ఈ శిబిరానికి సంపూర్ణ సహకారాన్ని అందజేసిన యువజన సంఘాలను మంత్రి శ్రీ పి. గోవర్ధన రెడ్డి అభినందించారు.

హెడ్‌మాస్టర్‌పై ఆరోపణలు

హైదరాబాదు, సెప్టెంబరు 5:

హైదరాబాదులోని ఏయే ఐదారు ప్రభుత్వ హైస్కూలు ప్రధానోపాధ్యాయుడు శ్రీ జి. సుదర్శన్ కొత్త విద్యార్థుల వద్ద నుండి రూ 100 చొప్పున, పాత పిల్లకాయల నుండి రు 5 చొప్పున 1981—82 విద్యా సంవత్సరంలో వసూలు చేయడమే కాక ప్రభుత్వ ఆదేశాలకు వ్యతిరేకంగా విద్యార్థుల అటెండెన్సు షార్టేజి కింద డిటెయిన్ చేసి వారి భవిష్యత్తు పాడు చేశారని స్థానిక లోకేదరి కార్యవర్గ సభ్యులు శ్రీ ఎ. నారాయణ పత్రికా ప్రకటనలో ఆరోపించారు.

లోకేదర్‌లో బాటు, జనతా పార్టీ, స్వాతంత్ర్య సమరయోధుల సంఘం, విద్యార్థి సంఘాలు టీచర్ల యూనియన్ స్కూలు ఎడ్యుకేషన్ డైరెక్టరు శ్రీ పి. ఆదినారాయణకు వంటగా ఆయన జాయింటు డైరెక్టరు శ్రీ ఎ. సత్యనారాయణచే దర్యాప్తు చేయించారు. 81 సంవత్సరం నవంబరు 4 వ తేదీన జరిగిన దర్యాప్తులో శ్రీ సుదర్శన్‌పై వచ్చిన ఆరోపణలన్నీ ఋజువయ్యాయని కాని ఆయనపై ఎట్టి చర్య తీసుకోలేదని ఆయన తెలియజేశారు.

హైదరాబాదు, సెప్టెంబర్ 5:

డి.సి. నరేంద్ర కాలనీ చెన్నయ్యకేశవ అజంపురలోని, పురజనుల ఆధ్వర్యంలో శ్రీ గణేశ్ ఉత్సవాలు సెప్టెంబరు 2 నుండి ప్రతి రోజూ పూజలు భజనలు, వివిధ సాంస్కృతిక, చలనచిత్ర కార్యక్రమాలు నిర్వహించారు. శ్రీ డి. నరేందర్, చెన్నకేశవ రావు, యం. శ్రీనివాసరావు, యస్. సత్యనారాయణ్, డి.వి. విశ్వేశ్వర రావు, డి. వాసేశ్వర రావు తదితరులు పై ఉత్సవ కార్యక్రమాలలో పాల్గొన్నారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

డైరెక్టర్ కార్యాలయము
ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ప్రివెంటివ్ మెడిసిన్,
పబ్లిక్ హెల్త్ లేబొరేటరీస్ అండ్ ఫుడ్ (హెల్త్) అథారిటీ
నారాయణగూడ, హైదరాబాదు — 29

No. 21/A4A/82 తేదీ: 23-8-82

టెండరు నోటీసు

డైరెక్టరేట్ ఆఫ్ ఇన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ప్రివెంటివ్ మెడిసిన్, పబ్లిక్ హెల్త్ ల్యాబొరేటరీస్, అండ్ ఫుడ్ (హెల్త్) అథారిటీ, నారాయణగూడ, హైదరాబాద్ వారికి లేబొరేటరీ పరికరములు, అపరేటస్ వగైరాలు సరఫరా చేయుటకై టెండరు నోటీసు.

1. ఈ క్రింది వాటిని ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ప్రివెంటివ్ మెడిసిన్ నారాయణగూడా, హైదరాబాద్ వారికి సరఫరా చేయడానికై నిర్ణీత ఫారములలో దూస్లికేటు నందు సీలువేసిన కవర్లలో టెండర్లు కోరబడుచున్నవి.

(1) లేబొరేటరీ పరికరములు: అపరేటస్ (Apparatus) వగైరా.

II. నిర్ణీత టెండరు ఫారములు మరియు నియమ నిబంధనలకుగాను వాటి ఖరీదు క్రింద రు. 15 (పదిహేను రూపాయలు మాత్రమే) మరియు 0.70 పైసలు అమ్మకపు పన్ను నగదుగా లేదా డైరెక్టర్, ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ప్రివెంటివ్ మెడిసిన్ పబ్లిక్ హెల్త్, లేబరేటరీస్ అండ్ ఫుడ్ (హెల్త్) అథారిటీ, నారాయణగూడ, హైదరాబాద్ పేర్న స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్ / స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో బ్యాంక్ / డిమాండు డ్రాఫ్టు లేదా చలాన/మనియార్డరు ద్వారా చెల్లించి ది. 15-9-82 నాడు లేక అంతకుముందుగా ఏ పని దినమునైనా డైరెక్టరేట్ ఆఫ్ ఇన్‌స్టిట్యూట్ ప్రివెంటివ్ మెడిసిన్, పబ్లిక్ హెల్త్ లాబ్స్ అండ్ ఫుడ్ (హెల్త్) అథారిటి. నారాయణగూడా, హైదరాబాదు వారి కార్యాలయంనందు ఆఫీసు వేళలలో పొందవచ్చును.

III. టెండరు ఫారం ఖరీదు మరియు అమ్మకం పన్నులు విడి విడిగా చలాను రూపంలో ఈ క్రింది విధంగా చెల్లించవలెను. ప్రభుత్వ లావాదేవీలు నిర్వహిస్తున్న స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాదు గన్ హౌండ్రి, హైదరాబాద్ లేదా ఏదేని వాటి బ్రాంచీలలోగాని లేదా ఆంధ్ర ప్రదేశ్ పద్దును నిర్వహిస్తున్న స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా / రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియాలో గాని లేదా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఖజానాలో లేదా సబ్ ట్రజరీలో యీ క్రింది ఆకౌంటు క్రింద జమ కట్టవలెను.

Cost of Tender Form :
"082 Public Health Sanitation and Water Supply other receipts – and
Sale Tax Rs. 0.70 np
"040 Sales Tax B. Other receipts cost of Sales Tax on Tender forms.

IV. రాష్ట్రంకు వెలుపలవున్న టెండరుదారులు టెండరు ఖరీదు మరియు అమ్మకపు పన్నును ప్రభుత్వ లావాదేవీలు నిర్వహిస్తున్న స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్/స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా లేదా రిజర్వు బ్యాంకు ఆఫ్ ఇండియాలో ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వమునకు జమకట్టవలెను. లేదా

డైరెక్టర్, ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ప్రివెంటివ్ మెడిసిన్, పబ్లిక్ హెల్త్ లేబొరేటరీస్ మరియు ఫుడ్ (హెల్త్) అథారిటి, నారాయణగూడ, హైదరాబాద్ పేర్న బ్యాంకు డ్రాఫ్టు ద్వారా గాని లేదా మనియార్డరుద్వారా గాని చెల్లించవలెను.

గమనిక : టెండరుఫారము ఖరీదు మరియు అమ్మకం పన్ను క్రింద చెల్లించిన సొమ్ము ఎట్టి పరిస్థితులలోను వాపసు చేయబడదు.

V. టెండర్లు సరిగా వ్రాయబడి సీలువేసిన కవర్లలో డైరెక్టర్, ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ప్రివెంటివ్ మెడిసిన్, పబ్లిక్ హెల్త్ లేబరేటరీస్, ఫుడ్ (హెల్త్) అథారిటి, నారాయణగూడా, హైదరాబాదులో తేది: 22-9-82 సా. 4 గం. వరకు అందుకొనబడి ది. 23—9—82 నాడు మ. 2-30 గం.లకు టెండరుదారుల సమక్షంలో తెరువబడును.

VI ధరావత్తు సొమ్ము క్రింద రు. 1,000 (వేయి రూపాయలు మాత్రం)ను స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాదు లేదా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా పైన డైరెక్టర్, ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ప్రివెంటివ్ మెడిసిన్ పబ్లిక్ హెల్త్ ల్యాబ్స్ అండ్ ఫుడ్ (హెల్త్) అథారిటి, నారాయణగూడా, హైదరాబాదు వారి పేర్న డిమాండు డ్రాఫ్టును పొంది, సదరు బ్యాంకు డ్రాఫ్టును టెండరుతో తప్పనిసరిగా జతపర్చి సమర్పించవలెను.

(సం) డైరెక్టర్.

DIPR No. 1661/Advt/C2/82

జంట నగరాలలో సినిమాలు

తెలుగు:

కియ్యాల అమ్మాయి
కలవారి అబ్బాయి — దేవి 70, తిరుమల, షామ్, సబరాజ్
పగబట్టిన సింహం — వంధ్య 70 మీరా, సత్యం 70, శోభన, శ్రీరామణ, కోదార్క్ 70, శ్రీదేవి, రాధిక ప్యారడైజ్
అమరగీతం — మీరాడిల్స్
నాలుగుస్థంభాలాట — సత్యటాకీస్
గొప్పాలకృష్ణుడు — అప్సర
జగన్నాథ రథచక్రాలు-వెంకటేశ్ 70, రాజేశ్వరి
గోల్కొండ అబ్బాయి - సంగం, చిత్రాజి,
వయ్యారి భామలు వగలమారిభర్తలు - దీపక్, శీష్‌మహల్, అంజలి.
ఈ చరిత్ర ఏపిరాతో - సుదర్శన్ 70,
స్వయంవరం - శాంతి,
ప్రతీకారం - వసంత్
కొత్తబతుకు - సుదర్శన్ 35, అలంకార్,
జస్టిస్ చౌదరి — కారకరామ,
కుతలేక — వంధ్య—35

హిందీ:

సన్‌సజన్ - రాయల్, సూరజ్, అంబా, రాజాథీలర్స్, విమల్ సులాన్, ఏ-దక్కన్ బందావనాన్— నవరంగ్, అశా, కమల్
గజల్ — రామకృష్ణ 70, ప్రకాశ్, సుధా థీలర్స్, ప్రభాత్ 35 స్కైలైన్, గౌతమ్, రామ్
లవ్‌స్టోరీ — మనోహర్
ఆయాసావన్ బామ్‌కే — లత
ఉస్తాదా — ఆనంద్
దీకార్ — జమ్మూ
దౌలత్ — టియారాటాకీస్
పాంచ్ ఖైదీ - మినిపాలెస్
అస్పాదలో — సర్కస్
దో ఉస్తాద్ — ప్రకాశ్
తెరీకిసమ్ — సుభాష్
రాజ్‌కుమార్ — అశోక్
ఖాయ్ హోతాఐసా - బాలాజి
దోస్ - రామ్‌థియేటర్
క్వాకాకి దివానీ - మినర్వా
హీరో కా చోర్ - సంతోష్ 70, పద్మమాలేపార్ - రామకృష్ణ 35
వర్డ్ అవుర్ ఖానూన్ - చిత్రాంతి, గుంగ్రూకి ఆవాజ్—పరమేశ్వరి 35, ప్రేమరోగ — దిలీప్, బాడ్-దార్ - పరిహాస్ 70, పవర్‌హాలర్ — మహేశ్వరి, మంజు
డేర్‌ప్రేమీ — వెంకటరమణ 70

ఇంగ్లీషు:

దిస్ప్రైజ్ లవ్‌డమీ -అమరావతి 70
ఎస్కేప్ టు విక్టరీ - సంగీత 70
పంపీడ్‌కాన్ — ప్రభాత్ 70
కూలి - టివోలి
మిస్టర్ రిలో — ప్లాజా
ది ఓటెన్ — లైట్‌హౌస్
బ్రంక్ ఆఫ్ టెన్ - షహీన్
పైలేట్స్ ఆఫ్ ది 20యత్ సెంచరీ - లిబర్టీ
"టంటోలేరా" - కిషోర్
కమాండోస్ - పద్మావతి
ఫ్రిన్‌క్స్ - రాయల్
ది ఆఫీర్ — శ్రీనివాస 35
కంగ్ ఫు ఆన్ 7 స్పెప్స్ - వన్న 35
బాల్ ఎన్ డార్లింగ్ - ప్లెజింగ్ 35

మలయాళం:

ఇని అవల్ ఉరంగట్టే-లైట్‌హౌస్
తకరా - డ్రీంలాండ్

ఉదయం సినిమాలు

తెలుగు:

కుతలేక - అలంకార్
పర్వతాల — అనంత
పెళ్లిడుపిల్లలు - వెంకటేశ్, కోదార్క్
స్వయంవరం - చిత్రాజి
పార్వతి పరీక్షపెట్టింది— సుదర్శన్ 35,
నాగాభరణం — దీపక్
గోల్కొండ అబ్బాయి — అమరావతి
దేశద్రోహులు — అంజలి
వాపేరే జాపీ - సంగం
పీతాంబరమ్మ — వెంకటరమణ 70
సత్యభామ — శాంతి
మంచిమనసులు — శ్రీనివాస 35
వయసు పిలిచింది - మహేష్
జేమ్స్‌బాండ్ 777 — చిత్రాంతి
మీర్జా సాయిబాబా — సుధా

హిందీ:

హంగేరా ఆసిబేహీ — వన్న 35
36 ఘంటే - దిలీప్
బంజారికి రాణి - రాయల్
బదలా లేస్తా - ప్రభాత్ 35
మంజిల్ — అశోక్
బజార్ - సంతోష్
పియత్ - మహేశ్వరి 70
సచ్చాజూటా — మినిపాలెస్
అర్మాన్ — మంజు
గుంగ్రూకి ఆవాజ్ — సంగీత్.
హం కిసీకిసే — నవరంగ్
పారిష్ - పరిహాస్
పారస్ — పరమేశ్వరి
బికెపిటీస్ — కిషోర్

ఇంగ్లీషు:

స్వైరిమాన్ - సంగీత్ (1-45)
ప్రెగ్నెన్సీ అండ్ చైల్డ్ బర్త్ - మనోహర్

తమిళం:

సత్యమందిరం — ప్లెజింగ్
అంద 7 నట్కల్ - ఆనంద్, లిబర్టీ

మళయాళం:

మనవరి కియిడు - మినర్వా

Andhra Pradesh State Electricity Board

టెండరు నోటీసు APT 28/82

పోమయాలపల్లి (220 కె. వి. శ్రీశైలం — గుత్తి శైనులోకాక్ టాపింగ్) నుండి కర్నూలులో గల వి. పి. కాల్పెడ్స్ సబ్‌స్టేషన్ వరకు 220 కెవి డి.సి లైను వెలకొల్పుటకుగాను స్పెసిఫికేషన్ నెం. APT 28/82 కు సంబంధించిన టెండర్లు చేరవలసిన తేది 20—9—1982 మ. 12 గం. వరకు పొడిగించడమైనది. టెండర్లు ది 21—9—1982 నాడు ఉ. 11 గంటకు తెరువబడును.

(సం) ఇఆర్. కె. వి. కుమారదత్

పోస్ నెం. 30506 — సూపరింటెండింగ్ ఇంజినీర్
ఎక్స్‌టెన్షన్ : 294 లేదా 256 — టెక్నికల్ ఎంక్వైరీస్ (ప్రాజెక్టు)
తంతి : SETEC
టెలెక్స్ : HE : 318
DIPR No. 529/C3/Ad. II/82

ఆంధ్రప్రదేశ్ గవర్నమెంటు ఓరియంటల్ మాన్యుస్క్రిప్ట్స్ అండ్ రిసర్చ్ ఇనిస్టిట్యూట్
(స్టేట్ ఆర్కివ్స్ బిల్డింగ్) తార్నాక, హైదరాబాద్-7

తాళపత్రాలు & కాగితపు వ్రాత ప్రతుల కొనుగోలుకు

నోటిఫికేషన్

తెలుగు, సంస్కృతం, హిందీ, ఉర్దూ, అరబిక్, పర్షియన్ వగైరా భాషలలో గల తాళ్ల పత్రాలు మరియు కాగితపు స్క్రిప్ట్స్ మరియు పురాతన ముద్రిత పుస్తకములను కొనుగోలు చేయుటకై మాన్యుస్క్రిప్ట్స్ పర్చేజ్ కమిటి, తార్నాక, హైదరాబాదులోగల స్టేట్ ఆర్కివ్స్ బిల్డింగ్‌లో గల డైరెక్టర్ కార్యాలయము, ఆంధ్రప్రదేశ్ గవర్నమెంటు ఓరియంటల్ మాన్యుస్క్రిప్ట్స్ లైబ్రరీ & రిసర్చ్ ఇనిస్టిట్యూట్‌లో సమావేశము కానున్నది. కనుక పైన తెల్పిన మాన్యుస్క్రిప్ట్స్ మరియు పుస్తకాలు గల్గివుండి వీటిని అమ్మగోరు లేదా విరాళంగా ఇవ్వగోరువారు అట్టి మాన్యుస్క్రిప్ట్స్ మరియు పుస్తకాలు జాబితానూ ఈ డిపార్టుమెంటు డైరక్టరుకు ఈ నోటిఫికేషన్ ప్రచురితమైన తేదీ లగాయతు ముప్పది రోజులలోగా పంపవలెను.

ముఖ్యగమనిక : సాహిత్య పరమైన మరియు శాస్త్రీయమైన పుస్తకాలు (శాస్త్రాలు) మాత్రమే కొనుగోలుకు తీసుకోబడును.

డా॥ వి. వి. ఎల్. నరసింహారావు
డైరక్టర్
ఆంధ్రప్రదేశ్ గవర్నమెంటు ఓరియంటల్
మాన్యుస్క్రిప్ట్స్ లైబ్రరీ & రిసర్చ్ ఇనిస్టిట్యూట్
(స్టేట్ ఆర్కివ్స్ బిల్డింగ్), తార్నాక, హైదరాబాద్—7.

DIPR No. 1673/Advt.I/C2/82

భూముల అమ్మకము నోటీసు

అనంతపురము జిల్లా లాడివర్తి పట్టణములో వెంచేయియున్న శ్రీ బుగ్గ రామలింగేశ్వరస్వామి మరియు శ్రీ చింతల వెంకటరమణస్వామి దేవస్థానముల పొక్కు భక్తముల్లైయున్న క్రింద కనబరచిన భూములను 11—9—82 వ తేదీన ఉదయము 11 గంటలకు శ్రీ చింతల వెంకటరమణస్వామి దేవస్థానము ఆవరణములో బహిరంగవేలములో అమ్మబడును. వేలం షరతులు దేవస్థానము పేషేజరుగారి ఆఫీసువద్దగాని, లేదా ఎండోమెంట్సు అసిస్టెంట్ కమిషనరు అనంతపురము వారి కార్యాలయమునుండి గాని తెలుసుకొనవచ్చును.

1. శ్రీ బుగ్గరామలింగేశ్వర స్వామి దేవస్థానము

సర్వే నెంబరు	విస్తీర్ణము ఎం. సెం.	స్వభావము	భూమివుండు గ్రామము
1) 5	6—80	కుష్కి	చిన్నపొలమడ గ్రామ పొలము
2) 7	2—79	కుష్కి	చిన్నపొలమడ గ్రామ పొలము
3) 171	13—46	కుష్కి	పుట్లూరు గ్రామ పొలము
4) 717	10—14	కుష్కి	తాడిపత్రి పొలము

2. శ్రీ చింతల వెంకటరమణస్వామి దేవస్థానము

సర్వే నెంబరు	విస్తీర్ణము ఎం. సెం.	స్వభావము	భూమివుండు గ్రామము
1) 1155	13—05	కుష్కి	తాడిపత్రి పొలము
2) 130	0—71	తరి	తాడిపత్రి పొలము
3) 69	0—55	తరి	తాడిపత్రి పొలము
4) 263	9—06	కుష్కి	నందలపాడు గ్రామ పొలము
5) 161	4—52	కుష్కి	వంగనూరు గ్రామ పొలము
6) 694-1	1—47	కుష్కి	వీరాపురము గ్రామ పొలము
7) 694-3	0—62	కుష్కి	వీరాపురము గ్రామ పొలము

ఇట్లు,
దేవస్థానముల మేనేజరు.
28—8—82



విద్యార్థి సంఘం ఎన్నికల ఫలితాలను నిరీక్షిస్తున్న విద్యార్థులు.

మోత్కూరు హైస్కూలు విద్యార్థి సంఘం ఎన్నికలలో ఎ. ఐ. ఎస్. ఎఫ్. విజయం

మోత్కూరు, సెప్టెంబరు 5

మోత్కూరులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థి సంఘానికి ఎన్నికలు జరిగాయి. 530 మంది విద్యార్థులు 5 గురు విద్యార్థి నాయకులను ఎన్నుకున్నారు. ఈ ఎన్నికలలో విద్యార్థి సంఘాలు వాలుగు పోటీకి తలపడిబంలో ఈ ఎన్నికలకు సర్వత్రా సార్వత్రిక ఎన్నికలకు జరిగినంత పందిని కల్పించాయి. ఎ. ఐ. యస్. ఎఫ్, యస్. ఎస్. ఐ, ఎ. ఐ. పి. పి. మరియు పి. డి. యస్. యు. పోటీ చేశాయి.

ఈ ఎన్నికలలో ఎ.ఐ.యస్.ఎఫ్.కి చెందిన నలుగురు ఎస్.ఎఫ్.ఐ. కి చెందిన ఒక అభ్యర్థి ఎన్నిక కాగా బాలురల ప్రతినిధిగా ఎ. జి. పి. పి కి చెందిన కుమారి యం. భాగ్యలక్ష్మి గెలుపొందింది.

ఎ. ఐ. యస్. ఎఫ్. ప్రెసిడెంటు, కార్యదర్శి, విజ్ఞాన విహార యాత్రల కార్యదర్శి, సాంస్కృతిక కార్యదర్శి పదవులను కైవసం చేసుకోగా యస్. ఎఫ్. ఐ. క్రీడల కార్యదర్శి పదవిని చేజిక్కించుకుంది.

ప్రెసిడెంటుగా ఆర్. మల్లయ్య (ఎ. ఐ. ఎస్. ఎఫ్) తన సమీప ప్రత్యర్థి ఎ. జి పి పి. కి చెందిన జి. రమేశ్‌పై 56 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. కార్యదర్శిగా కె. సర్వయ్య (ఎ. ఐ. ఎస్. ఎస్.) కి చెందిన ఎస్. సర్వయ్య (ఎ. జి. పి. పి.)పై గెలిచారు. శ్రీ సర్వయ్యకు మొత్తం 2568 ఓట్లు పడాయి విజ్ఞాన విహార యాత్రల కార్యదర్శిగా ఆర్. సర్వయ్య సాంస్కృతిక కార్యదర్శిగా కె. రాం రెడ్డి గెలిచారు. వీరు పదవగా 145 206 ఓట్లను గెలుచుకున్నారు.

క్రీడల కార్యదర్శిగా ఎస్.ఎఫ్.ఐ. అభ్యర్థి యం. డి. ఐజీర్ 293 ఓట్లు సాధించి గెలుపొందారు. ఇతనికి పదిన్ని ఓట్లు మరే అభ్యర్థికి రాలేదు. బాలికల ప్రతినిధిగా యం. భాగ్యలక్ష్మి 35 ఓట్లు సాధించి (ఎ.ఐ.యస్.ఎఫ్) అభ్యర్థిని ఓడించింది. గత సంవత్సరం జరిగిన ఎన్నికలలో (ఎ. ఐ. యస్. ఎఫ్) మొత్తం స్థానాలు గెలిచింది. అప్పుడే మరే యితర విద్యార్థి సంస్థ పోటీ చేయలేదు.

ఈసారి ఏ. జి. పి. పి. ఎస్. ఎఫ్. ఐ, డి. యస్. యు. రంగంలో దిగడంతో యస్. యుఫ్. ఐ. పునాదులు కొంత కదిలాయి. పి. డి. యస్. యు. అభ్యర్థులు ఓడిపోయారు.

ఈసారి ఎన్నికలతో విద్యార్థులు చాలా ఉత్సాహంగా పాల్గొన్నారు. పోలీసు గస్తీలో పోలింగ్ 10—30 వి. లకు ప్రారంభమైంది. పోలింగ్ పూర్తయ్యేసరికి 2 గం॥ అయింది. ఎన్నికలలో బ్యాలెట్ పేపర్ కాక పోవటంతో విద్యార్థి ఓటర్లు పేర్లు రాయాల్సి వచ్చేవరకు చాలా ఓట్లు చెల్లలేదు. ఈ ఒక్క లోపం మినహా ఎన్నికలు సక్రమంగానే జరిగాయి.

"జంతు, వృక్ష సంపద మనుగడపైనే మానవ మనుగడ ఆధారపడి వుంది"—ఇందిరా గాంధి

(27 వ వన్యప్రాణి సప్తాహానికి ఇచ్చిన సందేశంలో మన ప్రియతమ ప్రధాని అభిభాషణం)

పై అభిభాషణను విపులీకరిస్తూ, ఆంధ్ర ప్రదేశ్ లోని యీ క్రింది మూడు వర్గాలకు చెందిన అసలు సిసలైన ఆంధ్ర ప్రదేశ్ విద్యార్థుల నుండి ఇంగ్లీషు, హిందీ, లేదా ఉర్దూ మరియు తెలుగు భాషల్లో దాదాపు 1000 పదాలలో వ్యాసాలను ఆంధ్ర ప్రదేశ్ అటవీశాఖ కోరుతున్నది.

(1) హైస్కూలులు
(2) జూనియర్ కాలేజీలు
(3) డిగ్రీకాలేజీలు/యూనివర్సిటీలు
} ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో గలవి.

పాల్గొనేవారు తమ వ్యాసాలను, తమ సంస్థ చిరునామాలో పాటు "28 వ వన్య ప్రాణి సప్తాహం" అని స్పష్

కోటి రూపాయలు భీమా చేయించిన అధికారికి అవార్డు

కరీంనగర్, సెప్టెంబరు 5:

జీవిత భీమా సంస్థ హిందూస్థాన్ డివిజనల్ మేనేజర్ శ్రీ పి. ఆర్. వేణుగోపాలరావు ఆధ్వర్యాన 81-82 వ సంవత్సరం కోటి రూపాయలు వ్యాపారం చేసిన కరీంనగర్ డివిజన్ మేనేజర్ శ్రీ గోవిందరెడ్డి తదితర ఏజెంట్లకు ఇటీవల బహుమతులు పంపిణీ చేశారు.

జీవిత భీమా సంస్థ ఏజెంట్ అయిన కౌన్సిలర్ జోన్నా శేషయ్య ఈ ఏడాది మార్చి నెలాఖరుకు రు. 11 లక్షల వ్యాపారం చేయించిన సందర్భంగా కరీంనగర్ డివిజన్ మేనేజర్ శ్రీ గోవిందరెడ్డి ఆయనకు బంగారు పతకం అందచేశారు.



శ్రీ ఆర్. నాగార్జునప్రసాదు

అనంతపురం, సెప్టెంబరు 5

అనంతపురం ప్రభుత్వ ఆర్ట్స్ కాలేజీనుండి బి. కాం. 2 వ సంవత్సరంలో మొదటి శ్రేణిలోను, 3 వ సంవత్సరం డిస్టింక్షన్‌లోను ఉత్తీర్ణులై కాలేజీవారిచే బంగారుపతకం పొందారు. ఆర్థశాస్త్ర సంఘంవారు ఈ విద్యార్థిని సన్మానించారు. స్టాటిస్టిక్స్‌లో 100 కి 100 మార్కులు తెచ్చుకొన్న ఘనత ఈ అమ్మాయికి దక్కింది.

ది వెస్ట్ గోదావరి కో-ఆపరేటివ్ షుగర్స్ లిమిటెడ్

భీమడోలు-534 425.

అమ్మకము నోటీసు

17.8.1982వ తేదీన భీమడోలు షుగర్ ఫ్యాక్టరీలో క్రిషి కవర్ ట్రిల్లర్ మరియు ట్రాక్టరోలు జీపు ఇంజనుల అమ్మకమునకు సంబంధించిన టెండరు తేది 20.9.82కు బాయిదా వేయబడినది. ఇందు మూలముగా తెలియజెయుచున్నది. టెండరు ఫారములు మరియు దీని షరతులు ఫ్యాక్టరీపనిచేయుదినములలో రు. 2 లు చెల్లించి పొందవచ్చును. టెండర్లు 20.9.82వ తేది మధ్యాహ్నం గం. 2 వరకు స్వీకరించి అదే రోజు గం. 3 కు తెరవబడును.

మేనేజింగ్ డైరెక్టర్

వేములవాడ సమితిలో పజాహిత కార్యక్రమం అమలు

హైదరాబాద్, సెప్టెంబర్ 5

కరీంనగర్ జిల్లా, వేములవాడ పంచాయతి సమితిలో 20 అంశాల ఆర్థిక కార్యక్రమం క్రింద రు. 24.66 లక్షల ఖర్చుతో 488 మంది షెడ్యూల్డు కులాలకు, 62 మంది షెడ్యూల్డు తెగలకు 159 మంది వెనుకబడిన తరగతులు సన్నకారు రైతులకు ప్రయోజనం కలిగించే 164 సామూహిక వ్యవసాయ పంటి బావులను త్రివ్వారు. ఈ బావులవల్ల ఈ సమితిలో 842 ఎకరాలకు సేద్యపు నీరు లభిస్తుంది.

ఈ ఏడాది రు. 10.2 లక్షల ఖర్చుతో 60 సామూహిక వ్యవసాయ పంటి బావులను, 17 వ్యక్తిగత వ్యవసాయ పంటి బావులను చేపట్టాలని ఉద్దేశించినట్లు, రు. 1.92 లక్షల ఖర్చుతో 35 ఎలక్ట్రిక్ మోటారులను, 1.9 లక్షల ఖర్చుతో 75 జతల ఆరక ఎద్దులను రైతులకు అందించాలని ఈ సమితి ఒక కార్యక్రమాన్ని రూపొందించుకున్నది.

జాతీయ గ్రామీణ ఉపాధి కల్పనా కార్యక్రమం క్రింద రు. 9.55 లక్షల ఖర్చుతో 48 రోడ్డు పనులు, పాఠశాల భవనాలు, మంచినీటి బావులు, చిన్న నీటి పనుల పనులను పూర్తిచేశారు.

1981 – 82 లో ఒక్కొక్కటి వెయ్యి రూపాయలు ఖర్చుతో 430 ఇళ్ళను నిర్మించారు. 734 మంది షెడ్యూల్డు కులాలవారికి, 36 మంది షెడ్యూల్డు తెగలవారికి, 73 మంది వెనుకబడిన తెగలవారికి యివ్వడానికి యిక్కడ మొత్తం 845 ఇళ్ళను నిర్మించాలని తలపెట్టారు. ఈ ఏడాది ఈ పథకం క్రింద మరో 140 ఇళ్ళు మంజూరయ్యాయి.

వ్యవసాయోత్పత్తుల అధిక దిగుబడికి ముఖ్యంగా అవసరమైనవి, మానెగింజలు ఎక్కువ ఉత్పత్తి చేయడానికి ఈ ఖరీఫ్ పంట కాలంలో రు. 4 లక్షల మేరకు రుణాలు యిచ్చారు. వ్యవసాయ పద్ధతుల నిర్వహణలోనూ, అధిక దిగుబడి తంగడాల సర్వరీలను ఏర్పాటు చేయడంలోనూ ప్రదర్శన కేంద్రాలను నిర్వహించే నిమిత్తం మల్లారం, దుద్రారం, గొల్లపల్లి గ్రామాలను ఎంపిక చేశారు. సామాజిక అటవీ కార్యక్రమం క్రింద ఈ వర్షాకాలంలో రైతులకు ఈ బ్లాకులో 50,000 మొక్కల్ని పంపిణీ చేశారు. అంతేగాక "వన మహోత్సవం" కార్యక్రమం క్రింద పాఠశాల పిల్లలకు 775 మొక్కల్ని పంపిణీ చేశారు. వేములవాడలో ఏర్పాటు చేసిన మహిళా మార్కెట్ బజార్ ప్రజలకు నిత్యావసర సరుకులను అందజేస్తున్నది.

ఆదర్శం—ఆచరణ: ప్రజలకు ప్రధాని విజ్ఞప్తి

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 5.

ఆదిశంకరుని వంటి ధార్మిక నాయకులు నెలకొల్పిన ఆదర్శాలు ఆచరణలో పెట్టేందుకు సమస్తూర్తిగా కృషి చేయాలని ప్రధాని శ్రీమతి గాంధీ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

ఇక్కడి శ్రీ శంకర విద్యా కేంద్రంలో జరిగిన విద్వాన్ సదస్సు ముగింపు సమావేశంలో ప్రధాని ప్రసంగించారు.

గుడిసెల పట్టాలు ఇవ్వాలని ఊరేగింపు

అనంతపురం, సెప్టెంబరు 5

అనంతపురం నవభారతి యువజన సంఘం ఆధ్వర్యాన 1 వ వార్డు యువజన కాలనీ దగ్గర సర్వే నం 126 భూమిలో గుడిసెలు వేసుకొన్న పేద ప్రజలు 5వ వార్డు వడమివంక దగ్గరి ఇందిరాగాంధినగరిలో 200 మంది గుడిసెలకు ఇళ్ళకు పట్టాలివ్వాలని "నవభారతి యువజన సంఘం వర్ధిల్లాలి" అంటూ పురవీధుల గుండా ఊరేగింపుగా వెళ్ళి తహసీల్దారుని ఆర్. డి. ఓ. కి తమకు పట్టాలు ఇవ్వాలని వినతి పత్రం సమర్పించారు. తగుదర్యాప్తు వెంటనే తీసుకొంటామని నాయకత్వం వహించిన నవభారతి యువజన సంఘం సభ్యులకు ప్రజలకు అధికారులు హామీ ఇచ్చారు.

షార్ట్‌హాండ్ పరీక్షలు

హైదరాబాదు, సెప్టెంబరు 5

సాంకేతిక విద్య, శిక్షణ మండలి కార్యదర్శి ఒక ప్రకటనలో తమ్మర్థి యరి సభకులలోను, తెలుగు, ఇంగ్లీషు షార్టుహాండ్ హైస్పీడ్ గల పరీక్షలు నగరంలో కె. ఎన్. మహిళా పాలిటెక్నిక్‌లో జరుపబడగలవని తెలిపారు వింగిన్ ఇంజనీరింగు సబ్జెక్టులలో పరీక్షలు మానిటర్యాంకు పద్ధతి ప్రభుత్వ పాలిటెక్నిక్‌లో జరుపబడుతాయి, డ్రాయింగు గ్రేడ్-2 (హయ్యర్) పరీక్షలు మానిటరింకు పద్ధతైన అర్హత కళాశాలలో జరుగుతాయి.

సెప్టెంబరు 7 నుంచి ఇంగ్లీషు, తెలుగు టైపురైటింగు, హయ్యరు, షార్టుహాండ్ పరీక్షలు కె ఎన్. పాలిటెక్నిక్ ప్రభుత్వ పాలిటెక్నిక్‌లలో నిర్వహించబడుతాయి.

కేంద్ర మంత్రి మండలి సభ్యులుగా కొత్తగా నియమింపబడిన శ్రీయుతులు ఎస్. కె. పి. సిన్హా, హెచ్. కె. ఎల్. భగత్ (సహాయ మంత్రులు), దిగ్విజయ్ సింగ్, అశోక్ గహ్లోట్ (ఉప మంత్రులు) చేత రాష్ట్రపతి శ్రీ జైల్ సింగ్ ఈ 2 వ తేదీన ప్రమాణ స్వీకారం చేయించారు.

ఇటీవల కేంద్ర ఆర్థికశాఖ సహాయ మంత్రిగా నియమింపబడిన శ్రీ పట్టాభి రామారావు.

యూనివర్సిటి టీచర్లు 20 నుండి సమ్మె

హైదరాబాదు, సెప్టెంబరు 5

రాష్ట్రంలోని 8 విశ్వ విద్యాలయాల్లోని 5 వేల మంది టీచర్లు తమ సమస్యల పరిష్కారానికి ఈ నెల 20 నుండి సమ్మె చేస్తారని రాష్ట్ర యూనివర్సిటీ టీచర్ అసోసియేషన్ సమన్వయ అధ్యక్షులు ప్రొఫెసర్ జి. మాధవరెడ్డి పత్రికల వారికి తెలియజేశారు.

శ్రీకృష్ణుడు నోరుతెరిస్తే 14 లోకాలు, ఇందిరేయులు తెరిస్తే సిమెంటు, నోట్లు

దేవరకొండ, సెప్టెంబరు 5

ఇందిరా కాంగ్రెసు నాయకులంతా ఎవరి శ్రీ కృష్ణుడని మీ కె పి. నాయకుడు శ్రీ జూపూడి యజ్ఞనారాయణ ఇటీవల నల్గొండ టౌన్‌హాలులో జరిగిన ఒక బహిరంగసభలో వ్యాఖ్యానించారు. శ్రీకృష్ణుడు నోరు తెరిస్తే పద్నాలుగు లోకాలు కనిపించాయి కాని ఇందిరేయులు నోళ్లు తెరిస్తే సిమెంటు బస్తాలు నోట్లు కనిపిస్తాయని ఆయన వివరించారు.

పార్లమెంటు అంటే ప్రధానమంత్రికి ఏమాత్రం గౌరవం లేదని, అందువల్లనే పార్లమెంటు సమావేశాలు జరుగుతున్నప్పుడు విదేశీ పర్యటనలు చేస్తున్నారని శ్రీ యజ్ఞనారాయణ విమర్శించారు. ప్రధానమంత్రి చూపిన మార్గంలోనే ముఖ్యమంత్రులు కూడా అసెంబ్లీని గౌరవించకుండా తిరుగుతున్నారని ఆయన ఆరోపించారు. ఈ సమావేశంలో భారతీయ జనతా యువమోర్చా అఖిలభారత అధ్యక్షుడు శ్రీ సత్యదేవ్‌సింగ్ కూడా ప్రసంగించారు.

శ్రీశైలం జలాల కోసం ఆందోళన శ్రీశైలం ఎడమ కాలువ రెగ్యులేటర్ సత్వరం నిర్మాణానికి ఆందోళన చేయాలని దేవరకొండ తాలూకా రైతు మహాసభ తీర్మానించింది. ఈ రెగ్యులేటర్ నిర్మాణాన్ని వెంటనే ప్రభుత్వం చేపట్టి ఈ తాలూకాకు కనీసం లక్ష ఎకరాలకు నీటి సౌకర్యం కల్పించాలని పేర్వాల పెద్దబాగు, మొండికుంటలవద్ద ఎనభై లక్షరూపాయల ఖర్చుతో నిర్మించిన తలపెట్టిన చెరువుకు రెండు తూములను ఏర్పాటు చేసి దీనివల్ల అదనంగా రెండు వేల ఎకరాలకు నీటివసతి సౌకర్యం కల్పించాలని తీర్మానించారు. ఇంతేగాకుండా దామిర్‌కోట పెద్దబాగుపై ఒక చెరువు నిర్మించాలని తాలూకాలోని సుమారు లక్ష ఎకరాలలో వేసిన అనుదం పైదులకు సోకిన తెగుళ్ళ నివారణకు యూరియా కారం పట్టిడీ మీద కీటకసంహారక మందులను వంపిణీచేసి రైతులను ఆదుకోవాలని తీర్మానించారు.

జర్నలిస్టుల సహకార సంఘం

పార్కింగ్ జర్నలిస్టుల సహకారగృహ నిర్మాణ సంఘం సర్వసభ్య సమావేశం ఎన్నికలు శ్రీ ఏ. పుట్టంరాజు అధ్యక్షతన జరిగాయి. శ్రీ కె. వి. రెడ్డి అధ్యక్షుడుగా, శ్రీ ఎ. ఎం. అక్బర్ ఉపాధ్యక్షుడుగా శ్రీ హమీద్ షరీఫ్ కార్యదర్శిగా, శ్రీ వి. గోవర్ధనరెడ్డి కోశాధికారిగా, శ్రీ జి. మల్లారావు, శ్రీ సయ్యద్ హుస్సేన్, శ్రీ ఆర్. జనార్దనరెడ్డి, శ్రీ వి. పుల్లంరాజు, శ్రీ షా బుద్దీన్ హాస్మీ డైరెక్టర్లుగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

జగిత్యాల, సెప్టెంబరు 5

ఈ నెల 2 వ తేదీన కరీంనగర్ నుండి జగిత్యాలకు వస్తున్న లారీ దమూరి క్యాంపు వద్ద ఒక చెట్టుకు ఢీకొనగా ఒక వ్యక్తి మృతి చెందాడు.

శిరువెళ్ళలో జూనియర్ కాలేజి ప్రారంభం

అళ్ళగడ్డ, సెప్టెంబరు 5

ఆళ్ళగడ్డ తాలూకా శిరువెళ్ళ గ్రామంలో శ్రీ పి. వి. తిమ్మారెడ్డి జూనియర్ కాలేజికి శ్రీ వెంకటరెంటి వెంకటసుబ్బయ్య ఇటీవల ప్రారంభోత్సవం చేశారు. మాజీమంత్రి శ్రీ ఇ. అయ్యపురెడ్డి ఈ సమావేశానికి అధ్యక్షత వహించారు.

శ్రీ నబీ సాహెబ్ (ఎం.ఎల్.సి.) శ్రీ సి. వి. తిమ్మారెడ్డి (మాజీ ఎం.ఎల్.ఎ.) ప్రసంగించారు. (కం)

శిరువెళ్ళ గ్రామ రోడ్ల దుస్థితి

శిరువెళ్ళ గ్రామంలోని వీధులన్నీ బాగా అధ్వాన్నంగా వున్నాయి. రోడ్లన్నీ గుంటలతో నిండిపోతే వాటిలో నీరు నిలిచి దుర్గంధ భూయిష్ఠంగా వుంటాయి. ఈ మురికి నీటివల్ల దోమల బెడద ఎక్కువవుతున్నది. నీటివల్ల ప్రజలు మలేరియా జ్వరాలకి లోనవుతున్నారు. తాలూకా కేంద్రాల కార్యాలయాలన్నీ ఈ గ్రామంలోనే వున్నాయి. (కం)



1981 జనాభా లెక్కలు ప్రాయటంలో మెరిట్ సర్టిఫికేటు, పెండి ఎత్తిం లభించిన మాదివరం ప్రధానోపాధ్యాయులు శ్రీ ఎం. సత్యనారాయణ వెలుగోడు టి. ఎ. సెంటర్ ఉపాధ్యాయ బృందంవారు ఆయనను సత్కరించారు.

ఇది సెలయేరు కాదు. కృష్ణా డెల్టాలోని శాయిరాజులంక కాలువ. మరమ్మత్తులు లేక చెత్త, చెదారం ముక్కలు నిలువెత్తు పెరిగిపోయాయి.

నల్లొండజిల్లా కరువుప్రాంతంగా ప్రకటనకై అభ్యర్థన

హైదరాబాద్, సెప్టెంబరు 5

వర్షాభావంవల్ల నల్గొండ జిల్లాలో దుర్భిక్ష పరిస్థితి నెలకొని వున్నదని, వర్షాలు పడినందున జొన్న, సజ్జ, ఆముదాలు తదితర పంటలు ఎండిపోయాయని ఇందుర్తి గ్రామ సర్పంచ్ శ్రీ ఎం. నారాయణరావు ఒక ప్రకటనలో తెలిపారు. గ్రామాలలో పంటి నీటి ఎద్దడి ఏర్పడిందన్నారు.

రైతుకూలీలు పనులు దొరకక ఆర్థికంగా చాలా ఇబ్బందులు పడుతున్నారని ఆయన తెలిపారు. ఈ జిల్లాను దుర్భిక్ష ప్రాంతంగా ప్రకటించాలని ముఖ్యమంత్రి శ్రీ భవనం వెంకట్రామ్‌ను ఆయన కోరారు. భూమిశిస్తు రద్దు చేయాలని బాంకు రుణాల వసూళ్ళను వాయిదా వేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

సూర్యాపేటలో ఎన్. టి. ఆర్ విజయయాత్ర

సూర్యాపేట, సెప్టెంబరు 5

తెలుగుదేశం నాయకుడు శ్రీ ఎన్. టి. రామారావు సూర్యాపేటలో జరిపిన పర్యటన ఎంతో విజయవంతమైంది

సూర్యాపేటలో జరిగిన పెద్ద బహిరంగ సభలో శ్రీ ఎన్. టి. ఆర్, ఇందిరా కాంగ్రెసును తీవ్రంగా విమర్శించారు. తమ పార్టీ అధికారానికి వస్తే మహిళా విశ్వవిద్యాలయం ఏర్పాటు చేస్తామని, కిలో కియ్యం రెండు రూపాయలకే లభించేస్తామని ఆయన వాగ్దానం చేశారు. తెలుగుదేశం అన్ని వర్గాల ప్రజలదేనని ఆయన స్పష్టం చేశారు.

అల్లుడుగారు వరం సేవకై తమ పార్టీ ఏర్పడిందని శ్రీ నాదెండ్ల భాస్కరరావు చెప్పారు. మాజీ సమితి అధ్యక్షుడు ఇం. కొం. నాయకుడు శ్రీ మిర్యాలి నెని సీతారామయ్య తెలుగుదేశం పార్టీలో చేరినట్లు సభలో ప్రకటించారు.

సూర్యాపేటకు వచ్చే దారిలో శ్రీ ఎన్. టి. రామారావుకు ప్రజలు ఘనంగా స్వాగతం పలికారు. ఆయన సభకు రెండు గంటలు ఆలస్యంగా వచ్చినా ప్రజలు ఓపికగా నిరీక్షించారు. ఆయనను దగ్గరగా చూడడానికి అభిమానులు స్టేజిపైకి తోసుకుపోవడంతో మైక్ సర్వీలోకు కొంత అంతరాయం కలిగింది.

హైకోర్టు సర్వీసు అసోసియేషన్ కొత్త కార్యవర్గం

హైదరాబాద్, సెప్టెంబరు 5:

ఆంధ్రప్రదేశ్ హైకోర్టు సర్వీసు అసోసియేషన్ సర్వసభ్య సమావేశంలో జరిగిన రహస్య బాలట్ ఎన్నికలలో ఈ క్రింది వారు కార్యవర్గానికి ఎన్నికయినారు. అధ్యక్షులు శ్రీ ఎన్. దుర్గారావు, ఉపాధ్యక్షులు శ్రీ జి. సూర్యనారాయణ కార్యదర్శి శ్రీ పి. వెంకటరావు, సంయుక్త కార్యదర్శి శ్రీ బి. రామారావు, కోశాధికారి శ్రీ ఎన్. ఎస్. ఎన్ దారి మరో 19 మంది సభ్యులుగా ఎన్నికయ్యారు.

హిందూపురం పాలశీతల కేంద్రంలో అవక తవకలు

అనంతపురం, సెప్టెంబరు 5:

అనంతపురం జిల్లా పాల ఉత్పత్తిదారుల సహకార యూనియన్ చైర్మన్ శ్రీ డి. చెన్నారెడ్డి ఇటీవల హిందూపురంలో పర్యటించారు.

హిందూపురం పాలశీతల కేంద్రానికి సాయంత్రం మడకశిర రూటునుండి పాలన్నీ సుమారు 9 30 నిమిషములకు రావలసి వున్నాయి. కాని అది చాలా ఆలస్యంగా వస్తున్నప్పటికీ శీతల కేంద్రం అధికారులుగానీ, వారి పై అధికారులు గాని తగిన చర్య తీసుకోవడంలేదని ఆయన తెలిపారు. ఈ నాడు గత నెల 21 వ రాత్రి 11-55 నిమిషములకు, ఈ నెల 16 వ రాత్రి 12-20 నిముషములకు శీతల కేంద్రానికి వచ్చినట్లు సెక్యూరిటీగార్డు రికార్డు పుస్తకాలలో వున్నది. ఇలా ఎన్ని రోజులనుండి వచ్చుచున్నదో ఉత్పత్తిదారుల సహకార సంఘములనుండి రోడ్డుపాయిలు పనికు చేసేవి సంఘాల ఉద్యోగులు ఈ విషయమై రాష్ట్రమంతా అంతవరకు వేచివుండటం కష్టమని బాధ వ్యక్తపరిచారు. పాలకులకు మూతలు సరిగా సరియై చేయనందున పనులో ప్రయాణీకుల కనికిపాట్లు పడుతున్నందువల్ల పాలు క్రిందికి పోయేందుకు ఆస్కారమున్నదని దీనివలన సంఘములకు నష్టం వాటిల్లుతున్నదని ఆయన తెలియజేశారు. పాతిశీతల కేంద్రంవారు ఇంతవరకు పర్యటించిన లేదనికి సంఘపు వారికు వాళ్ళకిల్లు జమచేయకపోయుట వలా విచారకరం.

పాలశీతల కేంద్రానికి 4 వేలీటరు కోజాకు వస్తుండగా 8 వేలమంది ఇంతవరకు మేనేజరును నియమించలేదు. ఇక్కడి అవకతవకలకు ముఖ్య కారణము మేనేజరు లేకపోవడమేనని ఇలుపుడు తెల్పారు పీలు సూపర్ వైజరు పీలు అసిస్టెంటు పనులను ఇంతవరకు దిగ్గ సేయలేదు. ఇద్దరు కేరాటీ గార్డుల పనులను మాత్రమే పెడ్ చెకెన్ వారు యిస్తారు, వీరి దూటీ ఒక్కొక్కరు 8 గంటలుమాత్రమే చేయవలసి వుంటుంది. కనుక మిగతా రోజులో 8 గంటలు సెక్యూరిటీగార్డు లేకుండా కేంద్రం పనిచేయాలున్నది. దీనివలన ఎన్ని అవకతవకలు జరుగునో వూహించవచ్చు.

దీనికితోడు డి. పి. ఎం. పి. అధికారులకు, పాలశీతల కేంద్రం వారికి పరస్పరం లేకపోవడం. పాలు నాణ్యత లేక పోవడం, సంఘమంటే ఏ రోజైనా పాలు కేంద్రానికి పంపకుండ ఆ రోజు వదిలినట్లు ఆరోపించడం, ఇన్యాయములు సక్రమం పంపకుండిపోవడం, అందులో పడిన వారి సంతకం లేకుండా పోవడం, సంఘంలో ఉద్యోగులకు సరియైన జీతాలు ఇవ్వకపోవడం, సరిలయిన అజమాయిషీ లేకపోవడం మొదలయినవి ఇక్కడి అవకతవకలకు కారణం అని ఆయన చెప్పారు.

పై అవకతవకలను సరిదిద్ద సత్వరంగా పాడిపరిశ్రమ అభివృద్ధి పెంచి ఉత్పత్తిదారులకి గిట్టుబాటు ధర రావాలంటే వెంటనే పీటి అజమాయిషీ, నిర్వహణను అనంతపురం జిల్లా పాల ఉత్పత్తిదారుల సహకార యూనియన్‌కు అప్పగించాలని ఆయన కోరారు.

ది వెస్ట్ గోదావరి కో-ఆపరేటివ్ షుగర్స్ లిమిటెడ్,

భీమడోలు.

టెండరు నోటీసు

1981—82 సీజనుకు సంబంధించి 2720 క్వింటాల్స్ పంచదారను కొనుగోలు చేయుటకు హెల్‌పేల్ కైపెన్సు డీలర్ల నుంచి సీలువేసిన టెండరులు కోరబడుచున్నవి. ఈ దిగువ తెలియపర్చిన గ్రేడ్‌లో తెల్లటి మంచి నాణ్యంగల పంచదార అమ్మకమునకు అభించును.

విక్రయింతు సుమారు పరిమాణం	టెండర్లు స్వీకరించు ఆఖరు తేది
680	6—9—1982
680	10—9—1982
680	17—9—1982
680	23—9—1982
మొత్తం: 2720	

నిర్ణీతఫారంలో టెండర్లను మేనేజింగ్ డైరెక్టరువారికే పై తెలియపరిచిన తేదీలో వెస్ట్ గోదావరి కో— ఆపరేటివ్ షుగర్స్ లిమిటెడ్, భీమడోలు ఆఫీసునందు సా. 3—00 గంటల వరకు స్వీకరించి అదే తేదీలో సా. 3—30 గంటలకు హాజరైన టెండరర్లు లేదా వారి గుర్తించబడిన ప్రతినిధుల సమక్షమున తెరువబడును. టెండరర్లు ఒరిజినల్ షుగర్ కైపెన్సులను పరిశీలనార్థము దాఖలుపర్చవలెను. ప్రతి టెండరుతోనూ క్వింటాలు 1కి రు. 25 వంతున ధరావతు చెల్లించవలెను. విజయం లభించిన టెండరర్లు అమ్మకము షరతులు— నిబంధనలకు లోబడి ఉండవలెను. టెండరులు 90 క్వింటాళ్లకు లేదా ఆ సంఖ్యతో గుణించిన పరిమాణమునకు స్వీకరించబడును. టెండరు గడువు తేదీన తెలియపరిచిన పరిమాణమును హెచ్చించుటకు లేదా తగ్గించుటకు మేనేజింగ్ డైరెక్టరు వారు హక్కు కలిగి ఉందురు.

ఏ కారణము చూపకుండా ఏ టెండరునైనా లేదా అన్ని టెండర్లను కొన్ని టెండరుతో మరో నిరాకరించే హక్కు మేనేజింగ్ డైరెక్టరువారు రిజర్వు చేసుకొనియున్నారు.

మేనేజింగ్ డైరెక్టర్

ది వెస్ట్ గోదావరి కో-ఆపరేటివ్ షుగర్స్ లిమిటెడ్,

భీమడోలు.

టెండరు నోటీసు

1981—82 సీజనుకు సంబంధించి 2720 క్వింటాల్స్ పంచదారను కొనుగోలు చేయుటకు హెల్‌పేల్ కైపెన్సు డీలర్ల నుంచి సీలువేసిన టెండరులు కోరబడుచున్నవి. ఈ దిగువ తెలియపర్చిన గ్రేడ్‌లో తెల్లటి మంచి నాణ్యంగల పంచదార అమ్మకమునకు అభించును.

విక్రయింతు సుమారు పరిమాణం	టెండర్లు స్వీకరించు ఆఖరు తేది
680	6—9—1982
680	10—9—1982
680	17—9—1982
680	23—9—1982
మొత్తం: 2720	

నిర్ణీతఫారంలో టెండర్లను మేనేజింగ్ డైరెక్టరువారికే పై తెలియపరిచిన తేదీలో వెస్ట్ గోదావరి కో— ఆపరేటివ్ షుగర్స్ లిమిటెడ్, భీమడోలు ఆఫీసునందు సా. 3—00 గంటల వరకు స్వీకరించి అదే తేదీలో సా. 3—30 గంటలకు హాజరైన టెండరర్లు లేదా వారి గుర్తించబడిన ప్రతినిధుల సమక్షమున తెరువబడును. టెండరర్లు ఒరిజినల్ షుగర్ కైపెన్సులను పరిశీలనార్థము దాఖలుపర్చవలెను. ప్రతి టెండరుతోనూ క్వింటాలు 1కి రు. 25 వంతున ధరావతు చెల్లించవలెను. విజయం లభించిన టెండరర్లు అమ్మకము షరతులు— నిబంధనలకు లోబడి ఉండవలెను. టెండరులు 90 క్వింటాళ్లకు లేదా ఆ సంఖ్యతో గుణించిన పరిమాణమునకు స్వీకరించబడును. టెండరు గడువు తేదీన తెలియపరిచిన పరిమాణమును హెచ్చించుటకు లేదా తగ్గించుటకు మేనేజింగ్ డైరెక్టరు వారు హక్కు కలిగి ఉందురు.

ఏ కారణము చూపకుండా ఏ టెండరునైనా లేదా అన్ని టెండర్లను కొన్ని టెండరుతో మరో నిరాకరించే హక్కు మేనేజింగ్ డైరెక్టరువారు రిజర్వు చేసుకొనియున్నారు.

మేనేజింగ్ డైరెక్టర్

NO ENTRY FEE WIN PRIZES WORTH RS. 30,000/- NO ENTRY FEE

మొదటి బహుమతి రు. 3,000 లేదా టి. వి.

రెండవ బహుమతి: వాషింగ్ మెషీన్.

200 కన్‌సోలేషన్ బహుమతులు: మిక్సర్ గ్రైండర్ తగ్గింపు ధరలో రు. 240 లకు మాత్రమే లేదా ట్రాన్సిస్టర్ రు. 165 కే.

INDIAN NEPALESE ESKIMO

నిబంధనలు:— 1) ఒక్కొక్క కుటుంబం నుండి ఒక ఎంట్రీ మాత్రమే అంగీకరించబడును. 2) మీ ఎంట్రీని తెల్ల కాగితంపై గాని లేదా పోస్టుకార్డుపై గాని పంపవచ్చు. 3) విజేతలకు పోస్టుద్వారా తెలుపబడును. 4) జడ్జీల నిర్ణయమే తుది నిర్ణయము. 5) ఎంట్రీలు 10 రోజులలోగా అందుకోబడును. మీ ఎంట్రీలలో పాటు ఇంగ్లీషులో గాని లేదా హిందీలోగాని మీ చిరునామా స్పష్టంగా వ్రాసి పంపండి.

ఈ చిత్రంలో వీర్యాలు పోలికకు చెందిన ముగ్గురు తండ్రుల మరియు ముగ్గురు కుమారుల చిత్రము లున్నాయి. తండ్రి కొడుకుల నడుమ కలయికను గుర్తించాలి.

మీరు చేయవలసింది ఏమిటంటే — పై చిత్రంలో చూపిన విధంగా అరు చతురస్రాకారపు బాళీలు తయారు చేయండి. పై బాళీలలో చిత్రంలో చూపించిందిగా తండ్రి చెందిన వారుండి, క్రింది కుమారులకు సంబంధించిన బాళీలలో కుమారుడుసంబంధించిన తండ్రి చెందిన వారుండి.

ఇది సేల్స్ ప్రమోషన్ ప్లాను. ప్రజా సౌకర్యాన్ని పెంపొందించడమే దీని ధ్యేయం.

PRIYA SALES CORPN.

T-326/11, Baljeet Nagar, New Delhi-110008.

"జ్యోతి భాగ్యలక్ష్మి" తెలుగు నవల పోటీ. బహుమతుల మొత్తం విలువ రూ. 10,000 వివరాలకు జ్యోతి తెలుగు మాస పత్రికను చూడండి.

భాగ్యలక్ష్మి మిమ్మల్ని మిమ్మల్ని భాగ్యవంతుల్ని చేయనీయండి.

భాగ్యలక్ష్మి Bhagyalakshmi

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర లాటరీ

ANDHRA PRADESH STATE LOTTERY

3 మొదటి బహుమతులు రూ.1 లక్ష ఒక్కొక్కటి

మొత్తం బహుమతుల విలువ: రూ 6,00,000

మొత్తం బహుమతుల సంఖ్య: 33,504

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ద్వారా బహుమతులు గ్యారంటీ చేయబడినవి.

ఈ రోజే మీ టికెట్ కొనండి!

టిక్కెట్టు వెల రూ. 1/-

పదిహేను రోజుల డ్రా

ప్రతినెల 8 మరియు 28 తేదీల్లో డ్రా.

ఎం. వి. ఎస్. ప్రసాద రావు, ఐ. ఎ. ఎస్.

కమిషనర్ అండ్ స్టేట్ లాటరీస్,

కమిషనర్ అండ్ స్కూల్ సెలెక్షన్స్, ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వము,

5-9-237/2, హుమాయత్ నగర్,

హైదరాబాదు - 500 029.

పాత పెట్రోల్ పంపులు:

ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ డ్రేయింగ్ కార్పొరేషన్ లిమిటెడ్,

హైదరాబాదు - 500 004.

Sobhagya

ANDHRA PRADESH STATE LOTTERIES

అంధ్ర ప్రదేశ్ రాష్ట్ర లాటరీలు

నేటి రాత్రి 9-30 గంటలకు వివిధ భారతి హైదరాబాదు / విజయవాడ కేంద్రాల నుండి ప్రసారమయ్యే శ్రీ రామ ప్రసాదరావుచే రచించబడిన "ఓ చాన్స్ ఇస్తే" నాటకం వినండి.

Printed and Published for Nageswara Rao Estates Private Ltd., by S. Nageswara Rao at the Andhra Patrika Press, Basheer Bagh, Hyderabad-29,

Editor: S. Radha Krishna. • Phones: 36992, 35867

ఆంధ్రపత్రిక

శివలెంక శంభుప్రసాద్
సంపాదకుడు : 1938 - 1972

గంటల పంచాంగం

శ్రీ దుందుభినామ సం. భాద్రపద బ. తదియ సోమవారం

1982 సం సెప్టెంబరు 6 సోమవారం బ. తదియ : సా. 5.20 రేవతి: తా. 12 35, వర్జ్యం : ప. 12.36 మొదలు 2.12 వరకు.

1982 వ సం సెప్టెంబరు 7, మంగళవారం బ. చవితి : సా. 4.21, ఆశ్విని: తా. 12 13, వర్జ్యం: తా. 8.17 మొదలు 9.51 వరకు.

ఒడులేయవి యొసరించిన నరవర యప్రియము తన మనంబునకగు దా
పొరులకు నవి సేయకునికి పరాయణము పరమ ధర్మపథములెల్లన్.

[మహాభారతము]

శ్రీ దుందుభినామ సం. భాద్రపద బ. తదియ సోమవారం

డాక్టర్ కబుర్లు

గర్భిణీ స్త్రీలు చేయించుకోవలసిన పరీక్షలు—2

గతవారం ఒక స్త్రీ తాను గర్భిణి అవునా కాదా అని తెలుసుకోవటానికి చేయించుకోవలసిన పరీక్షలను గురించి తెలుసుకున్నాము.

ఈ వారం తాను గర్భిణి అని తెలిసిన తర్వాత చేయించుకోవలసిన పరీక్షలనుగురించి తెలుసుకొందాం.

గర్భిణి స్త్రీలు చేయించుకోవలసిన పరీక్షలు :—

మొదటి మూడు నెలల్లో డాక్టరు శిశువులోని అన్ని భాగాలు తయారయిపోతాయి. ఈ సమయంలో తల్లి కొన్ని జాగ్రత్తలు వహించవలసి ఉంటుంది.

ఎక్కువగా అలసటతో కూడిన పనులు చేయకూడదు ఎగరటం, ఎత్తునుంచి దూకటం, పెద్ద బరువులు ఎత్తటం మొదలయిన పనులన్నీ చేయకూడదు. మామూలు పైనందికంగా చేసే పనులు చేయవచ్చును.

శరీరంలో మామూలుగా ఏవైనా రోగాలు ఉంటే తగిన చికిత్స చేయించుకోవటం అవసరం

గర్భిణి స్త్రీలు ఈ కాలంలో కొన్ని మందులు వాడటం మంచిది కాదు. క్లోరాఫెనికాల్, టెట్రా సైక్లిన్ వంటి మందులను వాడకుండా ఉండటం అవసరం.

వాంతులు ఎక్కువగా అవుతున్నప్పుడు అమోసిన్, ఎమిడాక్సిన్ వంటి మాత్రలు వాడినందువల్ల హితం ఉంటుంది.

అయిదవనెల రాగానే నీవుణులైన వైద్యుల వద్ద పరీక్ష చేయించుకోవాలి. ఇదివరకు కాన్పులు జరిగిన వారికి వైద్యులు ముందుగా గతంలో జరిగిన కాన్పుల భోగట్టా సేకరించటం జరుగుతుంది. ఎంత మంది పిల్లలు పుట్టింది, వారందరూ ఆరోగ్యంగా ఉన్నారా లేదా అనే విషయం, జరిగిన ప్రసవాలన్నీ మామూలుగా జరిగినదీ లేనిదీ, ఎప్పుడైనా ఆయుధాలను వాడి కాన్పు చేసిన వంగతి మొదలయినవన్నీ వైద్యులకి తెలియజేయవలసి ఉంటుంది.

ఎప్పుడు ప్రసవం అయ్యేదీ అని వైద్యులు సుమారుగా నిర్ణయించ గలరు. అలా నిర్ణయించటానికి అప్పుడప్పుడు ఋతుక్రమం వచ్చిన తేదీ తెలియ జేయటం అవసరం.

తర్వాత నెలకొకసారి వైద్యులచేత పరీక్ష చేయించుకొనే సమయంలో బరువుతూచట్టం అవశ్యం. ఈ బరువు తూచిన తర్వాత ఒక కాగితంలో వ్రాసి ఉంచుకోవాలి. ఆ లాగే బ్లడ్ ప్రెషర్ పరీక్ష చేయించుకొని ఆ సంఖ్యలను కూడా చూసిన తేదీలతో సహా వ్రాసి ఉంచుకోవాలి.

వైద్యులు గర్భిణి స్త్రీలను పరీక్షచేయటం చాలా ముఖ్యం. గర్భాశయం నెలల వారీగా పెరుగుతున్నదీ లేనిదీ, శిశువు పొజిషన్, శిశువు హృదయ స్పందన మొదలయిన వాటిని వైద్యులు పరీక్ష చేసిచూస్తారు.

గర్భిణి స్త్రీల పాదాలలోను, శరీర భాగాలలోను నీరు చేరింది లేనిదీ పరీక్షించటం అవసరం.

ఇలా భౌతికంగా పరీక్షలు జరిపినతర్వాత కొన్ని లేబరేటరీ పరీక్షలు చేయించటం అవసరం.

నెత్తురులోని ఎర్ర కణాల సంఖ్య లెక్కించటం, హిమోగ్లోబిన్ ప్రమాణాన్ని పరీక్షించటం, గర్భిణి స్త్రీ రక్తం ఏ గ్రూపుకి చెందినదో తీర్మానించడం, ఆర్. హెచ్. నెగటివ్ అయినప్పుడు దానికి తగిన ఇంజక్షన్ తీసుకోవటం అవసరం. అలాగే మూత్ర పరిశోధన చేయించి అల్బుమిన్ ఉన్నదీ లేనిదీ చూడవలసి ఉంటుంది. కొన్ని ప్రాంతాలలో విధిగా సుఖరోగాలు ఉన్నదీ లేనిదీ తెలుసుకోవటానికి రక్త పరీక్ష చేయటం జరుగుతుంది. గర్భిణులు ఇనుపధాతువు ఉన్న మందులను వైద్యుల సలహా ప్రకారం వాడవలసి ఉంటుంది.

డా. కె వెంకటేశ్వరరావు.

దినఫలం

6-9-1982 సోమవారం
శక సం॥ 1904 భాద్రపదం-16

* మేషం : ఉద్యోగంలో కొందరకు "ప్రమోషన్"లభించగలదనే శుభవార్త వినటం కొందరికురాజకీయంగా మేలు సంభవించట. అర్థికంగా అందరకు బాగుండటం గమనింపదగిన అంశాలు.
* వృషభం : ఉత్తరాలమూలాన శుభాకికసంబంధించినవి ఉద్యోగంలో ఉన్నతస్థితినిగూర్చి చెప్పదగినవి తెలిసికొంటారు అనందిస్తారు.
* మిథునం : స్థిరచరాస్తులనుగూర్చిన తర్జన భర్జనలుంటాయి ఇరుగుపొరుగులతో యిబ్బందిపరిస్థితులు చెప్పదగిన అంశం. లేనిపోనితగాదా తంటాలకు దారితీయగల పరిస్థితులుంటాయి.
* కర్కాటకం: అన్నివిధాలా మేలుసమకూడగల దినం. కుటుంబానందానికి దగ్గరబంధువులతో శుభవ్యవహారాలను గూర్చి చర్చించుటకు అవకాశంగల దినం.
* సింహం : భూమిని గూర్చిగాని గృహాన్నిగూర్చిగాని, పెంపుచేయాలనే ఆశలు రేకెత్తుతాయి, ఒకానొక మిత్రుని సహాయంతో ఏదోమేలు సమకూడగల దినం.
* కన్య : అధికారంపెంపొందే మార్గమున్నది. ధనలబ్ధికిఅవకాశంగలదినం. భూములను గూర్చియో, ఇండ్లను గూర్చియో ఏదోవిధంగా యితరులతో తగాదాలురావచ్చు.
* తుల : కళావైజ్ఞానిక రంగాలలో కొందరకు సదవకాశాలు లభిస్తాయి కొందరు సూతనమిత్రులతో విలాసంగా దినం వ్యయంచేస్తారు
* వృశ్చికం: బాలకాలంగావిడిపోయిన ఒకానొకమిత్రుడు సమీపానికిరాగలడు. వివదరూపాలలో రాబడికి అవకాశంగల దినం సుఖశాంతులుంటాయి.
* ధనుస్సు : వ్యాపారంలో చెప్పదగినవి, అనుకూలమైనవి. ధనదాయానికి సంబంధించినవి మార్పులు రావీ ఉన్నది బంధువిరోధం రాకుండా చూచుకోవాలి. ప్రయత్నాలు అన్నిటా సుకరంగా సాగిపోతాయి.
* మకరం : ఏ విధమైన వ్యాపారమయినాసరే అభివృద్ధి కనిపిస్తుంది. రచనా విధానంలోగాని, పత్రికా ప్రకటనయందుగాని మేలుకనిపిస్తుంది, ధనదాయంగల దినం.
* కుంభం : సూతనమైనవి. ప్రత్యేకంగా గృహానందానికి తోడుపడేవస్తువులను స్వీకరించుకోగలుగుతారు. బంధువులనుండి ప్రత్యేకంగా అనుకూలమైనవార్తలు వినగలుగుతారు.
* మీనం: రాజకీయంగా మేలుచేకూరుటకు. పదిమందిలో పేరుపెంపొందుటకు సూతనవిషయాలు తెలిసికొనుటకు అవకాశాలుంటాయి, సుఖశాంతులతో లోపంలేదు. ఉత్తమఫలదాయక దినమే.

విద్వాన్ కోటనిత్యానందయ్యశాస్త్రి

సంపన్నులు చదివిన కాన్వెంటు స్కూలుండే స్థాన్ని దాని ముందు లెనిన్ విగ్రహం : ప్రస్తుతం యిది ఎగిబిషన్ ; ఇప్పుడు పూజనీయమైన మ్యూజియంగా మారిన విప్లవ వీరయుద్ధ నౌక అరోరా

[ముందు వ్యాసంలో దీని వివరాలు వస్తాయి]

8

మరిచిపోలేని 2 వారాలు
రష్యాయాత్రానందం
వీరాజీ

[నిన్నటి సంచిక తరువాయి]

'లెనిన్ గ్రాడ్ మహానగరం చూస్తోకిన్నా చాలా రకాలుగా నాకు నచ్చింది. ఇది లెనిన్ మహోద్యమాన్ని పదిప గెలిచి ఇవాల్టి సోవియట్ యూనియన్‌కు గట్టి పునాదులు వేసిన విప్లవ నగరం... 1917 నాటి విప్లవ కేతనపు రెపరెపలు యిక్కడ "నేవా" నది మీదుగా వీచే గాలిలో మనకింకా వినపడుతాయి. లెనిన్ గ్రాడ్ "యూనివర్సిటీ" అప్పుడు పీటర్సో గ్రాడ్ లోనె వాల్డిమిర్ యిల్యిచ్ ఉల్యనోవ్ తన 'న్యాయ' శాస్త్ర పరీక్ష (1891) లు రాశాడు.... ఈయనే 26 కోట్ల మంది సోవియట్ యూనియన్ పౌరులకు దేవుడు. శతాబ్దాల నిరంకుశ పరిపాలనకి, విదేశీ యుద్ధాలకి అశాంతికి అంతం చెపుతూ మహోగ్ర రక్తపాత విప్లవాన్ని తీసుకొచ్చిన ప్రపంచ ప్రఖ్యాత 'లెనిన్' మహాయుడే వాల్డిమిర్ యిల్యిచ్....

1917 ఫిబ్రవరిలో తిరుగుబాటుతో బూర్జువా గవర్నమెంటు రావటం అదే ఏడాది అక్టోబర్‌లో "బోల్షివిక్"ల తిరుగుబాటు లెనిన్ విజయం. ప్రజల రాజ్యం—చక్రవర్తుల వంశనాశనం—లాంటి చారిత్రాత్మక ఘట్టాలకు రంగస్థలమైన "పీపుల్స్ స్క్వేర్" లో దిగినప్పుడు — "ఇస్ ధర్తీ సే తిలక్ కరో, యే ధర్తీ హై బలిదాన్ కీ"— అని భారత దేశం గురించి ఓ హిందీ సినిమాలో వినిపించిన పాట స్వరణకు వచ్చింది. "ఈ భూమిని తాకి యీ మట్టిని తిలకంగా నుదుట పెట్టుకో.... ఎందుకంటే యిది త్యాగమయమైన మట్టి" — నా దేశం గురించి యీ మాటలు అనుకొన్నప్పుడు మనసు—అదే పులకింతతో ఈ విప్లవం పడగలెత్తిన చోట అలౌకికమైన గగుర్పాటుతో పులకించింది .... లెనిన్ గ్రాడ్‌లో ఎటు చూసినా మనకి రష్యా చక్రవర్తుల చరిత్ర—రష్యా ప్రజల పోరాట గాథలు విరోధాభాసంగా పెనవేసుకుపోయి కనిపిస్తాయి.

పీటరనగరంగా తొలి తిలకాన్ని దిద్దుకుని 50 లక్షల మంది పౌరులకు నిత్య నూతన గర్వకారణంగావున్న లెనిన్ గ్రాడ్‌లో 1941-45 యుద్ధకాలపు భీభత్సాన్ని ఆయా ప్రాంతాలను ఆదునిక సమాజం పునరుజ్జీవింప చేసిన తీరు కూడా ఫొటోలు శిథిలాలు రూపంలోను ఎగ్జిబిషన్‌ల రూపంలోను పొందుపరిచారు.

ఎటువేపు వెళ్ళినా మనం తల ఎత్తి చూడవలసిన చారిత్రాత్మక స్మారక చిహ్నాలున్నాయి.... "పుష్కిన్" పార్కు చూస్తామా ? (రచయితలకు యీ దేశం పట్టే బ్రహ్మరథం అనన్యసామాన్యం) పీటర్ ది గ్రేట్‌గారి బ్రహ్మాండమైన విగ్రహాన్ని; బజాక్ కాథెడ్రలిని చూసి ముక్కున వేలేసుకుంటామా ? — లెనిన్ గ్రాడ్‌లో నెపోలియన్‌ని తిరగగొట్టగలిగినప్పుడు ఆ సంబరాన్ని చిరస్థాయిగా వుంచిన ఆరు గుర్రాలపై విజయ ధ్వజంతో స్వారీ చేస్తున్న వీరులని కోటద్వారంపై [కింద విగ్రహాలని] చూసి. యీ దేశ ప్రజల దేశ భక్తికి మురిసిపోతామా ?....

ప్రజలు చరిత్రను విస్మరించకూడదు.... గతంలో తిన్న దెబ్బలు మరిచిపోకూడదు అన్న సామాజిక స్పృహ యిక్కడినాయకులలో చాలా ఎక్కువ కనుకనే.... ఒకనాటి చరిత్రను దాని మంచిచెడ్డల ప్రతిబింబాలను మనదేశంలో లాగ వీధులపేర్లు మార్చి సమూలంగా ప్రాచీనచరిత్రను తుడిచిపెట్టే చర్యల లాంటివి యెంతమాత్రం చెయ్యలేదు

"నాజీ" (యిది సోవియమాట) లు 900ల రోజులు రేయిం బవళ్లు ద్వితీయ ప్రపంచ సంగ్రామంలో (దాన్ని వాళ్లు దేశభక్తి సంగ్రామం అంటారు) లెనిన్ గ్రాడ్‌ని చక్రబంధంలోవుంచారు. లక్షలాదిబాంబులు తుపాకులు ఉపయోగించి అగ్నివర్షం కురిపించారు... లోపలవున్న జనం అకలిదప్పులకు అహూతైపోయారు.... ఒకరా? యిద్దరా? ఆరు లక్షలమంది రక్తాన్నిచిందించి తెచ్చుకున్న స్వాతంత్ర్యాన్ని పాతికసంవత్సరాలైనా నిందకుండా పరాధీనంచెయ్యడం యిష్టంలేక ప్రాణాలు వదిలిన వీర నగరమా ! లెనిన్ గ్రాడ్ ! నీకుజోహార్లు అంటూంది శతాబ్దాలచెరనుంచి బయటపడి యింకా అల్లకిల్లోలంలో కొట్టుమిట్టాడే నా పేదభారతీయుని హృదయం యీ మహానగరంలో వున్నప్పుడు....

లెనిన్ గ్రాడ్‌లోనే యువతీ యువకులను ఉత్ప్రేరితులుగాంచి అత్యున్నత ప్రమాణాలను కాపాడుకుంటున్నట్లు చెప్పిన "అరోరా"అనే చక్రికకార్యాలయాన్ని సంపాదకవర్గాన్ని చూశాను.

"హమారా "హర్మిటాజ్" (మ్యూజియం) దేఖనే కేలియే కమ్ పేకమ్ ఎక్ హస్తాలగేగా"అంటూ ప్రధానమ్యూజియం డివ్యూటి డైరెక్టర్ (80 సం॥ల వృద్ధిమహిళ) గర్వంగాచెప్పి యితరులకు దూపించకుండా మూసేసివుంచిన మ్యూజియంవిభాగాలను చూపగా చూశాను....

రైటర్స్ అసోసియేషన్ సత్యులను చూశాను....నగరానికి గంటదూరంలో వున్న జార్ చక్రవర్తులయిల్లు—అప్పుడు 2వఅలెగ్జాండర్ వున్నప్పుడు ఎల్లావుందో అల్లానేవుంచిన మ్యూజియం.ను చూశాను.... యువకుడు "యూరా"(యూరీస్పెరనోవ్)ని అతని ఆశయాల్ని విన్నాను .... పట్టణంలో, మన నగరాలకన్నా కిక్కిరిసినట్లుజనం తిరిగే ప్రాస్పెక్ట్‌లు, స్క్వేర్‌లు "అవెన్యూలు" కాలినడకనతిరిగాను.

కారులో స్మారకచిహ్నాలుగావున్న మేఘాలను తాకే లోహస్తంభాలను పుష్కినగరి గ్రామాన్ని మహనీయులెందరో చదువుకున్న యూనివర్సిటీని చూశాను.

లెనిన్ గ్రాడ్ హోటలు "ఫిన్‌లాండ్ స్కీ"రైల్వేస్టేషన్ దగర వున్న లెనిన్ స్మారకచిహ్నం చూస్తున్నప్పుడు మనకి మాస్కోలోని మనోలియం (లెనిన్ భౌతికకాయమందిరం) చూస్తున్నప్పటి పులకింతకలుగుతుంది. స్మార్నీ విప్లవకారులపక్షాన కోటమీదా 1917 అక్టోబరీలో ఫిరంగులుపేల్చి ప్రజలకు వత్తాసువలికి యుద్ధనౌక "అరోరాను" చూశాను. యీ నౌకమీద ప్రజలు మన మహానాయకుల విగ్రహాలముందు పూలు వుంచినట్లు పూలు తెచ్చి పెట్టడం చూశాను... పెయింట్ ఇజాక్ కాథెడ్రల్ ఒకవిచిత్రం.... ఇలా మూడు రోజులు లెనిన్‌గ్రాడ్‌లో గడిచాయి....

[ఎల్లుండిసంచిక చూడండి]

ఒరిస్సా ప్రెసుబిల్లు ఒక సవాలు కాదా?

భారతీయశిక్షాస్మృతి పరిధి చాలా విస్తృతమయినది. అశ్లీల రచనలు, ఆక్షేపణీయ రచనలు సమాజానికి చెరుపుచేసే రచనలు, ప్రభుత్వంపై తిరుగుబాటును ప్రోత్సహించే రచనల వంటి వాటిని నిషేధించి ఆ రచనలు చేసే రచయితలపై చర్యలను గైకొనడానికి శిక్షాస్మృతిలో సుస్పష్టమైన నిబంధనలున్నాయి. అలాంటి రచనలు చేసే రచయితలపై ఒరిస్సా ప్రభుత్వంగాని, తమిళనాడు ప్రభుత్వంగాని, ఇప్పుడు బీహార్ ప్రభుత్వంగాని ప్రత్యేక శాసనాలను అమలుజరిపే అవసరం సాధారణ పరిస్థితులలో లేదని పెక్కుమంది రాజ్యాంగ శాస్త్రజ్ఞులు అభిప్రాయం.

భారతీయ శిక్షాస్మృతి నిర్వహించిన పద్నాలుగవ 1974 బీహార్ శిక్షాస్మృతి బిల్లు తలరీంచులు చేస్తున్నదని భావించటం తప్పుకాదని ఇటీవల జరిగిన సంప్రదింపులు విదితం చేశాయి. ఒరిస్సా, తమిళనాడు సవరణ బిల్లులలో కంటే ఒరిస్సా బిల్లులో చాలా ప్రమాదకరమైన నిబంధనలున్నాయని ఎంపీడకుల గిల్ చేసిన సంకోచన కృషిలో తేలింది.

అంతేకాదు 1974 భారతీయ శిక్షాస్మృతిని విపరీతంగా విశ్లేషణలో అనుకరిస్తే రాజ్యాంగంలోని 50 వ అధికరణకు విరుద్ధమని తెలుస్తుంది. ఈ అధికరణం, న్యాయ, పరిపాలన నిర్వహణ విభాగాలను విడదీసే ఆదర్శ సూత్రాలకు సంబంధించినది. 1974 బిల్లు న్యాయాధికారుల అధికారాలను నిర్వహణ విభాగానికి చెందిన సాధారణ మేజిస్ట్రేట్‌లకు ఇస్తున్నది.

ఇలా అధికరణాలను చెలాయించే అధికారాలను సూర్యుడువల్ల చాలా అనర్థాలొస్తాయి. అదిలా వుంచండి. బీహార్ ప్రభుత్వం శిక్షాస్మృతిని ఈవిధంగా సరించడానికి కారణమేమిటో ఎవరూ చెప్పరు. ప్రభుత్వాన్ని విమర్శించితే సహించకపోవటం యీ సవరణల లక్ష్యమయితే ఆ మాటయ్యా స్పష్టంగా చెప్పవచ్చు గదా! ప్రభుత్వం చేసే పనులలోని పొరపాట్లను సేర్చుకొనటం నేరమంటే యీ దేశంలో పత్రికలుముందుగా ఎలా నడిచేయాలో ఎవరూ చెప్పనవసరం లేకుండానే తెలుస్తున్నది.

అశ్లీల రచనలన్నింటినీ ఏ రాష్ట్ర ప్రభుత్వమయినా నిషేధించగలిగినదా ఇంతవరకూ అశ్లీలం, అసభ్యకరం, పనాదకరం, బూతు అనే మాటలకు బీహారు ప్రెస్ బిల్లులో స్పష్టమైన నిర్వచనాలు లేనప్పుడు పత్రికా రచయితలను "నీతి నియమావళి" వంటి పెద్ద పెద్ద మాటలను ప్రయోగించి ప్రయోజన మేమిటో ప్రశ్నించటం తప్పు కాదు.

రాష్ట్ర ప్రభుత్వాలు ఒక అంశాన్ని విస్మరించుతున్నట్లు తోస్తున్నది. పత్రికలు చేయవలసిన పని వివిధ రంగాలలో జరుగుతున్న పనులను ప్రజలకు తెలియు జేయటం. అలా చేయటంలో కొంత అవినీతి అధికారులను విమర్శించటం అనేది పత్రికా రచయితలకు తెలియకుండానే జరగవచ్చు. విమర్శకు, దూషణలకూ, బూతులకూ, దేశద్రోహ చర్యలకూ తేడాను రాష్ట్ర ప్రభుత్వాలు గమనించడం లేదనుకొనటం పొరపాటే కాగలదు. వారి లక్ష్యం పత్రికలన్నీ ప్రభుత్వం గురించిన పొగడ్తలనే వ్రాయాలని. ప్రభుత్వ కార్యకలాపాల వల్ల ప్రజలకు జరుగుతున్న ప్రయోజనం గురించే వ్రాయాలని. తద్విరుద్ధమయిన రచనలన్నీ ప్రభుత్వం దృష్టిలో అభ్యంతరకరమైనవే. ఈ అనలు ఉద్దేశాన్ని ప్రభుత్వాలు దాచిపెట్టి నీతులు చెప్పడం, దయ్యాలు మంత్రాలను వల్లించడం కాదా?

పత్రికా స్వాతంత్ర్యమే అవసరమని ప్రభుత్వం వారు భావించేపక్షంలో తదనుగుణంగా రాజ్యాంగాన్ని సరొకసారి సవరించితే అట్టి చర్యను అడ్డుకొనగల సాహసవంతులు లేరని అనుకుందామా? లేదు. ప్రభుత్వానే, ప్రభుత్వంవారే అలా భావించటం లేదు. కనుకనే ఇలాంటి ముసుగు చర్యలు.

పత్రికా రచన వృత్తిగా కొనసాగిస్తున్నవారందరికీ సంబంధించిన సమస్య బీహార్ ప్రెస్ బిల్లు అని అనడంలో తప్పులేదు. ఇంతేకాదు. రాబోయే పరిణామాలను ఈ బిల్లు సూచించుతున్నదని అనడం కూడా తప్పుకాదు బీహారు ప్రభుత్వం వారి ప్రెస్ బిల్లుకు రెండు సవరణలను గురించే. యూక్రిడిటీషన్ విషయంలో ప్రతిపాదించిన కొత్త నిబంధనలను గురించీ పత్రికలకు సంబంధించిన వారు శ్రద్ధగా ఆలోచించవలసిన సమయం వచ్చింది. ప్రభుత్వం వారుచేసే శాసనాలలోని పదజాలం అస్పష్టంగావున్నాయి. ఆయా శాసనాలు ప్రకారం జరిగే చర్యలూ, పద్ధతులూ చాలా స్పష్టంగా వున్నాయి.

ఒక రచన గురించి ఎవరన్నా ఫిర్యాదు చేస్తే నేగానీ దానిలోని "అభ్యంతరకర" అంశాలను అధికారులు ఇంతకు ముందు గురితింపులోకి తీసుకునే అవకాశం లేదు. సవరించిన చట్టం ప్రకారం అట్టి రచనలను గురించి యే అధికారి ఫిర్యాదుచేసినా, ఆ రచన చేసిన రచయితపై ప్రభుత్వం చర్య గైకొనడం సులభం. ఒక వ్యక్తి, ఒక రచనగురించి ఫిర్యాదు చేయడానికి, ప్రభుత్వాధికారి ఒకరు ఫిర్యాదు చేయడానికీ తేడా వున్నదని గుర్తించాలి. ఈ బిల్లు ఇదివరకులేని అధికారులను ఇంతకు ముందు అధికారాలను చెలాయించే వీలులేని మూడవ తరగతి మేజిస్ట్రేట్‌లకు ఇస్తున్నది. ఇది ఎంత ప్రమాదకరమో వేరే వివరించాలా?

ప్రభుత్వంవారి దృష్టిలో "అభ్యంతరకర రచనలను" ప్రచురించాకే పత్రికలపై గైకొనే చర్యలలో ఆ పత్రికలకు ప్రభుత్వ వాణిజ్య ప్రకటనలను నిలిపివేయటం కూడా వున్నది. దీని అర్థ మేమిటీ?

ఇలాంటి శాసనాలు మిగతా రాష్ట్రాలలోని ప్రభుత్వాలు మాత్రం చేయవని భరోసా యేమిటీ! ఇలా ఎందుకు అనవలసి వస్తున్నదంటే బీహారులో నడిచేసే ఇతర రాష్ట్రాలలోని పత్రికల ప్రచురణలపై కూడా యీ బిల్లు ప్రకారం చర్యలు తీసుకునే వీలున్నది. కాబట్టి ఇది ఒక్క బీహారు రాష్ట్రానికి మాత్రమే సంబంధించిన సమస్య కాజాలదు.

ఒక చెంప పరిశోధనలలో కూడా పత్రికా రచన కావాలని అంటున్నారు. నాస్తవాలను మాత్రమే వ్రాయండి, అసత్యాలు వ్రాయవద్దని ప్రబోధిస్తున్నారు. అలాంటి రచనలను ప్రచురించే పత్రికల మీదా వ్రాసే పత్రికా రచయితల మీద మరొక చెంప చర్యలు గైకొంటున్నారు. దీని అర్థంఏమిటో అందరకూ తెలుసు. దేశంలోని పత్రికలను భయపెట్టి, ప్రభుత్వంపై, అధికారులపై విమర్శలు వెలువడకుండా నిరోధించడం ఇది పత్రికలకూ, పత్రికా రచయితలకూ ఒక సవాలు కాదా!

— వి.ఎస్. అవధాని

మనసినిమాలు

(మనసినిమాలు శీర్షికక్రింద ప్రచురించిన తెలుగు వ్రాసినవారికి ఒక నెల కొలలపాటు ఆంధ్రపత్రిక దినపత్రిక పంపుతాము.)

అడిమాటలు

మన తెలుగుచిత్రాలకు మాటలు, పాటలు వ్రాయాలని ఎప్పుడైనా వ్రాసారా ? సినిమాల్లో స్త్రీలుమాటలు వ్రాస్తే బాగుంటుంది—

—పాలట్ల చంద్రశేఖర్ మూర్తి, ఏలూరు.

తేనెలు

కలుగును

12 రోజులు ముందుగా కాశ్మీరు నుండి కన్యాకుమారి వరకు వర్షములు కనిపెట్టుటకు హైదరాబాదు వాతావరణ కేంద్రము వంటి యే కేంద్రములో నైనా వారు పేకరించిన వాతావరణ భోగట్టాను ఒక మనిషి మాకు అందించిన వెంటనే వర్షములు తెలుపగలము.

ఆంధ్ర తూర్పు కోస్తాకు తుఫానులు ఉప్పెనలు వర్షములు 12 రోజుల ముందుగా కనుగొనుటకు ముగ్గురు మనుష్యులు కావలెను.

వీరు ప్రతిరోజు 24 గంటలు ఆకాశమును పరిశీలించి, ఆ దృశ్యములను మాకు వెంటనే తెలుపవలెను.

ప్రభుత్వము లేక ప్రజలు 10వ తరగతి చదివిన ముగ్గురు వ్యక్తులను పోషించి పూనుకొని మాకు సహకరించిన తూర్పు కోస్తా తీర ప్రజలకు ఆకస్మికంగా వచ్చు వరదలు, తుఫానులు ఉప్పెనల బారినుండి రక్షణకు ప్రయత్నించినట్లగును. ప్రపంచంలో లేని క్రొత్త పరిశీలనతో. కోస్తా ప్రజలను, రక్షించుకొన్నవారమై ప్రపంచమునకు మార్గదర్శకుల మగుదుము.

భారతీయ వర్షశాస్త్ర బృందం
డైరెక్టర్ శీలం పాపిరెడ్డి వెల్లంకి (కృష్ణా) 521181.

దాసరి సమాధానాలు

అయ్యా, మీరు ఈ మధ్య ప్రచురిస్తున్న శ్రీదాసరి సమాధానాలు చాలా ఆనందంగా వుంటున్నాయి. వక్కటి జవాబులు సమయస్ఫూర్తిగా ఇస్తున్న శ్రీ దాసరిగార్కి మా ధన్యవాదములు ;

యల్. రమానాథరావు. దాసరి అభిమాన సంఘం. బొమ్మిరెడ్డిపల్లి. కదిరి 515 591.

జీతాలు లేవు

అయ్యా మొవ్వనమితి అనియత విద్యాకేంద్రములలో పనిచేయుచున్న ఇనస్ట్రక్టర్స్‌కు 1981 ఆగస్టు నెలనుండి 1982 జూలై నెల వరకూ 'రనిస్ ఐదు. 1981 డిశంబరు నెల నుండి 1982 జూలై నెల వరకూ నెలసరి వేతనం యివ్వలేదు.

పొతికమూరి రాజేంద్రప్రసాద్, ఇనస్ట్రక్టర్. అనియత విద్యాకేంద్రం. పోగిరెడ్డిపల్లి. మొవ్వతాలూకా (కృష్ణా) 521 181.

యుద్ధకాండ
మూలిజోల సత్యనారాయణ

19వ సర్గ

రామవేణా భయేదత్తే
సన్నతో రావణానుజః
విభీషణో మహాప్రాజ్ఞో
భూమింసమ వలోకయన్ 1

భాతృపాతా వనింహృష్టో
భ తెరను చరైస్సహ
సతురామస్య ధర్మాత్మా
నివపాత విభీషణః

పాదమోళ్ళ రణాన్వేషీ
చతుర్భిస్సహ రాక్షసైః
అబ్రవీచ్చ తిదారామం
వ్యాంతత్ర విభీషణః 3

దగ్గరకువెళ్లితే ఎలాటి విపమసమస్యను ఎదుర్కోవలసి వస్తుందోఅని ఆలోచించి బుద్ధిమంతుడుకనుక విభీషణుడు రామాశ్రయం తెలుసుకునేవరకు అంతంత దూరాన ఆకసమందే నిల్చిఉన్నాడు. అభయప్రదానం విన్నాడు. వెంటనున్న తన అనుచరులు నలుగురితో సూటిగా రామునిముందు వ్రాలాడు. శరణార్థి రఘురామా ధర్మాత్మా శరణు శరణు అని రామపాదాలపైపడి ఇలా గన్నాడు.

ధర్మయుక్తంచ యుక్తంచ
సాంప్రతం రోమహార్షణం
అ మాట ధర్మయుక్తమూ, యుక్తి యుక్తమూ సముచితమూ సర్వులకూ సంతోషకరమూ అయినమాట.

[సశేషం]

నిర్భయంగా క్రిందకుదిగిరా: అని రఘురాముని సమ్మతి విభీషణునకు వానర ముఖతః అందింది తొందరపడిముందే పోయినా, అమెరికా వారైనా గ్రహించి కొన్ని అంశాలను నిషేధించమని కోరటం సంతోషదాయకం. ఇతర మతాలవారిని ప్రచారం చేసుకోకుండా పంపించి వేయాలని దేనియల్‌గారి సూక్తి చాలాహాస్యాస్పదం. ఆ పరిస్థితే మన దేశంలో వుంటే శ్రీవారేమైపోతారో,

ఇలా వ్రాస్తున్నానని హిందూమతంలో లోపాలేవీ లేవని నా వుద్దేశ్యం కాదు. ప్రతి మతంలోనూ గుణాలతో పాటు దోషాలు కూడా వుంటాయి. వాటిని సంస్కరించుకొని సాగిపోవాలి తప్ప, ఆక్రోశంతో ఉక్రోషంతో ఇతర మతాల ప్రచారాలకు అవకాశాలేలేకుండా చేయాలనటం సహేతుకం అనిపించుకోదు. దేనియల్‌గారు సహృదయంతో పరిశీలించాలి.

"సుచంద్ర"

కేర్ యస్. చంద్రశేఖరశాస్త్రి
తెలుగుశాఖాధిపతి. యస్ యస్.ఆర్ & జ్యోతికాలేజి, ఖమ్మం.

12రోజులు ముందుగా కనుగొన్న తుఫానులు, ఉప్పెనలు

అయ్యా, 19-11-1977 తేదీ రాత్రి కృష్ణాజిల్లాలోని దివిసీమను బలిగొన్న ఉప్పెనను. మేము 3-11-1977తేదీన కనుగొని 9-11-1977తేదీన హైదరాబాదు వాతావరణ శాఖవారికి తెలిపినాము.

1980-1981 సంవత్సరములలో బంగాళాఖాతములో యేర్పడిన 18 తుఫానులను 12 రోజుల ముందుగా కనుగొని ప్రభుత్వ అధికారులకు తెలిపినాము.

భారత దేశమునకు వచ్చు తుఫానులు-ఉప్పెనలు పై విధముగా గుర్తించుటకు నాలుగు సెంటర్లలో 4గురు 10వతరగతి చదివిన వ్యక్తులు, ఎల్లప్పుడు ఆకాశమును పరిశీలించుటకు ఉండవలెను. వీరు ప్రతిరోజు పరిశీలించిన వివరములను మాకు వెంటనే తెలిపిన మేము యే సముద్రములో వాయుగుండం యేర్పడునది వెంటనే తెలుపగలము.

ఈ పరిశీలనవలన, సముద్రములో తిరుగు నౌకలకు జాలరులకు మరియు తీర ప్రజలకు, ధన, ప్రాణ రక్షణ కలుగును

12 రోజులు ముందుగా కాశ్మీరు నుండి కన్యాకుమారి వరకు వర్షములు కనిపెట్టుటకు హైదరాబాదు వాతావరణ కేంద్రము వంటి యే కేంద్రములో నైనా వారు సేకరించిన వాతావరణ భోగట్టాను ఒక మనిషి మాకు అందించిన వెంటనే వర్షములు తెలుపగలము.

ఆంధ్ర తూర్పు కోస్తాకు తుఫానులు ఉప్పెనలు వర్షములు 12 రోజుల ముందుగా కనుగొనుటకు ముగ్గురు మనుష్యులు కావలెను.

వీరు ప్రతిరోజు 24 గంటలు ఆకాశమును పరిశీలించి, ఆ దృశ్యములను మాకు వెంటనే తెలుపవలెను.

ప్రభుత్వము లేక ప్రజలు 10వ తరగతి చదివిన ముగ్గురు వ్యక్తులను పోషించి పూనుకొని మాకు సహకరించిన తూర్పు కోస్తా తీర ప్రజలకు ఆకస్మికంగా వచ్చు వరదలు, తుఫానులు ఉప్పెనల బారినుండి రక్షణకు ప్రయత్నించినట్లగును. ప్రపంచంలో లేని క్రొత్త పరిశీలనతో. కోస్తా ప్రజలను, రక్షించుకొన్నవారమై ప్రపంచమునకు మార్గదర్శకుల మగుదుము.

భారతీయ వర్షశాస్త్ర బృందం
డైరెక్టర్ శీలం పాపిరెడ్డి వెల్లంకి (కృష్ణా) 521181.

దాసరి సమాధానాలు

అయ్యా, మీరు ఈ మధ్య ప్రచురిస్తున్న శ్రీదాసరి సమాధానాలు చాలా ఆనందంగా వుంటున్నాయి. వక్కటి జవాబులు సమయస్ఫూర్తిగా ఇస్తున్న శ్రీ దాసరిగార్కి మా ధన్యవాదములు ;

యల్. ర

జ్యోతిశ్శాస్త్ర సలహాలు!

బి. వెంకట సుబ్రహ్మణ్యం-
పి. గన్నవరం.
1986 జూన్ తరువాత జీవితములో కొంత మార్పు వస్తుంది. 1994 నుండి బుధ మహాదశ బాగుంటుంది

కె. రమేష్–ముక్తేశ్వరం.
మీకు ఉద్యోగమే బాగుంటుంది. వ్యాపారం వద్దు.

సి. రామం-ద్రాక్షారామ.
1990 మే తరువాత శుక్ర మహాదశలో గృహయోగం సంగతి ఆలోచించవచ్చును.

పి. వి. ఎస్. హెచ్. ఆర్. - పరవరావుపేట.
1983 ఫిబ్రవరిలో వచ్చు శని మహాదశలో కొన్ని మార్పులు జరిగినా వ్యాపారం బాగానే సాగుతుంది.

ఇ. వి రత్నం-అనంతపురం.
1986-1988 మధ్యకాలంలో స్థానచలనంతో మరొక ఉద్యోగంలో ప్రవేశిస్తారు.

పి. ఎస్. సోమయాజులు-అమలాపురం
భవిష్యత్తులో మీ విద్యామార్గం రాజమార్గంగా ఉంటుంది. కృషి చేయండి.

ఎ రాజ్యలక్ష్మి-తెనాలి.
1983 జూన్ 1986 జనవరి మధ్యకాలంలో వివాహం జరుగుతుంది.

పద్మలక్ష్మి-పార్వతీపురం.
1983 ఏప్రిల్ - 1984 మే మధ్యకాలంలో వివాహం జరుగుతుంది.

కె వి బలం-కొండవల్లి.
1984 నుండి మీ వైద్యవృత్తి అభివృద్ధికరంగా ఉంటుంది

ఎ అరి గోపాల్-అమలాపురం
ఉద్యోగం చేయవచ్చును

వి ఆ. నే వాణీకుమారి-కాకినాడ
1984 డిశంబరు 1987 జూలై మధ్యకాల రాహుదశా బుధాంతరంలో వివాహం జరుగుతుంది.

ఎస్. ఎ. రావ్–బరంపురం.
మీ కోరిక నెరవేరాలంటే 1997 లో వచ్చే బుధమహా దశవరకు వేచిఉండాలి.

ఎల్. ప్రపుల్లచంద్ర-ధర్మవరం
1984 ఆగష్టు తరువాత నుండి మీకు కళారంగంలో భవిష్యత్తు ఉంటుంది.

పి. సుబ్రహ్మణ్యం-మచిలీపట్నం
1984 లో ఒక వివాహం చేస్తారు. 1986 లో స్థాన చలన సూచనలున్నాయి.

జి వి ఎల్. సత్యదేవ్-ఏలూరు
మీరు చేసే వ్యాపారం ప్రోత్సాహకరంగా ఉండదు.

యు ఎస్. - హైదరాబాదు.
1982 అక్టోబరు తరువాత అపరేషన్ చేయవచ్చునేమో డాక్టరు సలహా తీసుకోండి. ఆరోగ్యం కలుగుతుంది.

ఎస్ వి. ఎల్. ఎన్. శర్మ - చంద్రాల.
మీరు రాశిలో శుక్రుని వేయలేదు! అయినా, 1983 డిశంబరు-1984 డిశంబరు మధ్య కాలంలో వివాహ సూచన ఉంది.

బి వి. ఎస్. గణపతి-తెనాలి
1983లో ఉద్యోగం వస్తుంది.

డి. వి. ఎస్. ఎన్. రావు-నూజివీడు.
1986 వరకు ప్రస్తుతం చేస్తున్న వ్యాపారంలోనే ఉంటారు.

కొండవల్లి సత్యనారాయణరావు-కల్లూరు.
మీకు ఎం. ఎస్. సి లో ప్రవేశం సంభవం.

— తాయ్యేటి భానుమూర్తి

గమనిక: పశ్చిమ గోదావరి నుండి ఒరిస్సా వరకు గల పాఠకులు మా కూపనులో చక్రాలు పూర్తి యిలేనివారు పేరే కాగితం మీద వారి అలవాటులో నున్న చక్రాలు గీసి రాశి అంశలలో లగ్నం గ్రహాలు సరిగా వేసి కూపనులో చేర్చి పంపాలి. గడులలో అంకెలు వేయవద్దు అన్ని గ్రహాలు దశాశేషం, జనన తేదీ, ఉదయము పుట్టిన ఊరు సరిగా వ్రాయాలి. మీరు యిచ్చిన జాతకమే మీ ఫలితాలకు ఆధారం తప్పుడు జాతకాలు పంపవద్దు.

ఏలూరులో ఎల్. ఐ. సి పాలసీదార్ల సేవా కేంద్రం

ఏలూరు, సెప్టెంబరు 5: జీవిత భీమా వారోత్సవాలు సందర్భంగాను, సంస్థ 29వ వార్షికోత్సవం సందర్భంగాను ఇక్కడ ఎల్. ఐ. సి. బ్రాంచి కార్యాలయంలో ఏర్పాటు చేయబడిన జీవిత భీమా పాలసీదారుల సేవా, సమాచార కేంద్రమునకు జాయింట్ కలెక్టరు శ్రీ లాల్‌రోశం ప్రారంభోత్సవం చేశారు.

తొలుత బ్రాంచి మేనేజర: శ్రీ రాయప్ప స్వాగతం పలుకుతూ ఏలూరు బ్రాంచిలో మొత్తం 80 వేలమంది పాలసీదారులు ఉన్నారని, వారి వల్ల 85 లక్షల రూపాయల ప్రీమియం వస్తున్నదని చెప్పారు.

గత ఏడాది 17,360 పాలసీలు చేయగా ఇంతవరకు 3,391 పాలసీల క్రింద రు. 4,90,00,000 లు మొత్తంకు భీమా చేయటం జరిగిందన్నారు.

ఇన్‌స్పెక్టర్లు శ్రీ విశ్వేశ్వరరావు శ్రీ కె. మునేశ్వరరావు కూడా ప్రసంగించారు. శ్రీ శాస్త్రి వందన సమర్పణ చేశారు.

5 లిస్టులు పెట్టినా సీట్లు దొరకని వైనం

నూర్యాపేట, సెప్టెంబరు 5: నల్గొండ జిల్లా నూర్యాపేట విజయ కాలనీ యూత్ కాంగ్రెస్ (ఐ) సబ్బరత్ సమావేశం శ్రీ వామని అశోక్‌కుమార్ అధ్యక్షతన జరిగింది. జూనియర్ కాలేజీలో సీట్లు లభించని విద్యార్థుల దాదాపు 10 మందిదాకా హాజరయ్యారు. నూర్యాపేట జూనియర్ కాలేజీలో 600 మంది విద్యార్థులకు సీట్లు లభించలేదని 3 సెక్షన్లు గ్రాంటు చేసేవా ప్రభుత్వంవారు లేకుండా 'ఓ.వో.' పంపించలేదు, వాటి ఈ 3 సెక్షన్లు మామూలుగా దాదాపు 300 మందికి సీట్లు లభిస్తాయని అందువల్ల మరొక 3 సెక్షన్లు అర్జెన్సీ విభాగాని మంజూరు చేసి విద్యార్థులందరికి సీట్లు లభించేలా చూసి న్యాయం చేకూర్చాలని విద్యార్థులు ప్రభుత్వాన్ని కోరారు.

ఈ సందర్భంగా పట్టణ యూత్ కాంగ్రెస్ (ఐ) స్థానిక డా. వామని శోక్‌కుమార్ ప్రసంగిస్తూ జూనియర్ కాలేజీలో రిజర్వేషన్ల ప్రకారం సీట్లు యివ్వటం వల్ల బి. సి. విద్యార్థులకు ముఖ్యంగా మెరిట్ ఉన్న విద్యార్థులకు చాలా అన్యాయం జరిగింది సెకెండ్ క్లాసులో పాస్ అయిన చాలా మంది విద్యార్థులకు 5 లిస్టులు పెట్టినా సీట్లు రాలేదని అందువల్ల ప్రస్తుతం పేజీ. వారి మెరిట్ ప్రకారం సీట్లు ఇచ్చి న్యాయం చేకూర్చాలని అదనంగా మరో 2 అర్జెన్సీ సెక్షన్లు ఆరంభించి విద్యార్థులందరికి సీట్లు యివ్వాలి అయిన విద్యాశాఖ మాత్యులు శ్రీ కేశవరావును ఒక ప్రకటనలో కోరారు.

శ్రీయుతులు జి జె. మోహన్, కొలగాని నారాయణ, నేషనల్ స్టూడెంట్స్ యూనియన్ నాయకులు యస్. కె అజయ్ కుమార్, సైమన్‌లు ప్రసంగించారు.

అనపర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కుటుంబసంక్షేమచికిత్స

అనపర్తి, సెప్టెంబరు 5: స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జులై నెలాఖరుకు 191 కుటుంబ సంక్షేమ శస్త్ర చికిత్సలు జరిపినట్లు 4002 నిరోధనలు సంపిణీ చేసినట్లు ప్రధాన వైద్యాధికారి డా. పి. కె ఎస్. రాజు తెలియ జేశారు.

ఇటీవల వెల్ల హరిజన వాడలో ఒక కలరా కేసు తమ దృష్టికి వచ్చిన వెంటనే శక్షణ చర్యలు తీసికొని అదుపు చేసినట్లు ఆయన చెప్పారు.

ఈ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలో 476 మందికి గొంతువాపు రాకుండాను, 360 మందికి కోరింత దగ్గు రాకుండాను, 352 మందికి ధనుర్వాతం రాకుండాను, 255 మందికి ఎనీమియా రాకుండాను, 200 మందికి డిప్తీరియా రాకుండాను, 541 మందికి క్షయ రాకుండాను మందులు ఇవ్వబడినట్లు, 8735 మంది పిల్లలకు రేచీకటి వ్యాధి రాకుండా విటమిన్ 'ఎ' సొల్యూషన్ వేసినట్లు డా. రాజు చెప్పారు.

శ్రీ దాసరి నారాయణరావు సమాధానాలకు ప్రశ్న పంపువారు జతపరచవలసిన కూపన్

..... కతరంగాలు .....

ఆంధ్రపత్రికలో శ్రీ దాసరి సమాధానాలు

పేరు :.....

ఊరు:.....

శ్రీ దాసరి సమాధానాలు ఆంధ్రపత్రిక
గాంధీనగరం – విజయవాడ - 520003.

25 ఏండ్లకు పైగా
హీరో సైకిల్ మరియు
దాని విడి భాగాల నాణ్యతకు
మా 20 అంశాల ప్రగతి కారణం
అవి ఏమిటో మీకు తెలియజేస్తున్నాం.



ఫ్రేమ్
మరక్షితంగా, సుఖంగా ప్రయాణం చేసేందుకు అతి ఖచ్చితమైన ఆమరిక.

హేండిల్ బార్
వడిపే వ్యక్తికి సైకిల్ మీద మంచి పట్టు ఉండి, సులువుగా అటూ ఇటూ తిప్పుకునేందుకు అనువుగ హేండిల్ బార్ తయారైంది.

పెడల్స్
సాఫీగా వడిచేందుకు, ఎక్కువ కాలం మన్నికకు, కోల్డ్ ఫోర్జింగ్ పద్ధతిద్వారా పెడల్ యాక్సిల్స్‌ని తయారుచేశారు.

ఫోర్క్
మరింత ఎక్కువగా కుదుపులను తట్టుకొనడంతోబాటు మెరుగైన బ్రాక్ అరైన్‌మెంటు కారణంగా ఎక్కువ కాలం మన్నుతుంది.

రిమ్‌లు
ఎక్కువ కాలం మన్నికకు, ఖచ్చితంగా వడిచేందుకు రిమ్‌ల కాయింట్ మరింత దృఢంగా తయారుచేశారు.

బ్రేక్‌లు
తక్కువ శక్తి ఉపయోగించి వలిష్టంగా బ్రేక్ వేసేందుకు, చేతాంగా వడిపేటప్పుడు భద్రత ఉండేందుకు వీలుగా ప్రత్యేక కాయింట్‌లు.

చెయిన్ వీల్ & క్రేంకులు:
మెరుగైన చెయిన్ వీల్ వలన వడిచేటప్పుడు కదిలిపోవడం ఉండదు. సాఫీగా వడిచేందుకు వీలుగా చెయిన్ వీల్ పళ్ళు అతి ఖచ్చితంగా తయారు చేయబడ్డాయి. ఎక్కువ కాలం మన్నిక కూడా ఉంటుంది. పెడల్‌ని మరింత మెరుగ్గా అమర్చేందుకు, క్రేంక్ లలో థ్రెడింగ్‌ని అభివృద్ధి పరిచారు.

చెయిన్
సాఫీగా ప్రయాణం చేసేందుకు అధునాతనమైన యంత్రాల మీద కోల్డ్ ఫారమ్ రోలర్‌లు ఉపయోగించి సాఫీగా వడిచేట్టు తయారయ్యాయి.

స్పోక్‌లు & నిపిల్స్
ప్రత్యేకమైన లోహాలవలన, ఉత్పత్తి వర్ధతుల వలన వీటికి మరింత శక్తిమన్నిక ఏర్పడ్డాయి.

వి.బి. ఆక్సిల్
రాపిడి లేకుండా పనిచేసి, ఎక్కువ కాలం మన్నిక ఉండేందుకు, దిగుమతి చేసుకున్న కోల్డ్ ఫార్మింగ్ యంత్రాల మీద, ప్రత్యేక లోహాలతో తయారు చేయబడ్డాయి.

ఫ్రీవీల్
బాల్ బ్రాక్‌లను, అధునాతనమైన, మెరుగైన వర్ధతుల ద్వారా అతి ఖచ్చితమైన ఫినిష్‌తో తయారుచేశారు. దీనివలన సాఫీగా, శబ్దం లేకుండా నడుస్తుంది మన్నికకూడా ఎక్కువ

శాడిల్ (సీటు)
బాగా ఎత్తు పల్లాలుగా ఉన్న రోడ్లు మీద వెళ్ళేటప్పుడు కూడా బాగా మెత్తగా ఉండేటట్టు రూపకల్పన జరిగింది.

బి.బి. కప్స్
మెరుగ్గా పనిచేసేందుకు, మన్నికకు ఉత్తమమైన లోహాలతో అతి ఖచ్చితంగా తయారుచేయబడ్డాయి.

హబ్‌లు
అతి ఖచ్చితంగా, ఫినిష్‌తోగల కోన్‌లు కలిగి, రాపిడి లేకుండా సాఫీగా వడిచేందుకు వీలుగా రూపకల్పన జరిగింది

హెడ్ పిట్టింగ్‌లు
బాల్ బ్రాక్ అరైన్‌మెంట్‌ని మెరుగు పరచడం వలన సైకిల్ స్టీరింగ్ మెరుగ్గా ఉంటుంది.

పెయింట్‌లు : పెయింట్‌లు బాగా హత్తుకుని, మెత్తదనం కలిగి ఉంది, గీతలు పడకుండా ఉండేందుకు, మెదస్తూ కనబడేందుకు అత్యంత అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించారు.
ఫినిష్ : మా ఫినిషింగ్ వలన, సైకిల్‌కి మరింత మెరుపు, తళతళ, దాటువల్ల, రోడ్డుమీద నడుస్తుంటే అందంగా ఉంటుంది.
పోలిషింగ్, & ప్లేటింగ్ : గ్రైండ్ ఎలక్ట్రో ప్లేటింగ్ యంత్రంమీద తుప్పటి పోలిషింగ్, ఎక్కువ రకపరి ప్లేటింగ్ కారణంగా సైకిల్ ఫినిష్ ధగధగ మెరుస్తుంది. తుప్పపట్టకుండా బాగా తట్టుకుంటుంది
ప్యాకింగ్ : కర్మాగారం నుంచి షో రూమ్‌కు రవాణా అయ్యేప్పుడు పూర్తి రక్షణ ఉండే విధంగా ప్యాకింగ్‌కి రూపకల్పన జరిగింది.

టైర్లు & ట్యూబ్‌లు
మరింత నాణ్యమైన ముడి వస్తువుల వాడకం వలన, అవి మరింత బాగా మన్నుతాయి.

హీరో
భారత దేశపు అత్యధికంగా అమ్ముడయ్యే సైకిళ్ళు
ప్రతీ రోజు 5000కు పైగా సైకిళ్ళు
ఉత్పత్తి అవుతున్నాయి.
హీరో సైకిల్స్ ప్రయివేట్ లిమిటెడ్
లూధియానా

HC-NP-172

మహా భక్తురాలు, యోగిని ఆనందమయిమా

యోగిని, పరమ భక్తురాలు శ్రీ ఆనందమయిమా డెహ్రాడూన్ సమీపంలోని తమ ఆశ్రమంలో ఇటీవల పరమపదించారు. ఆమె

వయస్సు 87 సంవత్సరాలు. ప్రస్తుతం బంగ్లాదేశ్‌లోఉన్న జేస్‌రాగ్రామంలో ఆమె 1896లో జన్మించారు.

శ్రీ ఆనందమయిమాకి తల్లి తండ్రులు పెట్టిన పేరు నిర్మల. బాల్యం నుంచికూడా ఆమె ఆనందంగా, ఆరోగ్యంగా ఉండేవారు. అది కావాలనిగాని, ఇది కావాలనిగాని తల్లి దండ్రులను ఆమె ఎన్నడూ ఏనాడూ కోరి ఎరుగరు. పసితనంనుంచి ఆమెలో ఆధ్యాత్మిక ధోరణి కనిపించేది. 13వ ఏట ఆమెకు రామోని మోహన్ చక్రవర్తి అనే ఒక గ్రామీణ యువకునితో వివాహం జరిగింది. అయితే వారి మధ్య భార్యాభర్తల సంబంధం ఎన్నడూ లేదు. ఆమె తన భర్తను తండ్రిగా చూస్తూ భోలానాథ్ అని పేరు పెట్టారు. ఆయన ఆమెకు ప్రథమ శిష్యుడయ్యాడు.

వయస్సు పెరుగుతున్నకొద్దీ ఆనందమయిమాలో భక్తి భావం పెరగుతూ వచ్చింది. ఎప్పుడూ భక్తి గీతాలు గానం చేస్తూ ఉండేవారు. తరచు ధ్యాన సమాధిలో మునిగిపోయేవారు. క్రమేపీ ఆమె పేరు ప్రతిష్ఠలు దశదిశలు వ్యాపించాయి. ఆమె విస్తృతంగా దేశాటనం చేసి, పెక్కు చోట్ల— ముఖ్యంగా వారణాసి, ఢిల్లీ, బృందావనం ఆశ్రమాలను నెలకొల్పారు. ప్రధాన మంత్రి శ్రీమతిఇందిరాగాంధి మొదలుకొని ప్రపంచంలో అక్షలాది మంది భక్తులు ఆమెను మహా జ్ఞానిగా భావించి, గౌరవించేవారు.

ఆనందమయిమా ఈశ్వరారాధనలోనే ఎక్కువకాలం గడిపేవారు. రోగులకు నిస్వార్థంగా సేవ చేసే వారు. ఆమెకు గురువు అంటూ ఎవరూ లేరు. ఈశ్వరానుగ్రహంతోనే ఆమె ఆత్మ జ్ఞానం పొందారు

—o—o—

మహబూబ్‌నగర్‌లో ఆరోగ్య దినోత్సవం

మహబూబ్‌నగర్, సెప్టెంబర 5: ప్రజారోగ్య పరిరక్షణకు డాక్టర్లు తగిన శ్రద్ధ వహించాలని కలెక్టరు శ్రీ కె. కె. బంగారు కోరారు.

ఆరోగ్య దినోత్సవం సందర్భంగా టవున్ హాలులో జరిగిన ఈ సమావేశానికి మహబూబ్‌నగర్ మున్సిపల్ చైర్మన్ శ్రీ జి. సహదేవ్ అధ్యక్షత వహించారు.

అనారోగ్య పరిస్థితులను అరికట్టటానికి తగిన సంరక్షణ కేంద్రాలను నెలకొల్పాల్సిన అవసరం ఎంతైనా వున్నదని జిల్లా వైద్య, ఆరోగ్య అధికారి డా. ఎస్. ఎ.ఎన్. హుస్సేన్ అన్నారు.

ఆంధ్రకేసరి సంచార వైద్య శాల ద్వారా గ్రామ ప్రజలకువైద్యసౌకర్యాలు కల్పించబడుతాయని ఆయన చెప్పారు. డా. శ్యామ్ సుందర్‌కుమార్, శ్రీ సి. నర్సిములు, డా. బాలకిషన్ రావు తదితరులు ప్రసంగించారు. (కం)

కదిరి జూనియర్ కాలేజి విద్యార్థి యూనియన్ కార్యవర్గం

కదిరి, సెప్టెంబరు 5: పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కాలేజి విద్యార్థి యూనియన్ ఎన్నికలు ఇటీవల జరిగాయి.

అధ్యక్షుడుగా శ్రీ కె రామకృష్ణ, ఉపాధ్యక్షుడుగా శ్రీ కె. నర్సిరెడ్డి, కార్యదర్శిగా శ్రీ పి. అది నారాయణ, సంయుక్త కార్యదర్శిగా శ్రీ కె. ఎస్. అనిల్ ఎన్నికయ్యారు.



48 వ అంతర్ రైల్వే అథెలిటిక్ చాంపియన్ షిప్పు పోటీలో నెగ్గిన దక్షిణ రైల్వే జట్టుకు సౌదీ అరేబియా గోల్డు కప్పును రైల్వే సహాయ మంత్రి శ్రీ సి. కె. జాఫర్ షరీఫ్ అందజేస్తున్న దృశ్యం. అందుకుంటున్నవారు ద. రైల్వే జనరల్ మేనేజరు శ్రీ వర్గీస్ అన్వార్.

బాంకు దోపిడీలపట్ల ఆఫీసర్ల ఆందోళన

జయపూర్, సెప్టెంబరు 5:

బాంకులలో దోపిడీలు, దొంగతనాలు ఎక్కువ అవుతున్నందుకు అఖిలభారత బాంకు అధికారులసంఘ సమాఖ్య తీవ్రమైన ఆందోళన వెలిబుచ్చింది. బాంకులు భద్రతకు వెంటనే చర్యలు తీసుకోవాలని సమాఖ్య కోరింది.

సమాఖ్య జాతీయ సంఘం ఇక్కడ సమావేశమై బాంకుల భద్రతకు సమర్థమైన చర్యలు తీసుకునే విషయంలో తమను సంప్రతించాలని ప్రభుత్వాన్ని కోరింది.

సమాఖ్య ప్రధాన కార్యదర్శి శ్రీ ఎల్. వి. సుబ్రహ్మణ్యం తర్వాత విలేకరులతో మాట్లాడుతూ బాంకులలో దోపిడీలు ఫలితంగా బాంకు అధికారులు గాయపడటమో లేక ప్రాణాలు కోల్పోవడమో జరుగుతున్నదని చెప్పారు.

దేశంలోని వివిధ ప్రాంతాలలో కొన్ని బాంకు వినియోగదారుల యూనియన్లు ఆఫీసర్లపై దౌర్జన్యాలు జరపడం ఎక్కువవుతున్న విషయం గురించికూడా జాతీయ సంఘం ప్రస్తావించింది.

ప్రభుత్వ రంగంలోని వాణిజ్య బాంకుల పునర్వ్యవస్థీకరణ జరగలని, వాటి సంఖ్యను ప్రస్తుత 28 నుండి 10కి తగ్గించాలని కూడా సమాఖ్య కోరింది, అప్పుడు తక్కువగా ఉన్న నిధులు అవసరమైన పోటీలో వృద్ధాకాలం ఉండగలవని క్లియరింగ్ హౌస్‌కు సంబంధించిన మోసాలు జరగకుండా నివారించ వచ్చునని సమాఖ్య సూచించింది.

స్టేట్ బాంకు ఆఫ్ ఇండియా నుండి అనుబంధ బాంకులన్నిటిని విడదీయాలని, అప్పుడే అవి త్వరితగతిని అభివృద్ధి చెందగలవని అఖిలభారత బాంకుల అధికారుల సంఘం ఒక విజ్ఞప్తి చేసింది

స్టేట్ బాంకు ఆఫ్ ఇండియా ఈ బాంకులను "వలసల"గా చూస్తున్నదని అది ఆ బాంకుల పెద్దగుపలకు, వాటి ఆర్థిక వ్యవస్థకు హానికరమని ఈ విజ్ఞప్తిలో తెల్పజేసింది.

అనుబంధ బాంకులన్నీ బాగా నిలదొక్కుకున్న సందర్భాలని, అవి తమ పనులను తాము ఎక్కువగా నెట్టుకొగలవని, కాబట్టి స్టేట్ బాంకు ఆఫ్ ఇండియా పెత్తనంనుండి విడిపిస్తే అవి దేశ ఆర్థిక అభివృద్ధికి మరింత బాగా తోడ్పడగల పని విజ్ఞప్తి తెల్పింది.

విశాఖఉక్కుఫాక్టరీ సహా భారత్ ప్రాజెక్టులకు రష్యా సహాయం

మాస్కో, సెప్టెంబరు 5

విశాఖ ఉక్కుకర్మాగారం నిర్మాణానికి బొకారో, భిలాయి ఉక్కుకర్మాగారాల ఉత్పత్తి శక్తి పెంచడానికి రష్యన్లు ఆధునిక సాంకేతిక పద్ధతులు, తమ అనుభవాన్ని పంచుతున్నారు.

విశాఖ ఉక్కు కర్మాగారం ఉత్పత్తి శక్తి 3.4 మిలియన్ టన్నులుకాగా బొకారో, భిలాయి కర్మాగారాల ఉత్పత్తి శక్తిని వరుసగా 5.5 మిలియన్ టన్నులకు 5 మిలియన్ టన్నులకు పెంచడంలో రష్యన్ నిపుణుల సహాయం లభించగలదు. ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీ రష్యాను సందర్శించే సందర్భంగా సోవియట్ వార్తాసంస్థ ఎ. పి. ఎన్. వివరించింది.

విశాఖ ఉక్కు కర్మాగారానికి నిర్వరామంగా ఉక్కు పొడవాలే నిర్మాణాలు ఆధునిక కోక్ ఓవెన్ బాటరీలు, పెల్లెటింగ్ మెషీన్లు, రోలింగ్ మిల్లులాంటివి సమకూర్చి బడతాయి.

భిలాయి ఉక్కు కర్మాగారం బొగ్గు దూళిని ఇందనంగా వాడేందుకు వీలు కల్పిస్తాడు. అక్కడ లభించే పలుకులు లాంటి స్లాగ్ భవన నిర్మాణాలకు బాగా పనికి వస్తుంది.

రష్యన్ ఉక్కు పరిశ్రమ ఉక్కు ఉత్పత్తిలో అమెరికాను మించిపోయింది రద్దీలేకుండా మెటలర్జీ ఉపయోగాన్ని హెచ్చించింది.

సోవియట్ సహకారంతో భారత్‌లో ప్రారంభించిన ప్రాజక్టుల నిర్మాణంలో రష్యా వేలాదిమంది నిపుణులను రష్యా భారత్‌కు పంపుతోంది. వారిలో ఈ ఉక్కుకర్మాగారాల నిర్మాణం, విస్తరణలో తోడ్పడేవారుకూడా ఉంటారు.

కొందరు రష్యన్ నిపుణులు రూరియా బొగుగమల నిర్మాణంలో తోడ్పడతారు. ఇక్కడ ఏటా 28 లక్షలటన్నులబొగ్గు ఉత్పత్తి చేయడానికి వీలుగా వీటి నిర్మాణం సాగుతుంది.

ఆర్థిక శాస్త్రీయ సాంకేతిక సహకారానికి సంబంధించిన ఇండో సోవియట్ ప్రభుత్వస్థాయి కమిషన్ 14 16 తేదీలలో ఇక్కడ సమావేశం కాబోతోంది రెండు ప్రభుత్వాల అధికార వ్యక్తులు ఈ చర్చలకు నిధ్రం అవుతున్నాయి

భారత విదేశవ్యవహారాల మంత్రి శ్రీ పి. వి నరసింహారావు 14వ తేదీన ఇక్కడికి వస్తారు 25 మంది ప్రతినిధులు గల అధ్యక్షతవిధి వర్గానికిఆయన నాయకత్వం వహిస్తారు. ఆర్థిక శాఖల ప్రతినిధులు. ఇక్కడి రాయబారి కార్యాలయం అధికారులు ఇందులో ఉంటారు.

రష్యా ఉపప్రధాని ఇవాన్ వి. అర్కిపొవ్ నాయకత్వంలో అంతే సంఖ్యలో సోవియట్ ప్రతినిధి వర్గం ఉంటుంది. విదేశాలతో ఆర్థిక సహకారానికి సంబంధించిన రష్యన్ కమిటీ అధ్యక్షుడు శ్రీ తిత్వెనెంకోవ్ ఆయనకు ఈ చర్చలలో సహాయపడతారు.

ఫ్రాన్సునుంచిఅణుఇందనం సప్లయిపై ఢిల్లీలో చర్చలు

లండన్, సెప్టెంబరు 5

తారాపూర్ అణు విద్యుత్ కర్మాగారానికి ఫ్రాన్సు అణు ఇందనం సప్లయికి సంప్రదించి ఈ వారంలో ఫ్రెంచి ప్రతినిధివర్గం ఒకటి ఢిల్లీలో చర్చలు జరపనున్నది. ఈ చర్చలలో ఈ సమస్యను ఉభయులకు ఆమోదయోగ్యమైన పరిష్కారం లభించగలదను కుంటున్నారు.

ఫ్రాన్సు విదేశాంగశాఖ రాజకీయ వ్యవహారాల డైరెక్టరు శ్రీ పి. అంద్రియానీయాకత్వంలో ఈ ప్రతినిధివర్గం ఇవాళ ఢిల్లీ వెడుతోందని విదేశాంగ శాఖ ప్రతినిధి ఒకరు పోయిలో తెలియ చేశారు.

ఫ్రాన్సు తన పూర్వ వైఖరిని మార్చి అమోద యోగ్యంకాని కొన్ని షరతులు విధించిందన్న వార్తలపై ఆయన వ్యాఖ్యానించ నిరాకరించారు భారత ప్రభుత్వంతో ఇంకా చర్చలు జరుగుతున్నాయని, అందువల్ల పత్రికలలో వ్యాఖ్యానించ నిరాకరిస్తామని ఆయన చెప్పారు.

రైలుప్రయాణీకురాలి నుంచి పగలే మంగళసూత్రం చోరీ

హైదరాబాదు, సెప్టెంబరు 5:

తిరుపతి నుండి హైదరాబాద్ వస్తున్న రాయలసీమ ఎక్స్‌ప్రెస్‌లో ఉదయం శ్రీమతి అనూరాధ అనే ప్రయాణీకురాలి మెడలో నుండి ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు మంగళ సూత్రం తెంపుకుని పారిపోయారు.

చిట్టిగడ్డ స్టేషను వద్ద రైలు మెల్లగా వెడుతున్న సమయంలో కిటికీలో నుండి చేయిపెట్టి మంగళసూత్రం తెంపుకు పారిపోయారని. సుమారు రెండున్నర తులాల బంగారం కల్గిన ఈ ఆభరణం దాదాపు 5 వేల రూపాయల ఖరీదుచేస్తుందని శ్రీమతి అనూరాధ తెలిపారు.

నాంపల్లి రైల్వే పోలీసు స్టేషనులో ఈ దొంగతనం విషయం నిర్మాదు చేశారు, సబ్ ఇన్‌స్పెక్టరు శ్రీ యల్, ఆలోక్‌కుమార్ దర్యాప్తు చేస్తున్నారు.

రాయలసీమ ఎక్స్‌ప్రెస్‌లో వద్దా పగలు ఇటి దొంగతనం జరగడం ఇదే ప్రథమ మని రైల్వే అధికారులు చెప్పారు.

శ్రీమతి అనూరాధ విశాఖపట్నం నివాసస్థలాలని హైదరాబాద్‌లో హిందీ పండిత్ శిక్షణ పొందుతున్నదని తెలిసింది (హిస)

బాబూరావు పటేల్ కాలధర్మం

బొంబాయి, సెప్టెంబరు 5:

ప్రముఖ పత్రికా రచయిత, "మదర్ ఇండియా" సంపాదకుడు, చిత్రనిర్మాత దర్శకుడు శ్రీ బాబూరావ్ పటేల్ గత రాత్రి ఇక్కడ మరణించారు. ఆయన వయసు 78 సంవత్సరాలు కొంత కాలంగా ఆయన అనారోగ్యంతో బాధ పడుతున్నారు.

శ్రీపటేల్ 1904 ఏప్రిల్ 4న జన్మించారు. జర్నలిజం. చిత్రనిర్మాణం సంఘ సేవలాంటి అనేక రంగాలలో ఆయన కృషిచేశారు. "బాలజగన్", "బ్రాహ్మణి" లాంటి చిత్రాలు నిర్మించి మంచిపేరు పొందారు. ఆయన తమ పత్రిక "ఫిల్మ్ ఇండియా"ను. 1960లో "మదర్ ఇండియా" అని పేరు మార్చారు.

శ్రీ పటేల్ 1967లో మధ్య ప్రదేశ్‌లోని షాజాపూర్ నియోజక వర్గంనుంచి ఇండిపెండెంట్ అభ్యర్థిగా పోటీచేసి లోక్‌సభకు ఎన్నిక అయ్యారు. పార్లమెంటులో ప్రభుత్వ అనీతికి వ్యతిరేకంగా గట్టిగా పోరాడారు.

శ్రీ పటేల్ 1939 లో భారతీయ సంస్కృతి గురించి ఉపన్యాసాలు. భారత్‌కు వ్యతిరేకంగా యూరప్, బ్రిటన్, జపాన్, అమెరికాలలో చిత్రాలు నిర్మించడానికి నిరసన తెలుపుతూ ప్రపంచంలో పర్యటించారు. 1948 లో మరోసారి అమెరికా జపాన్ లలో పర్యటించారు. ఆయన అంత్య క్రియలు ఆదివారం వాడు ఇక్కడ జరిగాయి.

శ్రీ కృష్ణదూబే మృతి

జబల్‌పూర్, సెప్టెంబర్ 5

ప్రముఖ స్వాతంత్ర్యయోధుడు శ్రీ కృష్ణదూబే తమ 85 వ ఏట శనివారం సాయంత్రం ఇక్కడ మరణించారు. పూర్వపు హైదరాబాదు రాష్ట్రంలో ఆయన అనేక పోరాటాలలో పాల్గొన్నారు.

శ్రీ దూబేకు భార్య, ముగ్గురు కొడుకులు, ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. మాజీ రాష్ట్రపతి కీ. శే. వి. వి. గిరికి ఆయన తమ్మినహితుడు.

ఆదోనిలో మెదడువాపు వ్యాధి:ఒకనిమృతి

ఆదోని సెప్టెంబరు 5:

ఆదోనిలో మళ్ళీ మెదడు వాపు వ్యాధి ప్రారంభమై ఒక వ్యక్తి ప్రాణాలను బలిగొన్నది. ముగ్గురికి ఈవ్యాధి సోకగా ఒక బాలుడు మరణించాడు మరిద్దరిని కర్నూలు ఆసుపత్రికి తరలించారు.

పురపాలక సంఘం వారు మెదడు వాపు వ్యాధి నివారణ చర్యలు గైకొంటున్నారు. నీధి కాల్వలు శుభ్రం చేయిస్తూ పందులను గ్రామం వెలుపలికి తరలిస్తున్నారు పట్టణంలోని అన్ని పాఠశాలలకు బాలురకు బెల్లాన మాత్రలను అందజేస్తున్నారు. ఫాగింగ్ మిషన్ తెప్పించి పొగవదలడం త్వరలో ప్రారంభిస్తున్నట్టు మునిసిపల్ హెల్త్ ఆఫీసరు శ్రీ నాగభూషణం చెప్పారు.

కట్నంకోసం భార్య హత్య

పూరి, సెప్టెంబరు 5

మామగారు తనకు ఇవ్వాల్సిన కట్నంలో కేవలం రు. 100 లు బాకీ పడినందుకు ఆగ్రహం చెందిన ఒక యువకుడు తన భార్యను హత్యచేశాడు పూరిజిల్లాసెషన్సు జడ్జి నిరాకార్ పురోహిత్ ఆ యువకుడికి యావజ్జీవ కారాగార వాస శిక్షను విధించారు.

ప్రావీణ్ కుమార్ కథనం ప్రకారం పూరి సదర్ పోలీసు స్టేషను క్రింద పడే పాట్నా గామానికి చెందినశంకర్ మహంతికి మామగారు కట్నం క్రింద రు. 1500 ఇస్తానని చెప్పి పెళ్ళి రోజున రు. 1200 మాత్రమే ఇచ్చాడని తెలుస్తున్నది.

మిగతా కట్నంకోసం అత్తమామలు తన తండ్రిని తూలనాడడం సహించలేక పెద్దలున్నట్టు తెలుసుకుని ఆ మైనర్ తండ్రి ఎలాగో తంటాలుపడి మరో రు. 200 తెచ్చి శంకర్ మహంతి కిచ్చారు కాని మిగతా రు. 100 లు అతడు ఇవ్వలేక పోయాడు. దానితో మహంతికి కోపం వచ్చి భార్యను పదునైన ఆయుధంతో పొడిచి చంపి వేశాడు. ఈ సంఘటన క్రిందటేడు ఏప్రిల్ 7న జరిగింది.

ఆదివారం రేసుల ఫలితాలు

హైదరాబాదు, సెప్టెంబరు 5:

ఆదివారంనాడు యిక్కడి జరిగిన రేసుల ఫలితాలు ఈ క్రింది విధంగా వున్నాయి:

1 వ రేసు 1. వసీమ్, 2. ప్రిపెన్టర్, 3. రెడి కాన్క్యూట్.

ఎన్ రు 10. ప్లేస్ రు 8, రు 10. పోర్ కాస్ట్ రు 59. క్వినెల్లా రు 37.

2 వ రేసు 1. విజా. 2. డియమండ్ గిఫ్ట్, 3. నిష్టమ్ ప్రైర్,

ఎన్ రు 6, ప్లేస్ రు 6, రు 8. పోర్ కాస్ట్ రు 19. క్వినెల్లా రు 13.

3 వ రేసు 1. నోబుల్ ప్రిన్స్, 2. బర్క్, 3, ఎంపరర్ ఆఫ్ విజయనగరం.

ఎ. రు. 10, ప్లేస్ రు. 5, రు.5 రు. 5. పో. రు. 10. క్వి. రు. 5.

4 వ రేసు 1. నెర్జిస్టన్, 2 సర్ డాన్, 3. రాజ్‌గుడు.

ఎ. రు. 6, పో. రు. 7.

5 వ రేసు 1. కర్షిద్, 2. మిసీ విరిల, 3. ఆర్కేన్.

ఎ. రు. 20, ప్లేస్ రు. 9, రు 7, రు. 22. పో. రు. 39, క్వి. రు 19.

6 వ రేసు 1. స్పెల్‌గ్రా 2, సివిమాకింగ్ 3, మల్లీరాక్ ఎన్. రు. 9. ప్లేస్. రు, 5, రు. 6. పో. రు. 10. క్వి. రు. 12.

1 వ తరనాలు రు. 23 (584 టిక్కెట్లు)

2 వ తరనాలు రు. 1339(10 టిక్కెట్లు)

3 వ తరనాలు రు. 39 (210 టిక్కెట్లు)

ట్రిబుల్ రు. 36 (450 టిక్కెట్లు)

జాక్‌పాట్ రు. 18 (1318 టిక్కెట్లు)

జాక్‌పాట్ రు. 85 (652 టిక్కెట్లు)

నెక్కలవారిపల్లెలో వైద్య శిక్షణ

ప్రొద్దుటూరు, సెప్టెంబరు 5

నెక్కలవారిపల్లిలో 20 మంది వైద్య శిక్షణ పొందారు. (శ్రీ శివశంకర్ రెడ్డి. శ్రీ ఈశ్వరరెడ్డి, శిక్షణనిర్వహించారు. ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీ ఎస్. ఆర్. నరసింహారెడ్డి అధ్యక్షత వహించారు. (శ్రీ రామచంద్రారెడ్డి అంటువ్యాధులు వచ్చినప్పుడు వాటినుంచి గురించి ఉపన్యసించారు. శ్రీ నెక్కల వెంకటరెడ్డి వందన సమర్పణ చేశారు. శ్రీ నెక్కలరాజమల్లారెడ్డి ఈ కార్యక్రమాలకు తోడ్పడ్డారు.

ప్రొద్దుటూరులో అన్ని వార్డులలోను చెయిర్మెను శ్రీ సుబ్బారెడ్డి ఇతరసభ్యుల ఆధ్వర్యంలో విద్యుద్దీపాలుచేయబడినవి. వీధి కుళాయిలు అమర్చబడినవి

గోడకూలి ఏడుగురిమృతి

వానిక్, సెప్టెంబరు 5:

అహ్మద్‌నగర్ జిల్లా కోపర్‌గామ్ తాలూకాలోని కోల్పేవాడి గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఒక టూరింగ్ టాకీస్ గోడ కూలి ముగ్గురు స్త్రీలతో సహా ఏడుగురు కూలీలు అక్కడికక్కడే మరణించారని. మరో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారని ఇక్కడ తెలుపుతున్నారు.

పార్టీ అధ్యక్ష పదవికి చైనా స్వస్తి?

బీజింగ్, సెప్టెంబరు 5:

చైనా కమ్యూనిస్టు పార్టీ అధ్యక్ష పదవిని రద్దుచేయబోతున్నారు. పార్టీలో సమష్టినాయకత్వం ప్రాధాన్యతకు కొందగా ఈ పని చేయబోతున్నట్లు పార్టీ అధ్యక్షుడు హుయావోబంగ్ 12 వ పార్టీ కాంగ్రెసికు తెలియ చేశారు.

ఇక ముందు పార్టీ అధినాయకుడుగా ప్రధాన కార్యదర్శే వ్యవహరిస్తారని, ఆయన రాజకీయమండలికి అధ్యక్షుడు ఉంటాడనీ నివేదిక వార్తాసంస్థ తెలిపింది. పార్టీకి సంబంధించిన నిత్య వ్యవహారాలను ఆయనే నడిపిస్తారని పేర్కొన్నది.

కేంద్ర, రాష్ట్ర స్థాయిలలో సలహా సంఘాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని, రాజకీయ అనుభవం బాగా ఉన్న వయోవృద్ధులకు ఈ సంఘాల్లో సభ్యత్వం ఇవ్వడం జరుగుతుందని శ్రీ హుయావోబంగ్ చెప్పారు.

కేంద్ర కమిటీకి క్రింది స్థాయిలలోని పార్టీ కమిటీలను, వాటి సభ్యులను నిర్వహించేందుకు, సభ్యులు ఎవరైనా పార్టీ క్రమశిక్షణను ఉల్లంఘిస్తే ఆ విషయాన్ని కేంద్ర సంఘానికి నివేదించడానికి కమీషన్‌లను పార్టీ మహాసభ ఎన్నుకుంటుందని ఆయన తెలియజేశారు.

పార్టీ ముఖ్యాయిదా కీయమావళి బాలా ప్రాతిపదికి మార్పులు చేసిందని, 11 వ కాంగ్రెస్ ఆమోదించిన నియమావళిని అవ్వలను తొలగించిందని శ్రీ హుయావోబంగ్ చెప్పారు.

స్వార్థం కోసం ప్రభుత్వ పదవిని పార్టీ సభ్యులు ఉపయోగించుకోవడాన్ని పార్టీ ముసాయిదా నిషేధిస్తుందని, ముఖ్యతత్వాన్ని సభ్యులు గిట్టక వ్యక్తి రేకెంచాలని. మంచి వారిని మంచి పనులను బహుమతులు పరచాలని కోరుతుందని ఆయన అన్నారు.

క్రింది నుంచి పైవరకు అన్ని స్థాయిలలో అన్ని సంస్థలు డెమోక్రటిక్ సెంట్రలిజం, సమిష్టి నాయకత్వం సూత్రాలను పాటించాలి. అన్ని రకాల వ్యక్తిపూజను పార్టీ నిషేధిస్తుందని పార్టీ ముసాయిదా నియమావళి నొక్కి వక్కాణిస్తుందని ఆయన చెప్పారు.

గత ఏడాదినుంచి పార్టీ అధ్యక్షుడుగా శ్రీ హుయావోబంగ్ వ్యవహరిస్తున్నారు. పార్టీ ప్రధాన కార్యదర్శి పదవికి తాను ఒక్కరే ఏకైక అభ్యర్థి నని ఆయన మాటాడారు.

చైనా ప్రస్తుత మితవాద నాయకత్వం అయిదేండ్లుగా చేస్తున్న కృషివలనే మే ఇది అని దౌత్యవర్గాలు అంటున్నాయి మావో నిర్మించిన పార్టీ నాయకత్వాన్ని తొలగించి, ఏ ఒక వ్యక్తి సర్వాధికారం చలాయించడానికి వీలులేకుండా చేసేందుకు కొంత ఇంత కాలంగా కృషిచేస్తూ వచ్చారని, అది ఇప్పుడు ఫలిస్తోందని వారన్నారు.

1945లో మావోకోసం అధ్యక్ష పదవి సృష్టించబడింది 1976లో వారణించే వరకు పార్టీలో ఆయన మాటకు తిరుగులేకుండా పాలించిఆయన ఎన్నో ఘోరమైన తప్పిదాలు చేశారని విమర్శలు చెలరేగాయి. 1969లో ప్రధాన్ అధినాయకుడుగా మావో అధికారం కోల్పోయారు. అయితే పార్టీ అధ్యక్షుడుగా1966-76వరకుసాంస్కృతిక విప్లవంద్వారా ఆయన తమ రాజకీయ ప్రత్యర్థులను తుడిచివేయగలిగారు.

అలాంటి వారిలో డెంగ్‌సియావోపింగ్ ఒకరు. 1977 లో డెంగ్ తిరిగి అధికారంలోకి వచ్చారు. అప్పటినుంచి మావో వారసత్వం అంటూఏదీ లేకుండా చేయడానికి, ఆయన దేముడనే విశ్వాసాన్ని తొలగించడానికి కృషిచేస్తూ వచ్చారు, శ్రీ హుయావోబంగ్ డెంగ్ అనుయాయి. కొద్దిరోజుల్లో పార్టీ కొత్త నిబంధనావళిని ప్రచురిస్తామని ఆయన అన్నారు. వ్యక్తి పూజకు అందులో తావు వుండ దన్నారు.

విడాకులివ్వని భార్యకు కత్తిపోటు

మదిర, సెప్టెంబరు 5:

పస్పెనషన్‌లో ఉన్న పి. రాములు అనే పోలీసు కానిస్టేబులు తన భార్య పద్మావతి విడాకులకు ఒప్పుకోనందున ఆమెను కత్తితో పొడిచాడు. పద్మావతిని ఇక్కడి ఆస్పత్రిలో చేర్చారు. ఆమె పరిస్థితి ఆందోళన కరంగా ఉంది, రాములును పోలీసులు అరెస్టు చేశారు.

మదిర మునసబ్ మేజిస్ట్రేటు కోర్టు పరిధిలో పెలగా పింకబయ్యయ్య అనే వ్యక్తి తన అల్లుడు బుద్ధి బాలేశ్వర రావును కత్తితో పొడిచాడు. భూమి గగాదా వల్ల ఈ సంఘటన జరిగినట్లు తెలిసింది. ఒకరిపై ఒకరు విజయవాడ, మదిర కోర్టులలో కేసులు పెట్టారు. గాయపడిన బాలేశ్వరరావును ఇక్కడ ఆస్పత్రిలో చేర్చారు. మామగారు పరారీలో ఉన్నాడు.

సచివాలయంవద్ద ఆర్.టి.సి. అడ్వాన్సు బుకింగ్ కౌంటరు

హైదరాబాద్, సెప్టెంబరు 5:

విజయవాడ, కర్నూలు, మార్కాపురం నుండి నిగమానికివచ్చే బస్సులు సచివాలయంమీదుగా గోళీగూడ ఏరియా బస్సు స్టేషన్‌కు చేరుకొంటాయి. సచివాలయంవద్ద అడ్వాన్సు రిజర్వేషన్ కౌంటరు ప్రారంభించారు. ఉదయం 11—30 నుండి సాయంకాలం 6 గంటల వరకు ఆ కార్యాలయం పని చేస్తుంది. కాని రిజర్వేషన్ 10 రోజులు ముందుగా చేసుకోవాలి: ఈ కింది బస్సులకు అడ్వాన్సు బుకింగ్ జరుగుతుంది. మధ్యాహ్నం 3 30 కి బయలుదేరే మద్రాసు సూపర్ డీలక్సు, మధ్యాహ్నం 4 గంటలకి బయలుదేరే విజయవాడ ఎయిర్ కండిషన్ బస్సు, సాయంకాలం 5 గంటలకు బొంబాయి సూపర్ ఎక్స్‌ప్రెస్, 6 30 కి చిత్తూరు సూపర్ డీలక్స్ రాత్రి 8 కి బెంగళూరు సూపర్ ఎక్స్‌ప్రెస్, 9 గంటలకి వుడ్వర్త్ సూపర్ ఎక్స్‌ప్రెస్, 8 గంటలకి నెల్లూరు సూపర్ డీలక్స్, 6.30 నెల్లూరు సూపర్ ఎక్స్‌ప్రెస్, 10 గంటలకి ఏలూరు మచిలీపట్నం తెనాలి సూపర్ డీలక్సులు, 10.30కి గుంటూరు ఎయిర్ కండిషన్ బస్సు, 10 గంటలకు విజయవాడ సూపర్ ఎక్స్‌ప్రెస్, 11,15కి విజయవాడ సూపర్ డీలక్స్, 9 గంటలకి భీమవరం సూపర్ ఎక్స్‌ప్రెస్, 10 30 కి ఆదిలాబాద్ సూపర్ డీలక్సు (అన్ని రాత్రి బస్సే).

మరికొన్ని కొత్త బస్సు సర్వీసులు

ఆర్. టి. సి. వరంగల్ డిపోనుండి ఎరీ ఐ సి. కాలనీ (భీమనగర్)కు ఉదయం 9 10, 10,25, సాయంకాలం 5.25, రాత్రి 7 గంటలకు, ఎల్. ఐ. సి. కాలనీ నుండి ఉదయం 7 45 9,25, సాయంకాలం 4 10, 5 40 వరకు బస్సులు నడుపుతారు. ఉద్యోగుల సౌకర్యం నిమిత్తం సచివాలయంనుండి సికింద్రాబాద్ కాలనీకి 5.15 కి ఒక ట్రిప్పు వేస్తారు. నీలిగిరి దిలాబాదు స్టేషన్ నుండి లాలీబజారు, పాత ఆల్వాల్ లయోలా అకాడమీల మీదుగా జీడిమెట్లకు కొత్తగా బస్సులు వేశారు. స్టేషన్ నుండి ఉదయం 7 30 కి, సాయంకాలం 4 30 కి, జీడిమెట్లనుండి ఉదయం 8 50 కి సాయంకాలం 5.15 కి బస్సులు బయలుదేరుతాయి. కల్యాణపురికి సికింద్రాబాద్ స్టేషన్ నుండి మధ్యాహ్నం 3 40 కి కల్యాణపురి నుండి ఉదయం 8.45 కి బస్సులు నడుస్తాయి

గని గుంతలో పడి బాలుని మృతి

ఆళ్లగడ్డ, సెప్టెంబరు 5

ప్రభుత్వ ఉన్నత పాఠశాల 9 వ తరగతి విద్యార్థి ఎస్ కిషోరి పాఠశాల వెనుకభాగాన గని గుంతలో పడి చనిపోయాడు ఇతని వయసు 13 ఏండ్లు రెండు రోజులు ఇతను కనపించ నందున తల్లిదండ్రులు వెతక సాగారు. చివరకు గని గుంతలో శవం కనిపించింది. ఇదే గతంలో గత 12 ఏండ్లలో ముగ్గురు స్త్రీలు, ఒక బాలుడు దుర్మరణం చెందారు విద్యార్థి మృతికి సంతాపసూచకంగా పాఠశాలకు సెలవు ప్రకటించారు. ఆ గుంతను పూడ్చి వేయాలని ప్రజలు కోరుతున్నారు.(కం)

సాహితీ సమితి కార్యవర్గం

వికారాబాదు, సెప్టెంబరు 5

సాహితీ సమితి (రంగారెడ్డి జిల్లా కవయితల సంఘం) సర్వసభ్య సమావేశం ఇటీవల జరిగింది. 1982-83 సంవత్సరమునకు ఈ కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నికైనది. గౌరవాధ్యక్షులు: సి హెచ్. లక్ష్మీబాయి కార్యదర్శి. ఉపాధ్యక్షులు - మహేందర్ కార్యదర్శి: వనగలాలక్ష్మీనారాయణ, సహ కార్యదర్శి ఈశ్వర్ కోశాధికారి: టి శేఖరరెడ్డి, ఆడిటరు: పి. విజయ గోపాల్. స్థానిక సంస్థల అధ్యక్షులు సర్వశ్రీ లోందేవాసుజాతి జాతర్జన్. కిషన్, పి హెచ్. నారాయణరెడ్డి, డా. రామచంద్రరావు కార్యవర్గ సభ్యులు.

చకిలంకు 'సర్దార్' బిరుదు ప్రదానం

హైదరాబాదు, సెప్టెంబరు 5

జిల్లాలో కమ్యూనిస్టుల వర్గాలను ధైర్యంగా ఎదుర్కోగలిగినందులకు శ్రీ చకిలం శ్రీనివాసరావుకు మోతుబారులు జరిగిన సభలో సర్దార్ బిరుదు ప్రసాదించారు. ఆస్తిపాస్తులను త్యాగం చేసి దళితవర్గాల ప్రజల రక్షణకు అభ్యున్నతికి కృషి చేస్తున్న కాంగ్రెసు (ఇం) పార్టీకుడిగా ఆయన పని నడుపుతు వర్ధించారు. జిల్లాకార్యదర్శులు శ్రీ ఎ. రామదేవరావు శ్రీ మోహనరెడ్డి వైఖరిని విమర్శించారు. వారిని పార్టీ నుంచి బహిష్కరించాలని ముఖ్యమంత్రికి అధిష్ఠాన వర్గానికి విజ్ఞప్తి చేశారు.

జిల్లా కాంగ్రెసు (ఇం) అధ్యక్షులు శ్రీ ఎం. వరదయ్య అధ్యక్షత వహించారు. జిల్లాను దుర్భిక్ష ప్రాంతంగా ప్రకటించి యుద్ధ ప్రాతిపదికన నిధులు విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరుతూ ఎన్నికలను వాయిదా వేయాలని తీర్మానించారు.

టర్కీనిస్‌లో పాలస్తీనా ప్రవాస ప్రభుత్వం?

కువైట్, సెప్టెంబరు 5:

టర్కీనిస్ కేంద్రంగా పాలస్తీనా ప్రవాసప్రభుత్వం ఏర్పాటుచేస్తే ఒక ప్రకటనచేసే విషయం సోమవారం మొరాకోనగరం ఫెజ్‌లో ప్రారంభం కానున్న 12వ అరబ్ అధినాయక సమావేశం చర్చించగలదని తెలుస్తోంది.

మొరాకో విదేశాంగమంత్రి మహమ్మద్ బసీరా గతవారం అరబ్ దేశాలలో పర్యటించినప్పుడు ఆయాదేశాల అధినాయకులతో జరిపిన చర్చలలో ఈ సూచనను చాలామంది సమర్థించారని ఆయన అన్నారు.

ప్రకటించినట్లు విశ్వవేదికంగా తెలియస్తోందని ఇక్కడి నుంచి వెలువడే దినపత్రిక "అరిహదాస్" వార్త ప్రచురించింది. అయితే అందుకు ఇది సమయంకాదని పాలస్తీనా నాయకులు ఈ సూచనను కొట్టివారేశారు.

ఇది ఇలా వుండగా లెబనాన్‌పై దాడిచేసి ఇస్రాయిల్ తన ఉపకేంద్రగల నైతిక ప్రాతిపదికనే ద్వంసంచేసుకుందని ఆస్ట్రియన్ ఛాన్సలర్ బ్రూనో క్రీస్కీ అన్నారు. ఇస్రాయిల్ ప్రధాని బెగిన్‌ను "హిట్లర్"గా ఆయన "ది గార్డియన్"కు ఇచ్చిన ఇంటర్వ్యూలో అభివర్ణించారు. ఇస్రాయిల్ గనుక ఇలా యుద్ధంచేస్తూపోతే దీనికి వ్యతిరేకమే తానేనని అన్నారు

పాలస్తీనా వారిని అక్కడినుంచి తరిమివేశారు. అయితే మరోచోటవారు మళ్లీ తలఎత్తుతారు. అప్పుడు ఇస్రాయిల్ మళ్లీ మళ్లీ యుద్ధానికి దిగాల్సి వస్తూ ఉంటుంది. అని ఆయన అన్నారు.

లెబనాన్‌లో ఇస్రాయిల్ దాడిచేసి నప్పుడు ఇస్రాయిలీ పేపరు బాంబేసిన వారకానులకు తిరిగి లెబనాన్ పైకి కలుపు చేరుతున్నారు.

నల్లగొండ తాలూకా కనగల్ గ్రామంలో ఉన్నత పాఠశాల భవన ప్రారంభోత్సవ సభలో ప్రసంగిస్తున్న జిల్లా పరిషత్ చైర్మన్ శ్రీ సి. మల్లారెడ్డి, శాసన సభ్యులు శ్రీ జి. మోహనరెడ్డి, డి. ఇ. ఓ. సి. జనార్దన్‌రావు.

తెలుగుదేశం పార్టీ టిక్కెట్టుపై జిల్లాకు ఇద్దరు మహిళల పోటీ

జగిత్యాల, సెప్టెంబర్ 5

కాంగ్రెసు (ఐ) పార్టీ అధికారంలోకి వచ్చాక పాలన, బలహీనవర్గాల వారి సంక్షేమకార్యక్రమాలు చేపట్టడంలో విఫలమైందని ముఖ్యమంత్రులు కేంద్రానికి తొత్తులయారని తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు శ్రీ ఎన్. టి. రామారావు శనివారం మధ్యాహ్నం ఇక్కడ జరిగిన బహిరంగసభలో విమర్శించారు.

స్వాతంత్ర్యం లభించాక ప్రజలు ఎన్నో ఆశలు పెట్టుకుని ఇవరకు మోసపడ్డారని ఆయన పేర్కొన్నారు.

దేశానికి వెన్నెముక రైతు అంటూ వంటలకు సరయిన ధరలు ఇవ్వడం లేదని శ్రీ ర

నక్కపిల్లను నవిలి మింగిన ఉల్లిపాము

పెద్దకుర్తి, సెప్టెంబరు 5: ఆదివారం సాయంత్రం 4 గంటల సమయంలో పెద్దకుర్తి గ్రామానికి సమీపంలోని పొలాల్లో ఒక పెద్ద పాము చానదంబూరు పెద్దలు. ఈ పామును పరిపోవు విధంగా రావివలు కొండలో ఒక ఉల్లిపాము నక్క పిల్లకు మింగుతూ ఉండగా పాపం నక్కపిల్ల ప్రాణ సంకటంలో కిక్కిరి కిక్కిరి అయి మూలుగుతూ ఉంటే ఆ మూలుగు విని గొర్రెల కాపరులు, పశువుల కాపరులు వచ్చి ఈ వింత చూచి నిట్టేస్తులై పామును కొడితే పాపమని, దాని ఆహారాన్ని కొట్టనన్నని కొందరూ, జత్తు మారి నక్కరా చావనీరా! అని కొందరు అను కొంటున్న సమయంలో నక్కపిల్లను పూర్తిగా పట్టిన పెట్టుకొన్న ఉల్లిపాము ఈ నంద దిలో కొండ గుహలోకి జర్రునజారిపోయింది. డిగాలు పడిన జనం దిక్కులు చూస్తూ ఉండిపోయారు. (కం.)

వైన్ డీలర్ల ఆందోళన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

విజయవాడ, సెప్టెంబరు 5: లైసెన్సు ఫీజును పెంచాలనే ప్రభుత్వ ప్రతిపాదనవల్ల తమ వ్యాపారం దెబ్బతినడమేగాక 50శాతం మంది వ్యాపారాన్ని వదులుకొనే పరిస్థితి నీర్పడుతుందని రాష్ట్ర వైన్ డీలర్ల సంఘం ఆందోళన వ్యక్తం చేసింది.

ఈ వ్యాపారంపై 15వేల కుటుంబాల జీవిస్తున్నాయని, ఫీజులను పెంచడంద్వారా వారి జీవనభృతికి ఆటంకం నీర్పడుతుందని సంఘం పేర్కొన్నది.

ఎక్సైజుశాఖ నుంచి క్రమబద్ధం చేసు కొనడం ద్వారా ప్రభుత్వం తన ఆదాయాన్ని పెంచుకొనవచ్చునని, అక్రమ వ్యాపారాన్ని అడ్డుపు చేయాలని చాలా కాలంగా వ్యాపారులు కోరుతూన్నారని సంఘం వివరించింది.

సారా వ్యాపారులు 450 శాతం లాభాన్ని పొందుతున్నారని, వైన్ డీలర్లకు వచ్చేది నామమాత్రపు లాభాలని, ఈ డీలర్లవల్ల సారా పాటలు పడిపోతున్నాయని కొందరు స్వార్థ పరులు చేసే ప్రచారం సరికాదని, ప్రభుత్వం తీసుకొనే ప్రస్తుత చర్య వల్ల సారా వ్యాపారులకు మాత్రం మరింత లాభాలను తెచ్చి పెట్టగలదని సంఘం పేర్కొన్నది.

ఈ చర్యను ఉపసంహరించుకొనాలని, ఆదాయం పెంచే మార్గాలను గూర్చి సంఘ ప్రతినిధులతో ప్రభుత్వం సంప్రదింపుల్ల జరపాలని సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ జ కోటేశ్వరరావు విజ్ఞప్తి చేశారు.

చిత్రూరుజిల్లా సాంస్కృతిక మండలి ఆధ్వర్యమున జరిగిన నృత్యోత్సవాలలో చిత్తూరు జిల్లా కలెక్టర్ అధ్యక్షురాలు శ్రీమతి డా. కుటూహల్మ్మ కుమారి కె. వి. పద్మరత్నకు బహుమతి అందజేస్తున్నప్పటి ఫోటో.

సన్మానితులయిన శ్రీ ఎ. ఆర్. కృష్ణ దంపతులతో సాంస్కృతిక వ్యవహారాల డైరక్టరు శ్రీ జి. వి. సోమయాజులు.

ఏ. ఆర్. కృష్ణ సన్మానము

సమకాలీన నాటకరంగంలో అసమానమైన సేవ చేసినందుకు ప్రముఖ రంగస్థల నటుడు శ్రీ ఏ. ఆర్. కృష్ణకు రవీంద్రభారతిలో ఘనంగా సన్మానం జరిగింది. పాత్రధారి, ఎన్నో నాటకాలకు దర్శకత్వం వహించి "మాలపల్లి" అనే నాటకమును నూతనపద్ధతిలో ఎన్నోసార్లు ప్రదర్శించి నేడు ఆంధ్రప్రదేశ్ నాటక విద్యాసంస్థ నటనామండలి అధ్యక్షుడుగా యువనటీ నటులకు విద్యను నేర్పుచున్న శ్రీ ఏ. ఆర్. కృష్ణను, శ్రీ సోర్ల బాబారావు సాంస్కృతికశాఖామాత్యులు శ్రీ ఐ. రామకృష్ణంరాజు దుర్గాప్రసాద్ సన్మానించారు. సన్మానపత్రమును అందచేశారు. జంటనగరాలలోని ప్రముఖులు సంస్థలు, ఎన్నో మండలులు మెమెంటోలతో సత్కరించి నాటకరంగానికి చేసిన అసమాన సేవను గుర్తిస్తూ కళాతపస్వి అని, శ్రీ పి. ధర్మారావు మంత్రివర్యులు శ్రీ క్యామల రాజు, సాంస్కృతిక వ్యవహారాలశాఖ డైరక్టరు శ్రీ జి. వి. సోమయాజులు, శ్రీ జూపూడి యజ్ఞనారాయణ ఎం. ఎల్. సి, సి. ఎస్. రావు ఇంకా పలువురు శ్రీ కృష్ణను పొగడినారు.

అటుపిమ్మట శ్రీ ఏ. ఆర్. దర్శకత్వం వహించిన "బాకంతిలో" నాటకంను నాట్యమండలివారు ప్రదర్శించారు.

'ప్రహ్లాద భక్త విజయము'

ఆంధ్రప్రదేశ్ సాంస్కృతిక వ్యవహారాలశాఖ, ఆంధ్రప్రదేశ్ సంగీత అకాడమి సంయుక్త ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవముపాడు రవీంద్ర భారతిలో శ్రీ త్యాగరాజస్వామి విరచిత సంగీతరూపకం "ప్రహ్లాద భక్తవిజయము"ను శ్రీ నేదునూరి కృష్ణమూర్తి బృందం సమర్పించారు.

శ్రోతలు ఎం. వి. రమణమూర్తి, పి. సూర్యారావు, బాయాదేవి, జానకి, అలమేలు, నేదునూరి కృష్ణమూర్తి వర్గానికి బృందగానం చేశారు.

అటుపిమ్మట జె హిందీ నృత్య మండలి నెల్లూరు డైరెక్టరు శ్రీ కోటా సుబ్రహ్మణ్యశాస్త్రి శిష్యులు కొన్ని నృత్యాంశములను ప్రదర్శించారు.

ముఖ్యమంత్రి శ్రీ భవనం వెంకట్రామ్ కళాకారులకు మెమెంటోలను పంచి పెట్టారు. సాంస్కృతిక శాఖ మంత్రి శ్రీ రామకృష్ణంరాజు అధ్యక్షత వహించారు.

సంగీత నృత్య కళాక్షేత్రం

సంగీత నృత్యకళాక్షేత్ర అనే సంస్థ ఆవిర్భావ సమావేశంలో సాంస్కృతిక శాఖమంత్రి శ్రీ ఐ. రామకృష్ణంరాజు 26 వ ఇందిరా ప్రియదర్శిని ఆడిటోరియంలో జ్యోతిని వెలిగించారు.

అధ్యక్షులు శ్రీమతి దుర్గా భక్త వత్సలం, శ్రీమతి మాదిరెడ్డి మలోచన, డా. ఆంతటి నరసింహం, సినీ బాల నటుడు మాస్టరు హరి, "కరుణామయుడు" సినీ హీరో విజేతలు నూతన సంస్థను ఆశీర్వదించారు.

డా. పటురాజ రామకృష్ణ శిష్యురాలు కుమారి డి. వీరజ భరతనాట్యం ప్రదర్శించారు. శ్రీ టి. వి. ప్రసాదు మృదంగం, శ్రీ శ్రీనివాస్, ప్రసాదరావు లలితసంగీతము. శ్రీ నాగేశ్వరరావు తబ్లా కచేరి ప్రేక్షకులను అలరించివేశాయి.

సంస్థ చైర్మన్ శ్రీ బి. ఎం. సూర్య ప్రకాశ్ స్వాగతం పలికారు. సంస్థ డైరెక్టరు శ్రీ కె. వీరరాజును ముఖ్య అతిథి సన్మానించారు.

సంగీత పాఠశాల

శ్రీ త్యాగరాయ గానసభ రెండు సంవత్సరాలుగా శ్రీ నూకల చిన్న సత్యనారాయణ ఆధ్వర్యంలో పిల్లలకు, పెద్దలకు, రసికులకు సంగీతము నేర్పుచున్నారు. ఇందులో వృద్ధులుకూడా విద్యార్థులుగా ఉన్నారు. సుమారు వందమంది తాము నేర్చుకున్న విద్యను ఇటీవల గానసభహాలులో ప్రదర్శించారు. ఒక్కొక్క బృందంలో 20 మంది వంతున గానం చేశారు. ప్రాచీన పద్ధతిలో జంటస్వరాలు, గీతాలు వర్ణాలు నేర్చుకొనుటకు సుమారు 10 సంవత్సరాలు కావాలి, నేరుగా రాగాలను కృతులను నేర్చు నూతనపద్ధతిలో శ్రీ నూకల కృతకృత్యులయ్యారు.

శ్రీ ఇ వేదవ్యాస బి. ఏ. ఎస్. ముఖ్యఅతిథి. సంగీత అకాడమీ కార్యదర్శి శ్రీ ఎం. ఆనందం సభాధ్యక్షులు శ్రీ పి. వి. శాస్త్రి ప్రశంసలు కురిపించారు.

'పద్మావతి శ్రీనివాసం' నృత్యనాటకం

సాంస్కృతిక వ్యవహారాల శాఖ ఏర్పాటుచేసిన "పద్మావతి శ్రీనివాసం" నృత్యనాటకంను దక్షిణభారతసాంస్కృతిక సంస్థ రవీంద్రభారతిలో ప్రదర్శించింది.

తిరుమల తిరుపతి దేవస్థాన అర్చక సహకారముతో ఖాచిపూడి నాట్యాచార్యులు శ్రీ వెంకటి చిన్నసత్యము శాస్త్రియుల నిర్దేశంలో రూపొందించిన దీ నృత్యరూపకం.

శ్రీ బుజంగరాయశర్మ రచన కావించారు. పాటలకు చక్కని కమ్మని సంగీతమును శ్రీ పి. సంగీతరావు సమకూర్చారు. శ్రీ బి. గోపాలం శ్రుతి పెదవతి ప్రధానకు శాస్త్రీయ తిర్లాటక సంగీతబాణీలో నిర్వహించారు. శ్రీ వెంకటి నట్టువాంగం వహించారు. మృదంగంపై ఎస్. ఆర్. గోవిందరాజన్, వయలిన్‌పై ఎం. ఎస్. రావు. వీణపై సంగీతరావు, వేణువుపై నాగరాజు. ఘటంపై బి. ఎల్. నరసింహం సహకరించి ప్రదర్శనకు శోభను చేకూర్చారు.

వేంకటేశ్వర పద్మావతి కల్యాణ దృశ్యం ఆద్యంతం రంగస్థలముపై ప్రదర్శించబడింది.

కుమారి శోభనబాబు (శ్రీనివాసుడుగా), కుమారి పద్మామీనన్ పద్మావతిగా నృత్యంచేశారు. శశికళ లక్ష్మి గాను, బాలశిశువుడుగాను, నళిని పార్వతి గాను, రత్న సరస్వతిగాను, రవి బ్రహ్మగాను, మూర్తి వారుణుడుగాను, రాజు బృగుగాను, వేదాంతం రత్నయ్య శర్మ ఆకాశరాజుగాను, దుర్గ వకుళ గాను, సుభాషిణి రంజీదేవిగాను నటించారు.

—వాసు.

సమీక్షా సభలు

రోజూ ఒక్క గంట చేపు పుస్తకం చదివే అలవాటున్నవారు ఒక సంవత్సరంలో 1 కోటి పదాలు చదువుతారు.

★ ★ ★

ప్రపంచంలో ఎక్కువ టాక్సీలు వున్నది బొంబాయిలో. ఈ నగరంలో 35 వేల టాక్సీలు తిరుగుతున్నాయి. ఇది ప్రపంచ రికార్డు అంటున్నారు నగర పోలీసు డిప్యూటీ కమీషనర్.

పంటలతోపాటు యూకలిప్టస్ చెట్లు పెంపకం

కర్నూలు, సెప్టెంబరు 5

కర్నూలు, కడప, అనంతపురం, ఒంగోలు, మహబూబ్‌నగర్ జిల్లాలలో రైతులు తమ పొలాలలో పంటలతో పాటు యూకలిప్టస్ చెట్లను పెంచి అదనపు ఆదాయం సంపాదించేందుకు తోడ్పడే పథకం ఒకదానిని రాయలసీమ పేపర్ మిల్స్ యాజమాన్యం రూపొందించింది. దీనికి రు. 567.560 లక్షలు ఖర్చు అవుతుంది. ఇందులో రు. 453.150 లక్షలను అప్పుగా అందించడానికి జాతీయ వ్యవసాయ గ్రామీణాభివృద్ధి బాంకు అంగీకరించింది. పేపర్ మిల్స్ జనరల్ మేనేజరు శ్రీ టి. జి. వెంకటేశ్ ప్రధాన అధికారుల తిన్నర్వేలర్ శ్రీ సి. హెచ్ లక్ష్మీపతి ఈ పంగతి విలేకరులకు తెలియచేశారు.

సంత్సరానికి 1500 హెక్టార్లచొప్పున 5 ఏండ్లపాటు ఈ ఋణాలను రైతులకు ఇస్తారు. రైతులకు పేపర్ మిల్స్ యాజమాన్యం యూకలిప్టస్ మొక్కలను ఉచితంగా సరఫరా చేస్తుంది.

ఆ మొక్క బాగా పెరిగాక మిల్స్ యాజమాన్యమే వాటిని కొని కాగితం గుజ్జు తయారు చేయడానికి ఉపయోగిస్తుంది. ఈ మొక్కలు పెంచడానికి రైతులకు బాంకు రు. 500 నుంచి రు. 1000 దాకా అప్పు ఇస్తుంది. ఈ విధంగా 5 నుంచి 7 ఏండ్లపాటు ఋణాలిచ్చి రైతులను ప్రోత్సహిస్తారు. ఈ మొక్కలు పెంచితే ఏటా హెక్టారుకు 60 నుంచి 100 టన్నుల దిగుబడి వస్తాయి. రైతులకు ఇందువల్ల అదనంగా రు. 15000 నుంచి రు. 25000 దాకా ఆదాయం లభిస్తుందని తెలిపారు. రైతులకు మొక్కలు ఉచితంగా పంపిణీ చేసే జాగ్రత్త. జిల్లాలలో ప్రచారం జరిపారు. వాటిని పెంచగోరే రైతులు తమ పేర్లను ముందుగా రిజిస్టరు చేయించుకోవాలి. (కం)

కర్నూలుజిల్లాలో తూనికలు, కొలతల శాఖ అధికారుల దాడులు

కర్నూలు, సెప్టెంబరు 5

తూనికలు, కొలతలు శాఖ డిప్యూటీ కంట్రోలర్ శ్రీ పి. మంగపతిరావు దాయకత్వంలో కర్నూలు జోన్ అధికారులు బేతంచెర్ల, బనగానపల్లి, కోయిలకుంట్ల, ఎర్రగుంట్ల, ప్రొద్దుటూరులలోని పెట్రోల్, డీజిల్ బంకులు, ఫార్మసీలు, మిల్లులపై ఇటీవల ఆకస్మికదాడులు జరిపారు.

తూనికలు, కొలతల చట్టాన్ని ఉల్లంఘించినందుకు 8 మందిపై కేసులు నమోదుచేశారు. వ్యాపారస్తులవద్దనుండి అక్రమదిక్కడే రు 2400 వసూలు చేశారు. బేతంచెర్ల, కోయిలకుంట్లలో డీజెల్ నమూనాలలో ప్రతి 5 లీటర్లకు 30 మిల్లీలీటర్లనుండి 80 మిల్లీలీటర్లవరకు తక్కువ పోస్తున్నట్లు, సిమెంట్ బస్తాలలో సిమెంట్ తక్కువ నింపుతున్నట్లు కనుగొన్నారు. (కం)

స్వదేశాగమనము

తటవర్తి వెంకటసుబ్బారావుగారు

కైకలూరు

కొలంబో, బ్యాంకాక్, కౌలాలంపూర్, సింగపూర్ మొదలైన విదేశములు పర్యటించి నేడేస్వదేశమునకు తిరిగి విచ్చేయు సందర్భముగా మా శుభాకాంక్షలు.

తటవర్తి వెంకట నరసింహారావు (కుమారుడు)
ఎరువులు & పురుగు మందుల వ్యాపారం, కైకలూరు. ఫోన్:81 రెసి:81A
కొత్తకాళీ వసంతనరశింహమూర్తి (మనుమడు)
కైకలూరు, ఫోన్ నెం. 6
కొత్త రాధాకృష్ణమూర్తి (అల్లుడు)
లాండర్డ్, కంకణగర్డ,
రేపాక వెంకటేశ్వర్లు (అల్లుడు)
L. D. C. పంచాయతి సమితి, పశివల్లి (గణవరం)
డా॥ గంటా సత్యనారాయణ
వెటర్నరీ ఆఫీసర్, ముదునూరు,
మండల వెంకటసుబ్బారావు (బుజ్జి)
కైకలూరు. ఫోన్ నెం. 31
వరదా సత్యనారాయణమూర్తి (అల్లుడు)
కిరాణా మర్చంటు, కైకలూరు. ఫోన్ నెం. 29
కమ్మిలి విఠలరావు
కైకలూరు.
చన్నంశెట్టి పార్థసారథి
ల్యాండ్‌లార్డ్, కోడుకొల్లు. ఫోన్ నెం. 41
ఎంప్లాయీస్ & మిల్ వర్కర్స్ అన్
తటవర్తి వెంకటనరసింహారావు
కైకలూరు.

ఎన్నికల కమిషన్‌కు పోటీ లోక్‌దళ్ విజ్ఞప్తి

బెంగుళూరు, సెప్టెంబరు 5

తమదే అసలైన లోక్‌దళ్‌గా గుర్తించవలసిందిగా శ్రీ కర్పూరీ ఠాకూర్ నాయకత్వంలోని లోక్‌దళ్ పార్టీ ఎన్నికల కమిషన్‌ను కోరినట్లు ఆ పార్టీ నాయకుడు శ్రీ జార్జి ఫెర్నాండెజ్ ఇక్కడ ఒక పత్రికాగోష్ఠిలో చెప్పారు. తమదే అసలు లోక్‌దళ్ అని రుజువుచేసేందుకు కావలసిన పత్రాలన్నీ ఎన్నికల కమిషన్‌కు సమర్పించినట్లు ఆయన తెలిపారు.

ఒక్క యు. పి. లో మినహా అన్ని రాష్ట్రాలలో లోక్‌దళ్ విభాగాలు శ్రీ కర్పూరీఠాకూర్ నాయకత్వాన్ని బలపరుస్తున్నట్లు ఆయన చెప్పారు. దేశం మొత్తంమీద వున్న 145 మంది లోక్‌దళ్ లోకసభ సభ్యులలో 74 మంది, 15 మంది రాజ్యసభ సభ్యులలో పదిమంది, 32 మంది లోక్‌సభ సభ్యులలో ఎనిమిదిమంది తమ పార్టీలో వున్నట్లు శ్రీ ఫెర్నాండెజ్ వివరించారు.

మానభంగం: నగలచోరీ

జగిత్యాల, సెప్టెంబర్ 5

మేడిపల్లి తాలూకా ముత్యంపేట గ్రామంలో మంకు పోచమ్మ ఇంటిపై 2 వ తేదీన సాయుధ దుండగులు దాడి చేసి మానభంగం చేసినట్లు పోలీసులకు ఫిర్యాదు ఇవ్వబడింది.

దుండగులు రు. 9,500 లు విలువ చేసే బంగారు ఆభరణాలు దోచుకు పోయారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. (కం)

ఐ. డి. ఎ. నిధుల నుంచి భారత్ వాటా

లండన్, సెప్టెంబరు 5:

అభివృద్ధి చెందుతున్న దేశాలకు అంతర్జాతీయ అభివృద్ధి సంస్థ (ఐ.డి.ఏ.)కి ఆరవ విడత సమకూర్చిన నిధులలో భారతదేశం తన వాటా లభించేట్లు చూడగలనని బ్రిటన్ హామీ ఇచ్చింది.

ఇండో-బ్రిటిష్ అసోసియేషన్ బిందు సమావేశంలో ప్రసంగిస్తూ బ్రిటిష్ ఆర్థిక మంత్రి సర్ జియాఫ్రీ హోయీ ఈ సంగతి తెలియ చేశారు.

భారత ఆర్థికాభివృద్ధికి అత్యంత అవసరమైన ఐ. డి. ఏ. నుంచి బ్రిటన్ పూర్తిగా సమకూర్చుతుందన్నారు. ఆ సోసియేషన్ అధ్యక్షుడు శ్రీ స్వరాజ్ పాల్ ఏర్పాటు చేసిన ఈ విందులకు భారత ఆర్థిక మంత్రి శ్రీ ప్రణబ్ ముఖర్జీ బ్రిటిష్ ప్రతిపక్ష నాయకుడు శ్రీ మైకేల్ ఫుట్, కామన్వెల్త్ వ్యవహారాల కార్యదర్శి శ్రీ లార్డ్ రామ్‌పాల్, తదితర పెద్దలు హాజరైనారు.

తాచర్—ప్రణబ్ సమావేశం

ఆర్థికమంత్రి శ్రీ ప్రణబ్ ముఖర్జీ బ్రిటిష్ ప్రధాని శ్రీమతి మార్గరెట్ తాచర్‌ను బుధవారం కలిసి ద్వైపాక్షిక సంబంధాల గురించి, రెండు దేశాల మధ్య పారిశ్రామిక ఆర్థిక సహకారం గురించి సమీక్షించారు. ఆర్థికమంత్రి సర్ జియాఫ్రీ హోయీని కూడ కలసి ఈ విషయాలు చర్చించారు.

జాతీయ జనతా యువమోర్చా: రాష్ట్రంనుంచి 500 మంది ప్రయాణం

హైదరాబాద్, సెప్టెంబరు 5:

ఉత్తరప్రదేశ్ అలహాబాదులో అక్టోబరు 2 నుంచి 4 వ తేదీవరకు జరుగనున్న మూడు రోజుల రెండవ అఖిల భారత భారతీయ జనతా యువమోర్చా సదస్సుకు రాష్ట్రంనుండి 500 మంది ప్రతినిధులు హాజరు అవుతారని మోర్చా రాష్ట్రశాఖ అధ్యక్షుడు శ్రీ ఇంద్రసేనా రెడ్డి తెలియజేశారు.

బి. జె. పి. అధ్యక్షుడు శ్రీ అటల్ బిహారీ వాజపేయి ప్రారంభించనున్న ఈ సదస్సులో ఆస్పాత్ర సమస్య, అతి స్వాప్న, కాశ్మీరు ఖనరాజాన బిల్లు, బీహార్ ప్రెస్‌బిల్లు తదితర అంశాల గురించి చర్చిస్తారని ఆయన తెలిపారు.

రు. 2 కోట్ల చక్కెర జప్తు

(కం)

మచిలీపట్నం, సెప్టెంబరు 4: రు. 2 కోట్లు విలువచేసే సుమారు 55 వేల పంచదార బస్తాలను చల్లపల్లి సుగర్సు లిమిటెడ్ వారి గిడ్డంగుల తాళాలు పగులకొట్టి ఎస్. డి. ఒ. శ్రీ పి. బాలసుబ్రమణ్యం ఈ వెల స్వాధీనపరుచుకున్నారు.

డి. ఎస్. పి. శ్రీ డి. నాగేశ్వరరావు, పోలీసు అధికారులు, సాయుధ పోలీసులు వెంట వున్నారు. పంజాబ్ నేషనల్ బ్యాంకువారు ఈ గిడ్డంగులు తమకు తాకట్టులో వున్నాయని, తాళం చేతులు యిచ్చేందుకు నిరాకరించటంతో కలెక్టరు యిచ్చిన ఆదేశంమీద ఎస్.డి.ఒ. తాళాలు పగులగొట్టి స్వాధీన పరుచుకున్నట్లు తెలిసింది.

రైతులకు ఒక కోటిపైగా బకాయిలు చెల్లించాల్సి వున్న ఈ మిల్లుపై ప్రభుత్వం ఆదేశాల మేరకు ఈ తీవ్ర చర్య తీసుకోవటం జరిగిందట. (వి)

జానపద నృత్య శిక్షణ శిబిరం ప్రారంభోత్సవం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, సెప్టెంబరు 5:

జానపద నృత్య శిక్షణ శిబిరాన్ని ఆంధ్రప్రదేశ్ నృత్య అకాడమీ తంపున శ్రీ బి. గానకుమార్ బుధవారం సాయంత్రం చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలో ప్రారంభోత్సవం చేశారు.

అకాడమీ అధ్యక్షులు డా. పటురాజ రామకృష్ణ ప్రసంగిస్తూ జానపద నృత్యకళలను ప్రోత్సహించాల్సిన అవసరాన్ని అందుకు అకాడమీ చేస్తున్న కృషిని వివరించారు.

ఈ సందర్భంగా తూర్పుగోదావరి జిల్లాకు చెందిన గరగ నృత్యం, అదే జిల్లా అమలాపురం తాలూకాకు చెందిన వీర నృత్యం ప్రదర్శించారు. విశాఖపట్నం జిల్లాకు చెందిన చిందు యక్షగాన కళాకారులు సారంగధర నృత్యనాటిక ప్రదర్శించారు.

సెప్టెంబరు 10, 12 తేదీలలో వాజపేయి రాష్ట్ర పర్యటన

హైదరాబాదు, సెప్టెంబరు 5:

బి. జె. పి. అధ్యక్షులు శ్రీ అటల్ బిహారి వాజపేయి సెప్టెంబరు 10 నుండి 12 వరకు ఏ. పి. జిల్లా భీమవరం, తణుకు, తూ. గో. జిల్లా కాకినాడ, రాజమండ్రి, కరీంనగర్ గోదావరి జిల్లా పర్యటిస్తారు. ఈ మూడు జిల్లాల పార్టీ ఆయనకు రు. లక్ష పొమ్మన పర్సు సమర్పణ చేస్తారు.

ఎన్నికల కమిషన్‌కు పోటీ లోక్‌దళ్ విజ్ఞప్తి

బెంగుళూరు, సెప్టెంబరు 5

తమదే అసలైన లోక్‌దళ్‌గా గుర్తించవలసిందిగా శ్రీ కర్పూరీ ఠాకూర్ నాయకత్వంలోని లోక్‌దళ్ పార్టీ ఎన్నికల కమిషన్‌ను కోరినట్లు ఆ పార్టీ నాయకుడు శ్రీ జార్జి ఫెర్నాండెజ్ ఇక్కడ ఒక పత్రికాగోష్ఠిలో చెప్పారు. తమదే అసలు లోక్‌దళ్ అని రుజువుచేసేందుకు కావలసిన పత్రాలన్నీ ఎన్నికల కమిషన్‌కు సమర్పించినట్లు ఆయన తెలిపారు.

ఒక్క యు. పి. లో మినహా అన్ని రాష్ట్రాలలో లోక్‌దళ్ విభాగాలు శ్రీ కర్పూరీఠాకూర్ నాయకత్వాన్ని బలపరుస్తున్నట్లు ఆయన చెప్పారు. దేశం మొత్తంమీద వున్న 145 మంది లోక్‌దళ్ లోకసభ సభ్యులలో 74 మంది, 15 మంది రాజ్యసభ సభ్యులలో పదిమంది, 32 మంది లోక్‌సభ సభ్యులలో ఎనిమిదిమంది తమ పార్టీలో వున్నట్లు శ్రీ ఫెర్నాండెజ్ వివరించారు.

విదేశ పర్యటన

ఇటీవల వరకు పశ్చిమ గోదావరి జిల్లా డ్రగ్స్ ఇనస్పెక్టరుగా పని చేసిన శ్రీ ఎ. రామరాజు ఎం. ఫార్మా, అసిస్టెంట్ డ్రగ్స్ కంట్రోలర్, రీజినల్ ఆఫీసు, హనుమకొండ, వరంగల్ జిల్లా భారత ప్రభుత్వము వారిచే ఎన్నిక కాబడి ప్రపంచ ఆరోగ్య సంస్థ ఫెలోషిప్‌పై యునైటెడ్ కింగ్‌డం మరియు యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికా దేశములలో మూడు మాసములు అధునాతన శిక్షణ పొందుటకై పర్యటనకు వెడలు శుభ సందర్భములో యివే మా హృదయపూర్వక శుభాకాంక్షలు.

ఇట్లు
ది భీమవరం కెమిస్ట్స్ అండ్ డ్రగ్గిస్ట్
అసోసియేషన్ అధ్యక్షులు మరియు సభ్యులు

భీమవరం
తేది. 6-9.82



అనంతపురంలో సంగీత కళాశాల స్థాపనకు ప్రభుత్వ ఆమోదం

అనంతపురం, సెప్టెంబర్ 5

అనంతపురం పురపాలక సంఘపు సాధారణ సమావేశం జూబిలీహాలులో చేర్మన్ శ్రీ ఎ. నారాయణ రెడ్డి అధ్యక్షతన జరిగింది. సామాన్యముగా ప్రతి అంశంపైన ప్రసక్తి విభ్యులు తమ విరసనలు ఉద్యోగుల అజాగ్రతలను, వారి పోకడలిసముపై వ్యాఖ్యానిస్తూ గందరగోళం చేయడం జరిగింది. అప్పుడప్పుడు చేర్మన్ చొరవవలన కొంత గలాటా తగ్గినది.

నవరించిన 1965 వ ఆ. ప్ర. పురపాలక నవరణ చట్టంపై జరిగిన చర్చలలో సర్వశ్రీ పి. కాశీపతి, యస్. రామారావు, రామచంద్రయ్య, అమరనాథ్, పుండరీకాక్ష రెడ్డి, వెంకటన్న, కె. సి నారాయణస్వామి గురప్పతాయుడు తీవ్ర విరసన తెలుపుతూ సభమంది వాకౌట్ చేశారు.

పురపాలక సంఘం తరపున కాలేజీలు నడుపాలని ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించారు, ముచిసిపాలిటీకి చెందిన 3 వెంట్ల స్థలమును ఒక వర్గమువారు ఒకరికి ఇవ్వాలని, మరొకవర్గంవారు మరొకరికి ఇవ్వాలని వీరి స్థలములు పురపాలక సంఘమువారు తీసుకొని బదిలీగా ఇంకొక మంచిచోట యిచ్చు విషయంపై. ఈ రెండువర్గాల అనుకూలురు బిగ్గరగా మాట్లాడటంతో గందరగోళం ఏర్పడింది. పరిస్థితి విషమించక మునుపే శ్రీ చేర్మన్ జోక్యం తీర్చించుకొని వారి వారి సీట్లలో కూర్చోవని విజ్ఞప్తిచేసి ఈ స్థలము ఎవ్వరికీ ఇవ్వకుండా రిటర్వులో ఉంచుకుని దూలింగు యిచ్చారు. ఈ తీర్మానంపై కొన్నిలర్లు సర్వశ్రీ ఇమాం సాహెబు రామకృష్ణా రెడ్డి, వెంకటరాముడు, వెంకటన్న వాదించుకున్నారు. మున్సిపల్ ఇంజనీరు ఆఫీసు పనులపై తగు శ్రద్ధ వహించడంలేదని, వేసిన రోడ్డునే మళ్ళీ వేయించి ద్రవ్యాన్ను దుర్వినియోగపరిచినట్లు శ్రీ కాశీపతిపుండరీకాక్ష రెడ్డి వాదించారు. అధికార్లపై తగుచర్య గైకొనగలనని చేర్మన్ చెప్పారు. పట్టణం శుభ్రంగా యుండుటకై 1.82 కోట్ల వ్యయంతో ఓపన్ డ్రైనేజి పథకమును మంజూరు చేశారు, తిమ్మిరిజా పురపాలకోన్నతి పాఠశాల ఆవరణములో సంగీత తరగతి నిర్వహించడానికి రు. 10 వేలు మంజూరు చేశారు. ఈ సందర్భంగా శ్రీ యస్. రామారావు ప్రసంగిస్తూ సంగీత కళాశాల ఈ ఏడాది అనంతపురంలో ఏర్పాటు చేయబడుతుందని ప్రభుత్వం ప్రకటించింది కాబట్టి ఈ విద్యా సంవత్సరములోనే ప్రారంభించాలని తీర్మానం ప్రతిపాదించారు. ఈ తీర్మానాన్ని పథ ఏకగ్రీవంగా ఆమోదించింది. (వి)

కాకినాడలో సముద్ర తీరమున వెలసిన అదికుంభేశ్వరస్వామికి విదేశాంగ మంత్రి శ్రీ పి. వి. నరసింహారావు ఇటీవల మామిడిపల్ల రసంతో అభిషేకం చేశారు.

"తెలుగుదేశం అధికారంలోకి వస్తే అవినీతి నిర్మూలన"

వీరాల, సెప్టెంబరు 5: ఎందరో వీరుల త్యాగ ఫలితంగా మనకు స్వాతంత్ర్యం వచ్చి 35 సంవత్సరములు దాటిపోయినా, నాటి మహనీయులు తలచిన ఉద్దేశ్యం ఒకటి అయితే ప్రస్తుతం మన దేశంలో జరుగుతున్న తీరు వేరుగా ఉన్నది. వారు సంపాదించిన స్వరాజ్యం అనుభవించటానికి మనకు హక్కు ఉన్నప్పటికి ప్రస్తుత పరిస్థితులు అందుకు వ్యతిరేకగా ఉన్నాయి. ఉజ్వల భవిష్యత్తు ఆశించిన మనకు అవి కల్లలుగానే మిగిలిపోతున్నాయని తెలుగుదేశం అధ్యక్షులు శ్రీ ఎన్. టి. రామారావు వీరాలలో జరిగిన బహిరంగ సభలో ఆవేదన వెలిబుచ్చారు.

మన రాష్ట్రం యెడల కేంద్రానికి, నిర్లక్ష్య భావం ఉన్నదని, మన అధికారులు ఢిల్లీ ప్రభుత్వానికి తొత్తులుగా ఉన్నారని తీవ్రంగా విమర్శించారు.

వరకట్నపిశాచిని పారద్రోలే విషయంలో తమ ప్రభుత్వమైతే స్త్రీకి పురుషునితో సమానంగా ఆస్తి హక్కు నిచ్చే చట్టాన్ని అమలు పరచగలమని హామీ ఇచ్చారు.

శ్రీ రామారావు తమ ప్రసంగంలో భారత దేశంలో అవినీతి ఎలా చోటు చేసుకుందో వివరించి, దీనికి నివృత్తిమార్గం తెలుగుదేశం వారి పరిపాలనలకి మాత్రం ఉంటుందని, కాంగ్రెస్ విభజనలకు పూర్వం ప్రశంసనీయమైన, తరువాత అసహ్యకర రూపు దాల్చి అందు పెంపొందిన వ్యక్తి పూజ కారణంగా రాజకీయాలే కాక సమాజం కూడా కుళ్ళి కంపు కొడుతున్న దన్నారు.

తమకు పాలనావకాశం వస్తే బడుగు బలహీన వర్గాలకు గృహ, భూవసతి మాత్రమే కాక, ప్రతి రోజు విద్యార్థులకు మధ్యాహ్న భోజన వసతి కూడా తాము స్వీకరిస్తామని హామీ ఇచ్చారు. అన్ని స్థాయిల ప్రజలను అనాదరణ అనేది లేకుండా వ్యవహరిస్తామన్నారు.

స్త్రీల విషయంలో వారికి ప్రత్యేకంగా విశ్వవిద్యాలయం స్థాపిస్తామని, ప్రతి జిల్లాకు ఇద్దరు స్త్రీలకు సీట్లు కేటాయిస్తామని, స్త్రీలకు సంబంధించిన ఉద్యోగాలు స్టెనో, రిసెప్షనిస్టు వంటివి స్త్రీలకే కేటాయిస్తామని హామీ ఇచ్చారు.

తొలుత శ్రీ రామారావు నిన్న స్థానిక గోపాల కృష్ణా థియేటర్లో కార్యకర్తల సమావేశంలో ప్రసంగించిన అనంతరం రాత్రి 12 గంటలకు వీరాల హైస్కూల్ గ్రౌండునందలి బహిరంగసభకు హాజరయ్యారు. సభ ఎంతో ఆలస్యంగా ప్రారంభించినను ప్రజలు శాంతియుతంగా, ఎంతో హుషారుగా తమ నాయకుని ప్రసంగం శ్రద్ధతో ఆలకించారు. సభకు దాదాపు ఒక లక్షమంది వివిధ ప్రాంతాలనుండి హాజరయ్యారు.

ఒక అభిమాని రామారావుగారికి రక్త తిలకం దిద్దారు. నర్సారావుపేటనుంచి వీరాల మార్గంలో ప్రజలు అమితాసక్తితో శ్రీ రామారావుకు స్వాగతం చెప్పారు. ఎవ్వరిని అసంతృప్తి పరచకపోవడం ముదావహం.

శ్రీ రామారావువెంట మాజీ మంత్రి శ్రీ నాదెండ్ల భాస్కరరావు, డాక్టర్ యల మంచిలి శివాజీ, వసంత నాగేశ్వరరావు, కాటూరి నారాయణస్వామి ప్రభృతులు ఉన్నారు.

మల్లాది సూర్యనారాయణకు సన్మానం

బ్రోద్దుటూరు సెప్టెంబరు 5: సహితమి త్రమండలి తరుపు ప్రభాకర పటుడు శ్రీ మల్లాది సూర్యనారాయణకు సన్మానం జరిపారు. కమ్యూనిస్టు అఫీసర్ శ్రీ పి. సూర్యనారాయణ సభకు అధ్యక్షత వహించారు.

శ్రీ యస్. రాజన్నకవి సభను ప్రారంభిస్తూ శ్రీ మల్లాది వైదుష్యాన్ని ప్రశంసించారు. శ్రీ అంబటి గంగయ్య మిత్రమండలి పక్షాన శ్రీ మల్లాదివారికి రు. 516 బహూకరించారు.

హాస్యనటుడు శ్రీ పి. కృష్ణారెడ్డి శ్రీ పై జయరాం ఆ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. పిదప మల్లాది కవరాం కావ్యగానం చేశారు. శ్రీ మల్లాది హరిశ్చంద్రుడుగా శ్రీమతి నెల్లూరి సరోజిని చంద్రమతిగా "కాశీ" దృశ్యం ప్రదర్శించబడింది.













పి. యస్. ఫిలిమ్స్
రాఖ్ ఔర్ చింగారి
(కలర్)

విద్యాసిన్హా (డ్యుయల్ రోల్)
వినోద్ మెహ్రా, అనిల్ ధావన్,
ఆశానన్‌దేవ్ & మహేంద్రసందూ.
పారిమార్ ఫిలింస్ రిలీజు,

ఆంధ్ర, సీడెడ్:
మనీర్‌బాబు N. విజయవాడ-3.
Off. ఫోన్స్ 75147 PP
Resi. 77872